జూలై 2019

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి : 01 సంచిక : 08

పేజీలు : 60



## జనాభా నియంత్రణతోనే దేశాభివృద్ధి

## జూలై 11 ప్రపంచ జనాభా దినోత్సవం




తేది: 10.06.2019 న సెర్ప్‌లో జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఇతర మంత్రులు



సోషల్ ఆడిట్‌పై టిఎస్ఐఆర్‌డిలో జరిగిన రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్, సౌమ్య కిదాంబి మరియు ఇతర అధికారులు



స్వయం సహాయక బృందాలకు బ్యాంకు లింకేజి అంశంపై అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్స్‌కు అవగాహన కల్పిస్తున్న టి.ఎస్.ఐ.ఆర్.డి. మరియు సెర్ప్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీమతి పౌసమి బసు ఐఏఎస్

# టి.ఎస్.ఐ.ఆర్.డి
## TSIRD

# స్థానిక పాలన

సంపుటి : 01   సంచిక : 08

జూలై 2019



ఎడిటర్

**పౌసమి బసు**, ఐ.ఏ.ఎస్.

సిఇఓ, టిఎస్ఐఆర్డి

ఎడిటోరియల్ బోర్డు

**ఇ.ఆర్. బి. నరేంద్రనాథ్ రావు**

**పి.రవీందర్**

**ఇ. అనిల్‌కుమార్**

**జి. జయపాల్‌రెడ్డి**

**ఎ.నాగేశ్వరరావు**

**ఎస్. వెంకటేశ్వర్ రావు**



కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్

**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్,**
**టిఎస్ఐఆర్డి మరియు**
**నవతెలంగాణ ప్రింటర్స్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్



Online Publications

**టిఎస్ఐఆర్డి**

రాజేంద్రనగర్

హైదరాబాద్ - 500 030

తెలంగాణ, ఇండియా.

ఫోన్ : 040 - 24018656

ఫ్యాక్స్ : 040 - 24017005

E-mail:editorsthanikapalana@gmail.com

Website: www.tsird.gov.in



ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికిగాని, టిఎస్ఐఆర్డికిగాని చెందినవిగా భావించనక్కరలేదు


# విషయ సూచిక


ఆత్మ విశ్వాసంతోనే సమస్యలకు పరిష్కార మార్గం ........ 5

ప్రధానమంత్రి మన్‌ధన్ పథకం ........ 10

టిఎస్ఐఆర్డిలో 6వ తెలంగాణ రాష్ట్ర దినోత్సవాలు ఘనంగా నిర్వాహణ ........ 12

మహిళా సాధికారతతోనే సమాజ ప్రగతి బాట ........ 13

చిరుధాన్యాలు -ప్రాముఖ్యత ........ 16

తెలంగాణ షెడ్యూల్డ్ ప్రాంతాల భూ బదలాయింపు నిషేధ నిబంధన ........ 19

పాఠశాల అభివృద్ధి-దర్మాపూర్ ........ 21

వ్యవసాయ విస్తరణకు మాస్ మీడియా ........ 25

గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ........ 27

వర్మికంపోస్ట్ తయారీ-వినియెగం ........ 29

గ్రామపంచాయతీలో సర్పంచ్‌లు మరియు కార్యదర్శులు ప్రతి నెల చట్ట ప్రకారముగా తప్పక చేయవలసిన విధులు ........ 32

పల్లె ప్రగతికి సంధానకర్త పంచాయతీ కార్యదర్శి ........ 34

హైదరాబాద్ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ........ 36

గ్రామాలు పురోగతిని సాధించాలంటే జనాభా అదుపు అవసరం ........ 38

సేంద్రీయ వ్యవసాయం ........ 39

నీటి కుంటతో సుస్థిర జీవనం ........ 41

మహిళా రక్షణ - మనందరి బాధ్యత ........ 42

బొట్టు బొట్టు ఒడిసిపడితే...? ........ 45

పర్యావరణం - సుస్థిర అభివృద్ధి. ........ 46

కేంద్ర ఆర్థిక సంఘం గ్రాట్లు ........ 50

స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి కొరకు జాతీయ మిషన్ -వివరములు ........ 53

సంపాదకీయం

# ఆత్మ విశ్వాసంతోనే సమస్యలకు పరిష్కార మార్గం

కొంత మంది తమను తాము తక్కువ చేసుకొని మాట్లాడుతూ ఉంటారు. దీనిని అవకాశంగా తీసుకొని ఇతరులు వారిని తక్కువ చేసి మాట్లాడుతూ ఉంటారు.

తన గురించి తక్కువగా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వనంత సేపు ఇతరులు ఎవ్వరూ అతని గురించి తక్కువగా మాట్లాడలేరు.

మనిషి తాను చాలా గొప్పవాడనే 'అహంభావం'తో ఉండకూడదు. మరీ అతివినయంగా ఉండకూడదు. ఈ రెండింటి నడుమ ఉండే మధ్యస్థస్థితిని స్పష్టంగా గుర్తించ గలగాలి.

ఎదుటివారిని అభినందించడంలో ఇబ్బంది ఉండదు. కాని తనను తక్కువ చేసుకొని మాట్లాడే అలవాటు చేసుకోకూడదు. అది వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తుంది.

ఎంత గొప్ప ప్రతిభ గలవారయినప్పటికీ వారి కన్నా వారితో మాట్లాడే వ్యక్తి కొన్ని విషయాల్లో ప్రతిభావంతుని కన్నా ఎక్కువ ప్రతిభ కలిగి ఉంటాడు. ఎవరికి వారే వారి వారి రంగాల్లో మిన్నగా ఉంటారు. ఏ ఇద్దరిని సరిపోల్చి మాట్లాడడం సరికాదు.

**పదును పెట్టాలి :-**

- ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక రకమైన ప్రతిభ ఉంటుంది. దానిని గుర్తించుకొని పదును పెట్టాలి.
- తనకున్న ప్రతిభ గల సీనియర్స్ ప్రతిభావిశేషాలలోని మెళు కువలను గమనించి వినియోగించుకోవచ్చు తప్పా యథాతందంగా వాటిని ఉపయోగించకూడదు. అటువంటి పని చేస్తే ప్రతిభ గల మీ ఒరిజినాలిటీ దెబ్బ తింటుంది.
- ఒక సీనిమా నటుడిని అనుకరింమచి మాట్లాడే నటుల్ని ఎందరినో చస్తూ ఉంటాం. కాసేపు నవ్వుకోవడానికి వారు ఉపయోగపడతారు. అసలు నటుడిని గౌరవించినట్లు ఇలా ఇమిటేట్ చేసే నటుల్ని గౌరవించరు.

  ఇతరులు గౌరవిస్తే మనల్ని గౌరవిస్తారనే విషయం ఎన్నటికీ మరవకూడదు. అదేవిధంగా మనల్ని మనం గౌరవించుకుంటేనే ఇతరులు మనల్ని గౌరవిస్తారు.
- ఇతరులతో ఆనందంగా, ఉత్సాహంగా కలిసి పోయే స్వభావం అలవర్చుకోవాలి. హాస్యప్రియత్వం, సున్నితత్వం, ప్రేమించే మనస్తత్వం వంటి అనేక లక్షణాల సమాహారమే మనిషి అంతరంగిక సౌందర్యం.
- తాము గొప్పవారనే భావనతో ఎదుటి వారిని నిర్లక్ష్యం చేయకూడదు. వ్యక్తిత్వం గల వారు తమను తాము తక్కువ చేసుకోకుండా ఎదుటి వారిని అభినందించగలరు.

**సమస్యలు-పరిష్కారాలు :-**

- మనిషి చుట్టు ఎప్పుడు సమస్యలు పరిభ్రమిస్తూ ఉంటాయి. కుటుంబానికి సంబంధించినవి, సమాజపరమైనవి, ఇరుగు పొరుగు వారితో ఇలా రకరకాల సమస్యలు ఉంటాయి. వాటిని ఎదుర్కొనే నైజం అలవర్చుకోవాలి. గాని వాటికి దూరంగా పారిపోయే పిరికితనంతో ఉండకూడదు. సమస్యకు ఎదురుతిరిగితే పరిష్కారం పాదాక్రాంతం అవుతుంది.
- ఇతరులకు సహాయం చేయడం, విజయం సాధించాలనే తపన ఎంతో అవసరం. విద్యావంతులైన ఎందరో యువత సమస్య ఎదురైతే పరిష్కారాల గురించి ఆలోచించక సమస్యకు దూరంగా ఉండే ప్రయత్నం చేస్తూ ఉంటారు.
- ప్రతి సమస్యకు 'కాలం' పరిష్కారం తెస్తుందని అనుకుంటారు. కాని ఈలోపులో ఎన్నో అవకాశాలు తాము కోల్పోతారనే నిజం గుర్తించలేక పోతున్నారు.
- సాధారణంగా ఎక్కువ మంది 'భయం'తో ముందుకురారు. సమస్యలను భరిస్తూ ఉంటారు తప్పా ఫిర్యాదు చేయడం, పోరాడటం, అయిష్టత, అసహనం వంటివి ప్రదర్శించడం వీరికి ఇష్టం ఉండదు.
- మంచి వ్యక్తిత్వం గల వారు చిరునవ్వుతో, పొదుపు మాటలతో ఘాటుగా స్పందిస్తారు.

**మెళుకువలు :-**

- సమస్య ఎదురవ్వగానే దానితో పోరాడే ఆలోచన మొదలవు తుంది. దీనికి అనుభవం తోడవుతుంది. పరిష్కార మార్గాల అన్వేషణ ఆరంభమవుతుంది.
- సమస్యలు లేని జీవితం నిస్సారంగా ఉంటుంది. సవాళ్లు ఉంటేనే జీవిత మాధుర్యం అనుభవించగలుగుతాం సంతృప్తి, ఆనందం జీవితంలో తొంగి చూస్తాయి.
- సమస్యలో మనిషిలో తెగింపు తెచ్చిపెడతాయి. పరిష్కార పద్ధతుల్లో రిస్కు తీసుకోవాల్సి వస్తుంది. రిస్కుకు భయపడితే ఫలితాలు రావు.

- ప్రతిభ ప్రయత్నం వెనుక 'భయం' తొంగి చూస్తూ ఉంటుంది. ఈ భయం హస్తాల్లో చిక్కుకోకుండా మెలు కువలు పాటించాలి.
- బద్ధకం, భయం ఈ రెండింటిని దగ్గరకు రానివ్వకుండా ప్రణాళికలు వేసి సరియైన మార్గాన్ని ఎంచుకుంటే అసాధారణమైన పరిష్కారాలు లభిస్తాయి.
- ఎదుటివారికి సహాయం చేయాలని ఆరాటపడతాం, కాని ఒక్కప్పుడు కాని మనం అనుకున్నది చేయలేము. నిరుత్సాపడక తమకు తామే భరోసా ఇచ్చుకోవాలి. అప్పుడు ప్రశాంతంగా ఉండగల్గుతాము.

**ఇలా చేయాలి :-**

- మీకు మీరు అని గుర్తించుకోవాలి. ఎవరైనా ఏమైనా అనుకుంటారేమోనని మీకు ఇష్టమైన పనులు మీరు పనులు మానుకోకూడదు. విమర్శలు ప్రతి ఒక్కరు చేస్తూ ఉంటారు. దోషపూరితంగా ఉంటే సరిచేసుకోవాలి గానీ విమర్శలకు భయపడి నిరుత్సాహంగా ఉండిపోకూడదు.
- మీ మీద నమ్మకం మీరు పోగొట్టుకోకూడదు. మీ పని నైపుణ్యంపై దృష్టి నిలపాలి.
- ఇతరులను అవసరం మేరకు అభినందించవచ్చు. పొగడ్తలతో ముంచెత్తకూడదు.
- స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలి. ఇతరులపై ఆధారపడకూడదు. నిర్ణయాలు తీసుకునేటప్పుడు తాత్సర్యం కూడదు.
- తప్పులు చేయని వారుండరు. ఒక సారి జరిగిన తప్పు మళ్ళీ మళ్ళీ జరగకుండా జాగ్రత్త పడాలి.
- సమస్య ఎదురైనప్పుడు ఎదురు తిరగాల్సి వస్తే ఆలోచించక వెంటనే ఎదురుతిరగాలి.
- భయానికి లొంగక నిబ్బరంగా ఎదుర్కొనేందుకు తయారైతే మీరే ఇతరులకు సవాలుగా తయారవుతారు.
- దేని గురించి ఆందోళన చెందకూడదు. సమస్యను నైపుణ్యంగా ఎదుర్కొనేందుకు కావలసిన ప్రణాళికలు వివేకంగా రూపొందించుకోవాలి.
- శత్రుత్వం పెంచుకునే విధంగా గాక శత్రువులు ఎదురైనప్పుడు ఆప్యాయంగా పలకరిస్తే శత్రుత్వం తీవ్రత తగ్గుతుంది.
- సాధ్యమైనంత వరకు మీరు ఇతరులకు సమస్య కాకుండా జాగ్రత్త పడాలి.
- కొంత మంది తమ స్వార్థం కోసం ఇతరులను బలి చేయడానికి సంకోచించరు. అటువంటి వారికి దూరంగా ఉండాలి.
- ఆత్మ విశ్వాసం లోపించకుండా చూసుకోవాలి. లోపిస్తే దానిని పెంపొందించుకునే విధానాలపై దృష్టి నిలపాలి.
- ఎదిటి వారిని మెప్పించడం కోసం ఎవ్వరూ తమను తాము తక్కువ చేసుకొని ప్రవర్తించకూడదు. దాని వల్ల మనిషి వ్యక్తిత్వం బాగా దెబ్బతింటుంది.
- చర్చల్లో పాల్గొన్నప్పుడు ఆవేశపూరితంగా ప్రతిస్పందిస్తే దాని వల్ల వృత్తి, ధర్జా, ప్రతిభ ఇవన్నీ దెబ్బతింటాయి.

**కృషి ఇలా చేయాలి ! :-**

నేను చాలా అదృష్టవంతుడిని అని భావించే వారినే అదృష్టం వరిస్తుంది. శుభప్రదమైన ఆలోచనలు అయస్కాంతం వంటివి. ఒక అయస్కాంతం ఇనుమును ఏ విధంగా ఆకర్షిస్తుందో శుభప్రదమైన ఆలోచనలు అదృష్టాన్ని ఆ విధంగా ఆకర్షిస్తాయి.

నేను చాలా దురదృష్టవంతుడిని జీవితంలో ఏదీ కలిసి రావడం లేదు. అని ఆలోచనలు చేసుకునేవారు ఎప్పుడు పరాజితులుగానే ఉండిపోతారు. ఇటువంటి వారి ఆలోచనల ప్రభావం వల్ల అందుబాటులోకి వచ్చిన అవకాశాలను కూడా వీరు అందుకోలేరు.

ఒక కోటీశ్వరుడు వ్యాపారంలో దివాలా తీశాడు. తనంతట దురదృష్టవంతుడు లేడని బాధపడి ఒక ఎత్తైన భవంతి మీద నుండి కిందకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఒక సామాన్యుడు కష్టపడి పనిచేసుకుంటూ తనంతటి అదృష్టవంతుడు లేడని అనునిత్యం తనకు పని దొరుకుతుందని సంతోషంగా జీవితం గడుపుతున్నాడు. ఉన్నట్టుండి అదృష్టం అతని తలుపు తట్టింది. లాటరీలో కోటి రూపాయలు గెలుచుకున్నాడు. వార్తా పత్రికలు అన్నింటిలోనూ అతని పేరు ప్రముఖంగా ప్రచురించబడింది.

అంటే ఏ మనిషి అదృష్ట, దురదృష్టలైనా ఆ క్షణంలో అతడు ఆలోచించే విధానంపై ఆధారపడి ఉంటుంది. ఈరెండూ మనిషి మానసిక ధోరణులను బట్టి ఉంటాయి.

చాలా మంది ఏ పోటీలోనూ పాల్గొనరు. ఎందుకంటే వారి దృష్టిలో ఆ పోటే విజేతలు నిర్ణమయమైపోయారే భావన. పాల్గొంటే కదా నెగ్గేది లేనిది తెలిసేది.

**తమారుగా ఉండాలి :-**

మీకు ఎంత ఎక్కువ తెలస్తే మీరు అంత అదృష్ట వంతులు అవుతారు. దీనిని మరొక్క విధంగా కూడా చెప్పవచ్చు. అదృష్టం వరించేందుకు కావలసిన కృషి మీరు చేస్తే మేలైన అదృష్టం మీ సొంతం అవుతుంది.

ఏ రంగంలోనైనా తగినంత కృషి చేస్తే అదృష్టం గురించి మీరు ఎదిరి చూడవచ్చు మీకు తెలియకుండా అది మీ సొంతం అవుతుంది. జూదం ఆడే వారికి అందులోని ఆటుపోట్లు తెలియకుండా ఆ రంగంలో ప్రవేశించలేరు. అడ్డంకులు ఏమి ఉంటాయో చదివి తెలుసుకుంటే అదృష్టం దరిచేరదు. వాటిని అనుభవం ద్వారా నేర్చుకొని వివేకాన్ని జత చేసినప్పుడే ఆశించిన విజయాలు చేరువవుతాయి.

ఉదాహరణకు ఒక పోటీలో మీరు పాల్గొంటున్నారు అనుకోండి ఆ పోటీకి సంబంధించిన నియమ నిబంధనలు జాగ్రత్తగా చదువుకోవాలి. వాటిని అనుగుణంగా పోటీలో పాల్గొనాలి. ఆపై ఆ పోటీకి సంబంధించిన అంశంపై తగినంత సమాచారం అధ్యయనం చేయాలి. అప్పుడు మీరే విజేతలు అవుతారు.

**చెడుగా కనిపించేది మంచిది కావచ్చు :-**

ఏదైన ఒక సంఘటన జరిగినప్పుడు అది మంచిదా? చెడుదా? అని నిర్ణయించి చెప్పడం ఎంతో కష్టమైన పని.

ఉదాహరణకు ఒక వైద్యుడిని విశ్రాంతి తీసుకోమని అతని మిత్రుడైన మరొక వైద్యుడు సలహా ఇచ్చాడు. ఆరు నెలల విశ్రాంతి అంటే అతని బ్రహ్మాండమైన ప్రాక్టీసు దెబ్బ తింటుంది. ఇంత కన్నా జీవితంలో దురదృష్టం మరొక్కటి లేదని తన భర్తకు గుండె జబ్బు వచ్చిందని ఆ వైద్యుని భార్య విలవిల లాడింది.

విచిత్రం ఏమిటంటే విశ్రాంతి తీసుకున్న వైద్యుడు ఆ ఆరు నెలల్లో రెండు గొప్ప నవలలు రాసి తన పేరును శాశ్వతంగా జనంలో ముద్రించుకున్నాడు. అందుచేత సంఘటనను అంత సులువుగా విశ్లేషించడం కష్టం ఆమెకు చెడుగా కన్పించినది ఎంతో మంచిదిగా తయారయ్యింది.

ఎట్టి పరిస్థితుల్లో ఎదుటివారి సానుభూతిని అంగీకరించకూడదు. దీని వలన మీలోని ఆత్మవిశ్వాసం, మీ మీద మీకున్న నమ్మకం పోతాయి. దురదృష్టం మీ ప్రియ నేస్తంగా ఉందనే ధోరణి మీలో మొదలవుతుంది. భవిష్యత్ మీదనేదే ధైర్యంగా ఉండాలి.ఆత్మన్యూనతా భావం కూడా ఎంత మాత్రం మంచిది కాదు.

**వేధించే బాసులు :-**

పని చేసే చోట మన ప్రతిభను అణచివేసే విధంగా కొంత మంది బాస్‌లు వేదిస్తూ ఉంటారు. అటువంటప్పుడు వారిని నలుగురిలోను పెట్టి ఆబాసు పాలు చేయడం మంచిది కాదు. మీ తెలివిని ఉపయోగించి అతని తాడుతో అతనే ఉరి వేసుకునేటట్లు చేయాలి.

న్యూయార్క్‌లో భారతి అనే ఒక అమ్మాయి ఒక కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేస్తుంది. బాస్ తరచు అమెను అవమాన పరుస్తూ ఆమెలోని నైపుణ్యాలను అణగద్రొక్కేందుకు ప్రయత్నిస్తూ ఉండేవాడు.

ఆమె కంపెనీ తాలుకూ లాభనష్టాల షీట్‌లు తయారు చేస్తోంది. భారతి ఆఫీసు వదిలి వెళ్ళిన తరువాత ఆమె తయారు చేస్తున్న వివరాలు చూసేవాడు. నిజానికి ఆ పని అతడు చేయాలి. ఈమెకు అప్పగించాడు. మౌనంగా అవమానాలు భరిస్తూ భారతి ఒక రోజున అసలు షీట్లు తన వద్ద ఉంచుకుంది. తప్పుడు సమాచారంతో కూడిన షీట్‌లు టేబుల్ చొరుగులో పెట్టి వెళ్ళి పోయింది.

బాస్ ఆ షీట్లు తీసుకొని పై ఆఫీసర్ వద్ద వెళ్ళాడు. అందులోని పొంతనలేని అంకెలు వివరించలేక పోయాడు. తాను రోజు పరిశీలిస్తున్న షీట్లు కావని తెలుసుకున్నాడు. కంపెనీ ఖర్చుల మీద అవగాహన లేదని యాజమాన్యం అతనిని ఉద్యోగం నుండి తొలగించింది. ఈ తరువాత మరొక కంపెనీలో చేరిన ఆ పాత బాస్ ప్రతి విషయంలోనూ భారతి సలహా కోసం ఫోన్ చేస్తూ ఉండేవాడు.

అందరూ ఇదే ఫార్ములా ప్రయోగించవలసిన అవసరం లేదు. ఎవరి యుక్తిని బట్టి వారు తెలివిగా వ్యూహరచనలు చేసుకోవాలి.

**రిహార్సల్స్ అవసరం :-**

మీరు ఎదిరి చూస్తున్న అవసకాశం రాబోతోందనగానే మీకు మీరు ఆ ఇంటర్వ్యూలో బేషుగ్గా నెగ్గుకురావడానికి కావలసిన రిహార్సల్స్ ముందుగానే చేసుకోవాలి. వీలైతే పెళైనవారు వారు భార్యను బాస్ పాత్ర పోషించమని ఆమె అడిగే ప్రశ్నలకు ఆమెకు నచ్చే రీతిలో జవాబులు చెప్పడం ప్రాక్టిసు చేసుకోవాలి.

ఇంటర్వ్యూలో ప్రతి అంశం ప్రాముఖ్యతతో కూడినదే. అందుకే ఇంట్లో అద్దం ముందు నిలబడి మిమ్మల్ని మీరు చూసుకుంటూ నమూన ఇంటర్వ్యూ పూర్తి చేసుకోండి. భంగిమలు, ఉచ్ఛారణ, డైలాగ్ డెలివరి, ముఖ కవళికలు ఇవన్నీ ఇంటర్వ్యూలో ఎంత ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇటువంటి ముందు తయారీ మీరు విజయం సాధించేందుకు ఉపయోగపడుతుంది.

**ఇతరుల పటడ్ల శ్రద్ద అవసరం :-**

ఇతరులు మన పట్ల చూసే శ్రద్ధ కారణంగా మనల్ని విజయం వరిస్తూ ఉంటుంది. దానికి కారణం ఇతరుల సమస్యలు, వారి అవసరాల పట్ల మనం నిజాయితీగా శ్రద్ధ

చూపించడమే.

ఇతరుల పట్ల శ్రద్ధ, ఉదార స్వభావము గల మనుషులు సులువుగా ఇతరుల దృష్టిని ఆకర్షించగలుగుతారు. అయితే ఎవరికైన చిన్న ఉపకారం చేసి ప్రతిఫలం కోసం ఎదిరి చూసే వారు జీవితంలో నెగ్గుకు రాలేరు. విత్తనాలు నాటినంత మాత్రనా మొక్కలుగా అన్నీ ఎదగవు. కొన్ని విత్తనాలు మొలకెత్తుతాయి. ఇదే నిజం జీవితంలో ప్రతిబింబిస్తూ ఉంటుంది.

మీరు సహాయ సహకారాలు అందించిన వ్యక్తుల నుండి మీకు ప్రయోజనాలు అందకపోవచ్చు. కానీ మీకు అండగా ఉంటారనే విషయం మీరు మరచిపోకూడదు.

**విజయం సాధించేందుకు :-**

మనుషులంతా ఒకే రకంగా ఉంటారు. కానీ ఏ ఇద్దరి మధ్య పోలికలు ఉండవు. ఎవరి తీరు వారిది. ఒక మనసు, ఒక శరీరం, ఒక పని ఈ మూడింటి నడుమ మనిషి తిరుగాడుతూ ఉంటాడు. లక్ష్యాన్ని చేరడంలో మనిషి పోరాటం ఎంత అనేది పసిగట్టగలం.

ఆలోచించడం మనసు చేస్తుంది. ఆచరించడం పని వల్ల సాధ్యం అవుతుంది. ఫలితం మనిషి పొందుతాడు. ఆలోచనలు మనసు పెట్టి చేయాలి. శరీరం పని చేసేందుకు సహకరించేటట్లు తయారు చేసుకోవాలి. లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ రెండు పనులు చేయాలి.

చేయాల్సిన పనిని వాయిదా వేయకూడదు. చేయకూడని పనిని త్వరగా చేయాలని ప్రయత్నం చేయకూడదు. పరాజయాలు వాయిదాలు వేసే వారికి ఎదురవుతూ ఉంటాయి. వాయిదా నిరాశను తెచ్చి పెడుతుంది. అపజయం అందుకు వెళ్ళె పరిస్థితులను మొదట్లోనే గమనించుకుని వాటి నుండి బయట పడాలి.

**పనిని ప్రేమించాలి :-**

ఫలితాన్ని ఆశించకుండా పని చేసినప్పుడు పనిని గురించి ఆలోచిస్తూ పని చేయాలి. పని మీద దృష్టి పెట్టి సమర్థవంతంగా దానిని పూర్తి చేస్తే ఫలితం దానంతటదే వస్తుంది. ఇష్టం లేకుండా దృష్టి లేకుండా పని మీద లగ్నం చేయకుండా పని చేస్తుంటే విపరీతంగా అలసట వస్తుంది. పని మీద మనస్సు పెట్టి మనస్ఫూర్తిగా పని చేస్తే ఎంత పని చేసినా అలసట ఉండదు.

మనిషికి ఏ పని లేకుండా ఉండటానికి మించిన శిక్ష మరొక్కటి లేదు. ఆనాడు మనం అనుభవిస్తూన్న సుఖాలన్నీ ఎవ్వరో ఎప్పుడో చేసిన పనుల ఫలితమే. వారు ఆ పనులను ప్రేమిస్తూ సంతోషంగా అంకిత భావంతో చేయడం వల్లనే మనం అనుభవిస్తున్న సౌకర్యాలు ఆనాడే అవిష్కరించబడ్డాయి.

**మనిషి మీద ముద్ర :-**

మనిషి చేసే పనిని మనిషికి ముద్ర వేస్తుంది. కరెంటు సుబ్బారావు అంటారు. అంటే కరెంటు పని చేయడంలో అతను దిట్ట అని ముద్ర వేసుకున్నాడన్నమాట. ఇలా గుర్తింపు తెచ్చుకోవడంలోవున్న ఆనందం ఎందులోను ఉండదు.

పని తప్పించుకునే ప్రయత్నం చేయడం కన్నా ఆ పనిలో సులువులు, మెలుకువలు కనుగొని ఆ పనిని మరింత సమర్థవంతంగా, వేగవంతంగా చేయడం వల్ల విశేషమైన గుర్తింపు వస్తుంది.

ఏ పని చేస్తున్నారనేది ముఖ్యం కాదు ఆ పని ఎంత సమర్థవంగా చేస్తున్నారనేది ప్రధానం. పనిని ఆనందంగా చేసే వారికి జీవితం సంతోషంగా ఉంటుంది. పనిలో ఆనందాన్ని అనుభవించగలిగితే ఆ పనిలో నైపుణ్యం ఉంటుంది. మనిషిలో ఉండే ఒంటరి తనాన్ని నెట్టివేసి పని మంచి నేస్తంగా తమారయి మనిషిలో ఉత్సాహాన్ని కల్గిస్తుంది.

**ఆత్మగౌరవం :-**

మనిషి తనకు తాను ప్రత్యేకం అనేభావన కల్గి ఉండాలి. దానిని ప్రదర్శించాలి. ఆత్మగౌరవం చాలా అవసరం ఆత్మగౌరవం జీవితం కాదు కాని ఆత్మగౌరవం లేకుంటే జీవించే జీవితానికి అర్థం ఉండదు.

మనిషి తనలో ఉండే సుగుణాలను గుర్తుంచుకోవాలి. ఇది ఆత్మగౌరవానికి తొలిమెట్టు. మనసుకు సంతోషాన్ని కల్గించే మహత్తర లేపనం ఆత్మగౌరవం సంతృప్తి, ఆశావహదృక్పథం, ఆత్మ విశ్వాసాన్ని కల్గిస్తుంది ఇది.

ఆత్మగౌరవం లోపిస్తే మనిషి అపనమ్మకం, అభద్రతా భావానికిలోనై నిద్రకు దూరమై వత్తిడిలో మునిగి బతుకంతా అంధాకారం చేసుకుంటాడు. నిరాశతో, నిరుత్సాహంతో, ఆకలికి దూరమై బతకడం అనవసరం అనే భావనకు లోనవుతూ ఉంటాడు. ఆత్మగౌరవం లేని వారు తమను తాము తక్కువ చేసుకుంటూ ఆత్మన్యూనత చేసుకుంటూ ఉంటారు.

ఆత్మగౌరవాన్ని పెంచుకుని ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా సమాజంలో గుర్తింపు తెచ్చుకోవడం మనిసి చేతిలో పని మాత్రమేనని ఎవరూ మరచిపోకూడదు. మనిషిలో ఎన్ని మంచి లక్షణాలున్నా ఆత్మగౌరవం లోపిస్తే ఎందుకు పనికి రాని వ్యక్తులుగా సమాజానికి దూరమైపోతారు. అందుకే ఎవరికి

వారు తమను తాము గౌరవించుకోవడం నేర్చుకోవాలి.

మీరు మీరుగా నిలబడగలమనే ఆత్మగౌరవానికి తుది మెట్టు ఆత్మగౌరవం అంటే ఎవరికి వారే తమను అంచనా వేసుకుని ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా తయారు కాగలగడం.

**స్నేహాలు-విమర్శలు :-**

మనిషి మసలే పరిసరాలు, ఇతర మనుషులు ఆ మనిషి ఆత్మగౌరవంపై ప్రభావం చూపుతాయి. మెచ్చుకునే వారు మాత్రమే గాక గిచ్చుకునే వారు కూడా చుట్టు ప్రక్కల ఉంటారు. మెచ్చుకునే వారు సంతోషాన్ని కలుగజేసే వారిలో కలిసి ఉండటం వల్ల మనిషిలో అనుకూల శక్తి బాగా అభివృద్ధి అవుతంది. చేసే పని మరింత సమర్ధవంతంగా చేయగల్గుతాడు.

అంతేకాదు ఈ అనుకూల వాతావరణం మనిషిలో మంచి ఆలోచనలు, మంచి అలవాట్లు అలవడుతాయి. సంతోషంతో ఉండటం సాధ్యమవుతుంది. పదిమందిలో స్వేచ్ఛగా తన భావాలను పంచుకోగల స్థితికి గల్గుతారు. ప్రత్యేక వ్యక్తిగా గుర్తింపు పొందడానికి ఇదొక సోపానం.

సమస్యలు సహజంగా ఎదురవుతాయి. సమస్యకు పరిష్కారం వెతికే దిశగా సొంతంగా ఆలోచించడం వల్ల సమస్య పాదాక్రాంతం అవుతుంది. సొంత ఆలోచనాలు మనిషి ఆత్మ సౌందర్యం పెంచుతుంది.

ఆత్మగౌరవం అభివృద్ధి పరచుకునే నేపథ్యంలో ఇతరుల విమర్శలు ఎదురవుతాయి. పరాజయాలు ఆత్మనిందకు మార్గాలవుతాయి. విమర్శలను ప్రతి ఒక్కరు ఎదురు కోవాలి. ఫలితం కన్నా జరిగిన విధానంపై పునరాలోచనలు చేసుకుని లోపాలు సరిదిద్దు కోవాలి. లక్ష్య సాధన కోసం పరిస్థితులను అవగాహన చేసుకుంటూ అడుగులు ముందుకు వేస్తూ ఆత్మ గౌరవం ఏ విధంగా దెబ్బ తినదు.

ఎవరైనా సరే సామర్థ్యంతో సాధించగల పనులు జాబితా తయారు చేసుకోవాలి. నిజాయితీగా ఈ జాబితాను రూపొందించుకోవాలి. ఆరోగ్య పరిరక్షణ, మెచ్చుకునే స్నేహితులు, ప్రేమను పంచి ఇచ్చే కుటుంబం, సమర్ధంగా ఉద్యోగ నిర్వాహన వంటివి నిరంతరం మనిషికి సంతోషాన్ని తెచ్చి పెట్టే అంశాలని మరువకూడదు. ఇవన్నీ సమర్ధతకు పదును పెడతాయి.

**సవాళ్ళను ఎదురుకోవాలి :-**

జీవితంలో ఓటమి ఎదురైనప్పుడు దానిని ఎవరైతే ఒక సవాల్‌గా తీసుకుంటారో అటువంటి వారే జీవితంలో విజేతలుగా దర్శనమిస్తారు. యువతలో పరీక్ష ఫెలవ్వడం, ఉద్యోగం రాకపోవడం వంటివి. సమస్యలు వీటిని సవాళ్ళుగా తీసుకుంటే వారు విజేతలవుతారు.

మనుషులు రకరకాలు కొంత మంది పుట్టుకతోనే పరాజితులుగా ఉంటూ ఉంటారు. ఎప్పుడూ ఏదో మోయలేని బరువును మోస్తూ విచారంగా ఉన్నట్లు కనిపిస్తారు. విచిత్రం ఏమిటంటే ఇటువంటి వారు తమ మీద తాము జాలి పడుతూ ఉంటారు.

వీరు జరిగిన సంఘటనలు పదే పదే తలచుకుంటూ బాధపడుతూ, నిస్సహయస్థితిలో ఉన్నవారనే ఆలోచనలతో జీవిస్తూ ఉంటారు. జీవితంలో ఉండే స్వేచ్ఛను సౌకర్యాన్ని ఈ తరహా వ్యక్తులు అనుభవించలేరు. ఈ పరిస్థితి నుండి బయటపడటానికి వీరు తమకు ఇష్టమైన వారు సానుకూల దృక్పథం గల వారితో కొంత కాలం తిరగాలి. ప్రపంచాన్ని చూసే వీరి దృష్టిలో మార్పు వస్తుంది.

ఓటమిని ఎదురు కునేందుకు ప్రతి ఒక్కరు ఏదో ఒక పోరాటం చేస్తూ ఉంటారు వ్యాపారస్థులలో ఇటువంటి ప్రయత్నాలు ఎక్కువగా ఉంటాయి. మనసులోని శత్రువులను బయటకు నెట్టివేసి కొత్త జీవితాన్ని ప్రారంభించగలిగితే ఓటమి నుండి బయటపడి విజేతలవుతారు.

భయం, భాద, నేరభావన, ఆత్మన్యూనత వంటి అంతర్గత శత్రువులను తరిమికొట్టాలి. ఓటమికి బయపడక, ఎత్తులో ఉన్న సాధించాల్సిన లక్ష్యం చేరుకునేందుకు దొరికిన ప్రతి అవకాశాన్ని సోపానాలుగా చేసుకుని అధిరోహించాలి. భాద నుండి బయపడవేసే నేస్తాలతో గడపడం నేర్చుకోవాలి.

తప్పులు, ఓటమికి బాధ్యత స్వీకరిస్తూ సాధన వైపు దృష్టి మళ్ళించడం నేర భావనను దూరం చేస్తుంది. పరాజితుల కు నూతనోత్తేజం కలుగజేయగల మిత్ర బృందంతో గడపడం అవసరం వారివల్ల విజేతలుగా ఎదిగే శక్తి పొందగల్గుతారు.

హెచ్చు తగ్గులు జీవితంలో సహజ ప్రక్రియలు నిరుత్సాహం చెందకుండా చిన్న చిన్న బ్రేక్‌లు తీసుకోవాలి. ఆత్మ విశ్వాసం సడలి పోకుండా నిజాయితీగా వదలకుండా నిష్టతో పనులు చేపడితే అపజయం అనేది ఎదురు కాదు తమ పట్ల తమకు నమ్మకం కల్గి ఉండడమే ఆత్మ విశ్వాసం అది వారికి కొండంత అండగా ఉంటుంది. ఇది సమస్య పరిష్కార శక్తిని పెంచుతుంది.

**డాక్టర్ సి.వి. సర్వేశ్వర శర్మ**




# ప్రధానమంత్రి శ్రమయోగి మన్‌ధన్ పథకం

అసంఘటిత రంగ కార్మికులకు వృద్దాప్య రక్షణ కల్పించడానికి భారత ప్రభుత్వం ప్రధాన మంత్రీ శ్రమ యోగి మన్‌ధన్ (PM-SYM) అనే పథకాన్ని ప్రవేశ పెట్టింది.

అసంఘటిత కార్మికులు ఎక్కువగా ఇంటిపని కార్మికులు, మద్యాహ్న భోజన కార్మికులు, ఇటుకల బట్టిలో పని చేసే కార్మికులు, దర్జి పని చేసేవారు, గృహ నిర్మాణ కార్మికులు, బట్టలు ఉతికే కార్మికులు, రిక్షా కార్మికులు, భూమి లేని నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, బిడి కార్మికులు, చేనేత కార్మికులు, తోలు పని చేసే కార్మికలు మొదలగు వారు అసంఘటిత రంగ కార్మికల జాబితాలోకి వస్తారు. చందాదారుడి నెలవారి ఆదాయం 15,000 రూ. కంటే తక్కువ ఆదాయం గలవారు. ఈ పథకానికి అర్హులు. చందాదారుడి వయస్సు 18-40 సంవత్సరాల మధ్యలో ఉండి నేషనల్ పెన్షన్ స్కిమ్ విధానం (NPS) మరియు ఉద్యోగుల స్టేట్ ఇన్సురెన్స్ కార్పొరేషన్, ఎంప్లాయాస్ ప్రొవిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) పరిదిలోకి రానివారు, చందాదారుడు ఆదాయం పన్ను చెల్లింపుదారుడిగా ఉండినవారు ఈ పథకానికి అర్హులు.

**PM-SYM యొక్క ప్రయోజనాలు :-**

ఇది ఒక స్వచ్ఛంద మరియు సహాయక పెన్షన్ పథకం ఇందులో చందాదారులు ఈ క్రింది ప్రయోజనాలు పొందుతారు.

**కనీస హామీ పెన్షన్ :-**

PM-SYM క్రింది వున్న ప్రతి చందాదారుడు 60 సం॥రాల వయస్సు వచ్చే సరికి నెలకు 3000 రూ. కనీస పెన్షన్ పొందుతాడు.

**కుటుంబ పెన్షన్ :-**

లబ్ధిదారుడు పించను అందుకుంటున్న కాలంలో మరణించినట్లైతే లబ్ధిదారుడి జీవిత భాగస్వామి లబ్ధిదారుడు స్వీకరించిన పెన్షన్‌లో 50% పొందడానికి అర్హులు కుటుంబ పెన్షన్ జీవిత భాగస్వామికి మాత్రమే వర్తిస్తుంది.

**చందాదారుడి యొక్క చెల్లింపులు :-**

PM-SYM పథకంలో చందాదారుల యొక్క చెల్లింపులు అతను/ఆమె సేవింగ్స్ ఖాతా నుండి లేదా జన్‌దన్ ఖాతా నుండి ఆలోమెటిక్ చెల్లింపులు జరిపే సదుపాయం కల్పించబడుతుంది.

చందాదారుడు పథకంలోకి ప్రవేశించినప్పటి నుండి 18-60 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి నెల చెల్లింపులు ఏ విధంగా జరపాలో సూచించే చార్టు

| Entry age | Super annuation age | members monthly Contributaion(Rs) | Central govt monthly Contributaion | Total Contri--butaion |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5)=(3)+(4) |
| 18 | 60 | 55 | 55 | 110 |
| 19 | 60 | 58 | 58 | 116 |
| 20 | 60 | 61 | 61 | 122 |
| 21 | 60 | 64 | 64 | 125 |
| 22 | 60 | 68 | 68 | 136 |
| 23 | 60 | 72 | 72 | 144 |
| 24 | 60 | 76 | 76 | 152 |
| 25 | 60 | 80 | 80 | 160 |
| 26 | 60 | 85 | 85 | 170 |
| 27 | 60 | 90 | 90 | 180 |
| 28 | 60 | 95 | 95 | 190 |
| 29 | 60 | 100 | 100 | 200 |
| 30 | 60 | 105 | 105 | 210 |
| 31 | 60 | 110 | 110 | 220 |
| 32 | 60 | 120 | 120 | 240 |
| 33 | 60 | 130 | 130 | 260 |
| 34 | 60 | 140 | 140 | 280 |
| 35 | 60 | 150 | 150 | 300 |
| 36 | 60 | 160 | 160 | 320 |
| 37 | 60 | 170 | 170 | 340 |
| 38 | 60 | 180 | 180 | 360 |
| 39 | 60 | 190 | 190 | 380 |
| 40 | 60 | 200 | 200 | 400 |

**చందాదారుడితో సమానంగా కేంద్ర ప్రభుత్వ సహకారం :-**

PM-SYM అనేది ఒక స్వచ్ఛంద మరియు సహాయక పెన్షన్ పథకం పైన సూచించిన చార్టు ప్రకారం కేంద్ర ప్రభుత్వం మరియు చందాదారుడు 50:50 నిష్పత్తిలో చెల్లింపులు జరుపుతారు. ఒక నిర్థిష్ట వయస్సు వరకు చందాదారుడు చెల్లించిన మెత్తానికి సమానంగా కేంద్ర ప్రభుత్వం చెల్లింపులు జరుపుతుంది.

**PM-SYM క్రింద నమోదు ప్రక్రియ :-**

చందాదారుడి మొబైల్ ఫోన్, బ్యాంక్ సేవింగ్స్ ఖాతా జన్‌ధన్ ఖాతా మరియు ఆధార్ నంబర్‌ను కలిగి వుండాలి. అర్హత గల చందాదారుడు సమీపంలోని కామన్ సర్వీస్ (CSC) E.gov.service india limited (CSC, SPV) లను సంప్రదించి ఆధార్ నెంబర్, సేవింగ్స్ బ్యాంక్ ఖాతా నెంబర్‌ను ఉపయోగించి స్వీయ ధృవీకరణ చేసి నమోదును పూర్తి చేయవచ్చు లేదా PM-SYM web పోర్టల్ లేదా PM-SYM మొబైల్ అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని కూడా పై సదుపాయం పొందవచ్చు. ఈ పథకం యొక్క మొదటి నెల చందాను నగదు రూపంలో కామన్ సర్వీస్ సెంటర్స్‌లలో చెల్లించి రసీదు పొందవచ్చు.

**సహాయక కేంద్రాలు :-**

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(LIC) యొక్క అన్ని శాఖల కార్యాలయాలు ESIC, EPFO కార్యాలయాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అన్ని కార్మికశాఖ కార్యాలయాలు, అసంఘటిత రంగ కార్మికులకు ఈ పథకం గురించి సహాయసహకారాలు అందిస్తాము. మరియు అసంఘటిత రంగ కార్మికులకు ఈ క్రింది సదుపాయాలు కూడా అందిస్తున్నాము.

- అన్ని LIC శాఖల కార్యాలయాలు ESIC, EPFO కార్యాలయాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖ కార్యాలయాలలో అసంఘటిత రంగ కార్మికులకు ఈ పథకం గురించి వివరించడానికి మరియు కామన్ సర్వీస్ సెంటర్స్ (CSC) లలో నమోదు చేసుకునే పద్దతి గుర్చి వివరించడానికి సహాయక కేంద్రాలు ఏర్పాటు చేస్తారు.
- ప్రతి సహాయక కేంద్రంలో కచ్చితంగా ఒక వ్యక్తి వుంటాడు.
- వారు అసంఘటిత రంగ కార్మికులకు తోడ్పాటుగా వుండి హిందీ మరియు వివిధ ప్రాంతీయ భాషలలో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తారు.
- అసంఘటిత రంగ కార్మికులు ఆధార్ కార్డు, సేవింగ్స్ బ్యాంక్ ఖాతా, జన్‌దన్ ఖాతా మోబైల్ ఫోన్‌ను కలిగియుండి ఈ కేంద్రాలను సందర్శించవచ్చు.
- ఈ సహాయక కేంద్రాలు అసంఘటిత రంగ కార్మికులకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పిస్తారు.

**నిధుల సమీకరణ :-**

PM-SYM అనేది కేంద్ర ప్రభుత్వ పథకం. ఈ పథకం ఉపాధి కార్మిక మంత్రిత్వ శాఖల ఆద్వర్యంలో, ఆధీనంలో ఉంటుంది. CSC, LIC, E.gov.service india limited (CSC, SPV) ల ద్వారా నిర్వహించబడుతుంది. లైఫ్ ఇన్యూరెన్స్ కార్పొరేషన్ పెన్షన్ మేనేజర్‌గా మరియు పెన్షన్ చెల్లింపు బాధ్యతను కల్గియుంటుంది. PM-SYM పథకంలో సేకరించిన నగదు మొత్తాన్ని భారత ప్రభుత్వం సూచించిన పెట్టుబడి నమూన ప్రకారం పెట్టుబడి పెట్టాలి.

**నిష్క్రమణ మరియు ఉపసంహరణ :-**

అసంఘటిత రంగ కార్మికుల ఉపాధి యొక్క అనియత స్వభావాన్ని పరిశీలిస్తే పథకం యొక్క నిష్క్రమణ నిబంధనలు అనువైనవిగా ఉంచబడ్డాయి. నిష్క్రమణ నిబంధనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- 10 సంవత్సరాల కన్నా తక్కువ వ్యవధిలో చందాదారుడు ఈ పథదకాన్ని వెనక్కి తీసుకుంటే లబ్దిదారుడి యొక్క వాటాతో పాటు అతని సేవింగ్స్ బ్యాంక్ వడ్డి రేటు తిరిగి ఇవ్వబడుతుంది.
- 10 సంవత్సరాలు లేదా అంతకన్నా ఎక్కువ కాలం తరువాత చందాదారుడు నిష్క్రమించినట్లైతే 60 ఏండ్ల వయస్సులోపు ఉంటే నిధుల ద్వారా సేకరించిన వడ్డి లేదా సేవింగ్ బ్యాంక్ వడ్డి రేటులో ఏది ఎక్కువగా ఉంటే దానిని పొందవచ్చు.
- అబ్దిదారుడు క్రమబద్దమైన చెల్లింపులు జరుపుతూ ఏదైనా కారణం వల్ల మరణించినట్లైతే అతను/ఆమె జీవిత భాగస్వామి క్రమబద్దంగా నెలవారిగా చెల్లింపులు జరిపుతూ ఈ పథకం కొనసాగించవచ్చు లేదా లబ్దిదారుడి యొక్క చందాతో పాటు నిధుల ద్వారా వచ్చిన వడ్డి రెండింటిలో ఏది ఎక్కువ ఉంటే దానిని పొందవచ్చు.
- లబ్దిదారుడు క్రమబద్దమైన చెల్లింపులు జరుపుతూ ఏదైనా కారణం వల్ల 60 సంవత్సరాల లోపు ఉండి శాశ్వతంగా అంగవైకల్యం పొందినట్లైతే ఈ పథకం క్రింద చెల్లింపులు కొనసాగించలేకపోతే అతను/ఆమె జీవిత భాగస్వామి ప్రతి నెల చెల్లింపులు జరుపుతూ ఈ పథకాన్ని కొనసాగించ డానికి అర్హులు. లేదా లబ్దిదారుడి యొక్క మొత్తం చెల్లింపులతో పాటు నిధుల ద్వారా వచ్చిన వడ్డి లేదా సేవింగ్స్ బ్యాంక్ వడ్డి ఈ రెండింటిలో ఏది ఎక్కువగా ఉంటే దానిని పొంది ఈ పథకం నుండి నిష్క్రమించవచ్చు

**పిర్యాదులు-పరిష్కారం :-**

చందాదారులకు ఈ పథకానికి సంబంధించి ఏమైనా పిర్యాదులు చేయదలచుకుంటే 1800 267 6888 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి లేదా PM-SYM వెబ్ పోర్టల్ / మొబైల్ యాప్ ద్వారా కూడా పిర్యాదులను నమోదు చేసి పరిష్కారం పొందవచ్చు

**దొడ్డి కుమార్**
జూకల్ గ్రామం,
శంషాబాద్, రంగారెడ్డి జిల్లా



# టిఎస్ఐఆర్డిలో 6వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహణ

తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టిఎస్ఐఆర్డి) నందు తేది: 02-06-2019న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని సంస్థ ఉద్యోగులు ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. టిఎస్ఐఆర్డి జాయింట్ డైరెక్టర్ (అడ్మిన్) శ్రీ బి. నరేంద్రనాథ్ రావు గారు జాతీయ జెండా ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ (అడ్మిన్) శ్రీ బి. నరేంద్రనాథ్ రావు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 5 సంవత్సరాలు పూర్తి చేసుకుని 6వ సంవత్సరంలో అడుగుపెట్టిందని ఈ 5 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధిలో ముందుకెల్తూ బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తుందని తెలియజేశారు. దీనిలో భాగంగా మన ముఖ్యమంత్రి గారు పక్కా ప్రణాళికలతో ప్రజల సంక్షేమంకై ఎన్నో మంచి పథకాలు అమలుజేస్తున్నారని తెలిపారు. బంగారు తెలంగాణ సాధించే ప్రక్రియలో మనమందరం భాగస్వాములు కావాలని అందులో భాగంగా టిఎస్ఐఆర్డిలో జరిగే శిక్షణ కార్యక్రమాలు నిర్వహణ ఎంతో ఇష్టంతో, నిబద్ధతతో ఎవరికీ కెటాయించిన పనిని వారు పూర్తి చేయాలని అప్పుడే మనం ఇచ్చే శిక్షణ కార్యక్రమాలు గ్రామాల అభివృద్ధికి దోహదపడి బంగారు తెలంగాణ సాధించుకో గలుగుతామని తెలిపారు.

అనంతరం జాయింట్ డైరెక్టర్ (గ్రామీణాభివృద్ధి) శ్రీ ఇ.అనిల్‌కుమార్ గారు మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధించాలంటే ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యే విధంగా మనమందరం కృషి చేయాలని అదే విధంగా అర్హులైనవారందరికి శిక్షణ అందేలా శిక్షణా కార్యక్రమాలు రూపొందించాలని ఈ సందర్భంగా సూచించారు.

తదుపరి జాయింట్ డైరెక్టర్(పంచాయతీరాజ్) శ్రీ పి. రవీందర్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు, త్యాగమూర్తుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారి యొక్క సేవలను మనమందరం గుర్తుంచుకోవాలని తెలిపారు. బంగారు తెలంగాణ అంటే తెలంగాణ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఆయుఃరారోగ్యాలతో జీవించడానికి మనమందరం కృషి చేయాలని తెలిపారు. మనం మనం ఎంచుకున్న రంగాల్లో సామర్థ్యాలు పెంపొందించుకుని ఇన్‌పుట్స్ వచ్చే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియపరచారు.

ఈ కార్యక్రమంలో టిఎస్ఐఆర్డి డిప్యూటీ డైరెక్టర్ (అకౌంట్స్) శ్రీమతి ఆదిలక్ష్మి సెంటర్ హెడ్స్, శ్రీ జి.వెంకట్ సూర్యారావు, శ్రీ కె. శ్రీనివాసచార్య, శ్రీమతి కె. నాగమణి, శ్రీ కె. అనిల్‌కుమార్ తో పాటు టిఎస్ఐఆర్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది మరియు శిక్షణ నిమిత్తం టిఎస్ఐఆర్డికి విచ్చేసిన బేర్‌ఫుట్ టెక్నిషియన్స్ పాలుపంచుకుని విజయవంతం చేశారు.





# మహిళా సాధికారతతోనే సమాజ ప్రగతి బాట

ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుకోవటం, ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళలను సన్మానించడంతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తాము. స్త్రీ పురుష సమానత్వం, మహిళా సాధికారికత గురించి సమాజంలో ఆలోచన  కలిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయి. కాని కేవలం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొక్కుబడిగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం, ఇతర రోజుల్లో మహిళా సాధికారికత గురించి కానీ, స్త్రీని సమానంగా చూడాల్సిన అవసరం గురించి కానీ కనీసం ఆలోచన చేయక పోవడం సరైనదా, సమాజంలోనూ, ప్రభుత్వంలోనూ నిరంతరం మనం చేపట్టే అనేక కార్యక్రమాల్లో, మన నిత్య జీవితంలో స్త్రీల విషయంలో మన వ్యవహార శైలి ఏమిటి, అన్న ప్రశ్నలకు జవాబుల గురించి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

భారతదేశానికి 72 ఏళ్ల కిందటే స్వాతంత్రం వచ్చినా, మహిళలకు మాత్రం స్వాతంత్ర్యం, సమానత్వం రాలేదు. మన సామాజిక నిర్మాణం, సాంప్రదాయాలు, కట్టుబాట్లు వంటి ఆంక్షలు మహిళల ఆత్మగౌరవాన్ని, ఆత్మస్థైర్యాన్ని దారుణంగా దెబ్బతీయడమే కాకుండా మహిళల్ని అణగదొక్కే సామాజిక దురాచారాలు, మూఢనమ్మకాలు తలెత్తడానికి కారణమయ్యాయి. ఒక పక్క మన దేశాన్ని భారతమాతగా పిలుస్తూనే మరోపక్క దేశంలోని మహిళలను బాల్యవివాహాలు, గృహహింస, వరకట్నం, యాసిడ్ మరియు కత్తి పోట్ల దాడులు, అత్యాచారాలు, పరువు హత్యల వంటి దురాచారాలకు బలిచేస్తూ వస్తున్నాము.

ఆడ పిల్లలను గర్భంలోనే చిదిమేస్తున్న సంఘటనలు ఎన్నో నిత్యం చూస్తున్నాం. అంతేకాదు మహిళలపై వివక్షత ప్రతీ ఇంట్లో పురుడు పోసుకుని బలంగా ఎదుగుతుంది. మహిళలపై వివక్షతకు కేవలం పురుషులే కారణం కాదు, సమాజంలోని కొంతమంది మహిళలు కూడా ఒక కారణం. ఎందుకంటే ఇంట్లో ఉన్న కూతురు పుట్టుక, చేయించే వైద్యం, చదువు, చేసే పనులు, ఆడుకునే ఆటలు మొదలుకొని వివాహం వరకు  బాలికలపై చూపే వివక్షతలో మహిళలకు అనేక బంధుత్వాల (తల్లిగా, అత్తగా, అక్కగా, వదినగా, అమ్మమ్మగా, నాయనమ్మగా మొ..) రూపాలలో భాగస్వామ్యం ఉంది. ఈ వివక్షతను నిర్మూలించడానికి కేవలం ప్రభుత్వాలు లేక స్వచ్ఛంద సంస్థల కార్యక్రమాలు సరిపోవు.  సమాజంలోని అన్నీ వర్గాల ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాద్యం అదీ కూడా ముఖ్యంగా ప్రజల ఆలోచనలో మార్పు ద్వారానే ఇది ఆచరణ సాద్యం. పురుషుల కంటే మహిళలు తక్కువ అన్న దృష్టితో చూడడం అనేది కొన్ని సమాజాల్లో మామూలు విషయంగా మారింది. ప్రపంచ జనాభాలో మహిళలు సగ భాగం అన్న విషయాన్ని మనం మరిచిపోతున్నాం. ఈ సగభాగం కృషి లేకుండా అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించడం సాధ్యం కాదు. కనుక తమకంటే స్త్రీలు తక్కువ అన్న దృక్పథాన్ని సమాజం విడనాడినప్పుడే గ్రామాలు, రాష్ట్రాలు, దేశం, ప్రపంచం అభివృద్ధి చెందుతాయి.

నిజానికి మన దేశాన్నే మనం ఒక స్త్రీగా భావించి భారత మాతగా పిలుచుకుంటాం, నదులను సరస్వతి, గంగ, యమున, గోదావరి, కావేరీ అని స్త్రీ పేర్లతో కొలుచుకుంటాం. అంటే అనాది నుంచి మనం స్త్రీలకు గౌరవాన్ని ఇస్తున్నట్లు స్పష్టమవుతున్నది. స్త్రీల పట్ల ఆరాధనా భావం ఉన్నందువల్లనే మనం పుట్టిన దేశాన్ని మాతృభూమిగా పిలుచు కుంటున్నాం.



కానీ ప్రాచీన కాలంలో స్త్రీల పట్ల ఉన్న గౌరవం, భక్తి భావన, ఈ ఆధునిక నాగరికతలో అంతరించిపోతున్నది. మహిళలను తక్కువగా చూసే ప్రవృత్తి పెరిగిపోతున్నది. ఇది ఎంతో ఆందోళనకరమైన విషయం. అందుకే స్త్రీల పట్ల మన ఆలోచనా పద్ధతి మారాలి. ఆనాడు యుద్ధ రంగంలో వీర శంఖం పూరించిన రాణీ లక్ష్మీబాయి నుంచి నేడు ఒకే రాకెట్‌లో 104 ఉపగ్రహాలను పంపిన ఇస్రో మహిళా శాస్త్రవేత్తల వరకు వివిధ రంగాల్లో తమకు సాటిగల వారు లేరని మహిళలు నిరూపిస్తున్న విషయాన్ని మనం గుర్తించాలి.

నేటి మహిళ చరిత్ర సృష్టిస్తోంది. కొత్త కొత్త పనులలో సత్తా చాటుతున్నది. మహిళాలోకం కొత్తపుంతలు తొక్కుతోంది. పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ఇంటిపని, వంటపని, వ్యవసాయం, చేతివృత్తుల వంటి సాంప్రదాయ పనులకు పరిమితమైన మహిళలు నేడు వాటిని దాటి దూసుకు పోతున్నారు. ఆడది చదివి ఉద్యోగాలు చేయాలా? ఊళ్ళేలా? ఆడవారికీ ఎందుకు చదువు అనే మాటలను తోసేసి పరుగులెడుతూ ఉద్యోగాలూ చేస్తున్నారు. ఊళ్ళేకాదు, దేశాలనూ ఏలుతున్నారు. పరిపాలక అధికారులుగా రక్షక భటులుగా, సైనికులుగా, క్రీడాకారులుగా, కళాకారులు గా,శాస్త్రవేత్తలుగా, పరిశోధకులు గా, అంతరిక్ష యాత్రికులుగా, అధ్యాపకులుగా, సాఫ్ట్ వేర్ వంటి సేవా రంగాల ఉద్యోగులుగా, ప్రజా ప్రతినిధులుగా అదీ ఇదీ అని ఏమిటీ అన్నిరంగాల్లో దూసుకు పోతున్నారు. నేడు మహిళ లేని రంగం లేదంటే అతిశయోక్తి కాదు.



సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనే కాకుండా రాజకీయాలు, కళలు, సాహిత్యం, క్రీడలు, విద్య మొదలైన అనేక రంగాల్లో దేశం రాణించడానికి, అభ్యున్నతి చెందడానికి భారతీయ మహిళలు అద్భుతమైన కృషి చేశారు. ఇటీవలే మన యుద్ధ విమానాలను నడిపేందుకుముగ్గురు మహిళలు వైమానిక దళంలో చేరారు. నిన్న జిగిన పుల్వామా దాడిలో వీర మరణం పొందిన కొంత మంది జవాన్ల బార్యలు కూడా ఎంతో మనో ధైర్యంతో సైన్యంలో అడుగుపెట్టి దేశం గర్వపడేలా చేశారు.

1984 లోనే బచేంద్రపాల్ మౌంట్ ఎవరెస్ట్‌ను

S E R P



స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ అమలు అవుతున్నప్పటికీ, అసెంబ్లీలలో, పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయవలసిన సమయం ఆసన్నమైంది. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం అనుకున్న ఫలితాలను సాధించలేదని, అక్కడ మహిళా సర్పంచ్‌ల బదులు వారి భర్తలే అధికారం చలాయిస్తున్నారని వాదనలు వినిపిస్తున్నాయి. ఇలాంటివి కేవలం కొన్ని చోట్ల మాత్రమే జరుగుతున్నాయి. అన్ని చోట్లా జరుగుతున్నాయనడం వాస్తవం కాదు. ఈ పేరుతో మహిళా రిజర్వేషన్ బిల్లును కొన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. అవి తమ మహిళా వ్యతిరేక వైఖరిని విడనాడి మరింత విశాల దృక్పథంతో సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అంతేకాదు, మతం, సాంప్రదాయ పద్ధతులు, మూడు సార్లు తలాఖ్ పేరుతో అమలు చేసే వ్యక్తిగత చట్టాలలో మహిళల పట్ల వివక్షను అంతం చేయడం, శబరిమల ఆలయంలోకి ఆళల ప్రవేశంపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించడం వంటివి ఆహ్వానించదగిన పరిణామాలు.

మహిళలు నూతన సవాళ్ళను అధిగమించాలంటే అందుకు ఆటంకంగా ఉన్నవాటిని గుర్తించాలి. నిరక్షరాస్యత ఎక్కువగా ఉంది. నూతన సాంకేతిక పరికరాలతో పని చేయాలంటే సాంకేతిక అక్షరాస్యత కూడా కావాలి. పని నైపుణ్యాలు పెరగాలి. అందుకు తగిన శిక్షణ మహిళలకు ఇవ్వాలి. వివక్షారూపాలను గుర్తించాలి. వాటిని ఎదిరించి తగిన వాటా సాధన కోసం కృషిచేయాలి.

స్త్రీ పురుషుల మధ్య సమానత్వం, లింగపరమైన వివక్ష లేకుండా చూడడం అనేది దేశంలో ప్రతి పౌరుడి బాధ్యత. ఇందుకు కేవలం మహిళా సాధికారతపై పని చేస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ(SERP) ద్వారా సాధికారత కార్యక్రమాలను రూపొందించి అమలు చేయవలసిన ఆవశ్యకత ప్రస్తుత సమయంలో ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. మహిళలకు సమానమైన పని, సమానమైన వేతనాలు, సమాన ఆస్తి, సమాన సాధికారిత సాధించడం, వారిపై అన్ని రకాల వివక్షకు తావు లేకుండా చూడడం ప్రభుత్వ భాద్యతే కాకుండా ప్రతి ఒక్కరి కర్తవ్యం కావాలి.

– రవి పూరేటి

అధిరోహించిన తొలి భారతీయ మహిళగా కీర్తి సాదించారు. క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన సానియా మీర్జా, పి. వి. సింధు, సైనా నెహ్వాల్, సాక్షి మాలిక్, దీపా కర్మాకర్, మేరీ కామ్, పర్వతారోహణలో మన మాలవత్ పూర్ణ పేర్లు ఇవాళ ప్రతీ ఇంటా వినిపిస్తుంటాయి. అనేక అవరోధాలను, అడ్డంకులను దాటి కొత్త పుంతలు తొక్కుతున్న ఇలాంటి మహిళలు అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.







# చిరుధాన్యాలు -ప్రాముఖ్యత

భారతదేశం వైవిధ్యతకు మారుపేరు. విభిన్న జాతుల ప్రజలు, తెగలు, జంతువులు, పంటలు, భాషలు, ఆహారపు అలవాట్లు. ఇంత వైవిధ్యత ప్రపంచంలో మరే దేశంలోనూ కనపడదు. ఇక్కడి ప్రజల జీవన విధానానికి, సంస్కృతికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. వ్యవసాయంలో మనం పండించే వివిధ రకాల పంటలు మరెక్కడా పండించరు. మన దేశంలో విభిన్న ప్రాంతాలలో పండించే పంటలలో చిరుధాన్యాలు చాలా ప్రధానమైన పంటలు. హరితవిప్లవం ఆసరాగా దశాబ్దాలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వ్యవసాయ విధానాల వల్ల చిరుధాన్యాల సాగు చితికి పోయింది. వరి, గోధుమ పంటలకు ఇచ్చిన విపరీతమైన ప్రాధాన్యత మొత్తంగా వ్యవసాయ వ్యవస్థతో పాటు ఆహారపు అలవాట్లలో తీవ్రమైన మార్పులను తీసుకువచ్చింది. కాలక్రమేణా అది రైతుల ఆదాయ సుస్థిరతతో పాటు ప్రజల ఆహార భద్రత పై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ రెండు ధాన్యాలే ప్రధాన ఆహార వ్యవస్థగా కొనసాగుతూ ఉండడమన్నది దేశ భవిష్యత్ ఆహార భద్రతకు మరింత ముప్పుగా మారే అవకాశం ఉంది. అయితే గత దశాబ్దకాలంగా ఈ పరిస్థితి మారుతూ ప్రజలు ఆహార అలవాట్ల పై ఆరోగ్యం పై అవగాహన కల్పించుకొని వారి జీవన శైలిని మార్చుకుంటున్నారు. ఆహారంలో చిరుధాన్యాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. వీటిలో మంచి ఔషధ గుణాలుంటాయి. తక్కువ గ్లై సీమిక్ ఇండెక్స్ కల్గి, ఎక్కువ పీచు పదార్థం, ప్రోటీన్లు ఉండటం వల్ల ఇవి శరీరానికి మంచి పోషకవిలువనిస్తాయి. వీటితో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని వైద్యులు, ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. చిరుధాన్యాలలోని కొన్ని రకాల గురించి మనం గత సంచికల్లో తెలుసుకొన్నాం. అయితే ఈ మధ్యకాలంలో సిరిధాన్యాలుగా పిలవబడుతున్న 5 రకాల చిరుధాన్యాల గురించి తెలుసుకుందాం.

**సిరిధాన్యాలు - ఉపయోగాలు**

**1.కొర్రలు**(Foxtail Millet)**–** నరాల శక్తి మానసిక దృఢత్వం, ఆర్థ్రయిటిస్, పార్కిన్‌సన్, మూర్చరోగాల నుండి విముక్తి.

**2. అరికలు**(Kodo Millet)**–** రక్తశుద్ధి, రక్తహీనత, రోగనిరోధక శక్తి, డయోబెటిస్, మలబద్ధకం, మంచినిద్ర.

**3. ఊదలు**(Barnyard Millet) **–**లివరు, కిడ్నీ, నిర్ణాల గ్రంధులు (ఎండోక్రెయిన్ గ్లాండ్స్) కొలెస్టరాల్ తగ్గించడం, కామెర్లు.

**4. సామలు**(Little Millet)**–** అండాశయం, వీర్యకణ సమస్యలు, పిసిఒడి, సంతానలేమి సమస్యల నివారణ.

**5. అండుకొర్రలు**(Brown top Millet) **–** జీర్ణశయం, ఆర్థ్రయిటిస్, బి.పి., థైరాయిడ్, కంటి సమస్యలు, ఊబకాయ నివారణ.

ప్రముఖ శాస్త్రవేత్త డా.ఖాదర్ వలి గారు ప్రచారం చేస్తున్న చిరుధాన్య ఆహార ప్రాధాన్యత నిశ్శబ్ధంగా ప్రతి ఇంటికి

## Comparison of Nutritive values of Millets with Main Grains

| Sl.No. | Name of the Grain | Niacin mg B3 | Robiflavin mg B2 | Thaimaine mg B1 | Caroten e mg | Iron mg | Calcium g | Phos g | Protein g | Minerals g | Carbohydrate g | Fiber g | Ratio Carbohydrate/Fiber |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **Nutritive values of Millets** | | | | | | | | | | | | | |
| 1 | Great Millet | 1.80 | 0.13 | 0.37 | 47.00 | 4.10 | 0.03 | 0.28 | 10.40 | 1.60 | 72.40 | 1.30 | 55.69 |
| 2 | Finger | 1.10 | 0.19 | 0.42 | 42.00 | 5.40 | 0.33 | 0.27 | 7.10 | 2.70 | 72.70 | 3.60 | 20.19 |
| 3 | Pearl | 2.30 | 0.25 | 0.33 | 132.00 | 8.00 | 0.05 | 0.35 | 11.60 | 2.30 | 67.10 | 1.20 | 55.92 |
| 4 | Corn | 1.40 | 0.10 | 0.42 | 90.00 | 2.10 | 0.01 | 0.33 | 11.10 | - | 66.20 | 2.70 | 24.52 |
| 5 | Proso | 2.30 | 0.18 | 0.20 | 0.00 | 5.90 | 0.01 | 0.33 | 12.50 | 1.90 | 68.90 | 2.20 | 31.32 |
| 6 | Foxtail Millet | 0.70 | 0.11 | 0.59 | 32.00 | 6.30 | 0.03 | 0.29 | 12.30 | 3.30 | 60.60 | 8.00 | 7.58 |
| 7 | Barnyard Millet | 1.50 | 0.08 | 0.31 | 0.00 | 2.90 | 0.02 | 0.28 | 6.20 | 4.40 | 65.50 | 10.00 | 6.55 |
| 8 | Kodo Millet | 2.00 | 0.09 | 0.33 | 0.00 | 2.90 | 0.04 | 0.24 | 6.20 | 2.60 | 65.60 | 9.00 | 7.28 |
| 9 | Littele Millet | 1.50 | 0.07 | 0.30 | 0.00 | 2.80 | 0.02 | 0.28 | 7.70 | 1.50 | 65.50 | 9.80 | 6.68 |
| 10 | Brown Top | 18.50 | 0.03 | 3.20 | 0.00 | 0.65 | 0.01 | 0.47 | 11.50 | 4.21 | 69.37 | 12.50 | 5.55 |
| **Nutritive values of main grains which we are consuming daily** | | | | | | | | | | | | | |
| 1 | Wheat | 5.00 | 0.17 | 0.35 | 64.00 | 5.30 | 0.05 | 0.32 | 11.80 | 1.50 | 76.20 | 1.20 | 63.50 |
| 2 | Paddy | 1.20 | 0.06 | 0.06 | 0.00 | 1.00 | 0.01 | 0.11 | 6.90 | 0.60 | 79.00 | 0.20 | 365.00 |

చేరుతుంది. ఆయన ప్రకారం సిరిధాన్యాలు, చిరుధాన్యాలు కావు. ప్రకృతి ప్రసాదించిన అద్భుత సహజ ఆహార ధాన్యాలు. వీటిని వాడుతూ ఎవరైనా కానీ 6 నెలల నుండి 2 సంవత్సరాలలో వారి వ్యాధిని నిర్మూలించుకోవచ్చు. సిరిధాన్యాలు పోషకాలను అందించటమే కాకుండా, రోగ కారకాలను శరీరంలో నుండి తొలగించి, దేహాన్ని శుద్ధిచేస్తాయి. తరతరాల సంకరం విచ్చలవిడిగా వాడుతున్న ఎరువులు, పురుగు మందులవల్ల వరి, గోధమలు తమ సహజత్వాన్ని కోల్పోయి మనకు రోగకారకులుగా మారాయి.

ఈ ధాన్యాలు మరియు చిరుధాన్యాలలోని పోషక విలువలను క్రింద పట్టికలో చూడవచ్చు. వీటి వినియోగం పెరిగి ప్రజలలో మంచి అవగాహన రావడానికి వీటి పై ఉండే చిన్న చిన్న సందేహాలకు వివరణ ఇచ్చారు.

**సిరిధాన్యాలు అంటే ఏమిటి?**

వరి బియ్యం, గోధుమలు వలె ఇవి కూడా ఆహారంగా స్వీకరించడానికి అనువైన ధాన్యం. పూర్వం అంటే సుమారు 100 సంవత్సరాల క్రితం మన పూర్వీకులు మన నేలల్లో / భూమిలో పండించి సంపూర్ణ ఆహారంగా స్వీకరించిన ధాన్యాలు ఇప్పుడు మనం చెప్పుకుంటున్న సిరిధాన్యాలు.

కాలక్రమంలో నీటి డ్యాముల నిర్మాణం, నీటి లభ్యత, వ్యవసాయ విప్లవం, అభివృద్ధి చెందుతున్న దేశాల ఆధిపత్య ప్రభావంతో మన ప్రాచీన, సంప్రదాయ పంటలైన కొర్రలు, సామలు, ఊదలు, అరికలు అండు కొర్రలు అనే పంచ రత్న చిరు (సిరి) ధాన్యాల సాగు మన ప్రాంతంలో కనుమరుగై వాటి స్థానంలో నీటి ఆధారిత పంటలయిన వరి, గోధుమలు మన భూముల్లో పండించడం ప్రారంభించి, వరి బియ్యం, గోధుమలు మన ప్రధాన ఆహారంగా తీసుకోవడం ప్రారంభించాము. ఈ ఆహారం వల్ల గ్లూకోస్ ఏక మొత్తంలో ఒకేసారి రావడం వల్ల, గ్లూకోస్ మనకు కావలసిన దానికంటే ఎక్కువగా ఉన్నది కొవ్వుగా మారి బరువు పెరగటం, తద్వారా మన శరీరంలోకి అన్ని దీర్ఘకాలిక రోగాలు,సాధారణ రోగాలు, కీళ్ల నొప్పులు, మోకాళ్ల అరుగుదల రావడం ప్రారంభించాయి.

**సిరిధాన్యాలను ఎలా వండుకోవాలి?**

ఏ సిరి ధాన్యం అయినా 8 గంటలు నాన బెట్టి వండుకోవాలి. రాత్రి నాన బెట్టి ఉదయం, ఉదయం నానబెట్టి రాత్రి వండుకోవడం ఉత్తమం.

అన్ని సిరిధాన్యాల్లో పీచు పదార్థం మనశరీరానికి అవసరమైనంత ఉంటుంది. ఫైబర్ నిష్పత్తి 65 : 8 నుండి 65 :12.5 వరకు ఉంటుంది. అంటే పిండి పదార్థం 65 ఉంటే పీచుపదార్థం కనీసం 8 శాతం ఉంటుంది.

వరి బియ్యంలో పిండి పదార్థం నిష్పత్తి 395: 0.2 అంటే పీచుపదార్థం దాదాపు శూన్యం. ఆవాల పరిమాణం కంటే కొద్దిగా పెద్ద పరిమాణంలో వుండే సిరిధాన్యాల కేంద్రం నుండి పై వరకు పొరలు పొరలుగా ఫైబర్ ఉంటుంది. భగవంతుని అద్భుత సృష్టిలో సుమారు ఏడు పొరల్లో నిక్షిప్తమైన ఈ ఫైబర్ పూర్తిగా నానడానికి 8 గంటలు పడుతుంది. అందుకే ఉదయం నానబెట్టి రాత్రి, రాత్రి నానబెట్టి ఉదయం వండుకోవాలి.

**సిరిధాన్యాలతో ఏ ఆహారం చేసుకోవచ్చు?**

సిరిధాన్యాలతో అన్నం, ఇడ్లీ, ఉప్మా, దోశ, ఊతప్పం, పెరుగన్నం, పులిహోర, మురుకులు,రొట్టెలు, గారెలు ఇలా 30 రకాల పైన వెరైటీలు వండుకోవచ్చు. వరి బియ్యంతో వండే ప్రతి వంటను సిరిధాన్యాలతో వండుకోవచ్చు.

**ఎందుకు తినాలి?**

ఆహారపు అలవాట్ల ద్వారా సంక్రమిస్తున్న అన్ని వ్యాధులను దూరం చేసుకోవడానికి పూర్తి ఆరోగ్యంగా ఏ వ్యాధి రాకుండా ఉండడానికి, ఊబకాయ సమస్య పోవడానికి సిరిధాన్యాలను సంపూర్ణ ఆహారంగా తీసుకోవాలి.

**ఎలా తినాలి?**

ఆరోగ్యంగా ఉన్న వారు సిరిధాన్యాలను రెండు రెండు రోజులు మార్చి, మార్చి తినాలి అంటే రెండు రోజులు కొర్రలు, రెండు రోజులు సామలు, రెండురోజులు ఊదలు అలా సైకిల్‌గా తీసుకోవాలి. అన్ని విడి విడిగా తినాలి. ఒకదానితో ఒకటి కలపవద్దు.



**5 రకాలు తప్పని సరిగా తినాలా?**

అన్ని తప్పనిసరిగా తినాలి. ఏవయినా అందుబాటులో లేనపుడు అందుబాటులో ఉన్న సిరిధాన్యాలను తినాలి.

**పొట్టు తీయనివే తినాలా?**

పొట్టు తీయనివి తినడం ఉత్తమం. అవి లభించనప్పుడు పొట్టు తీసిన (unpolished) సిరిధాన్యాలు ఆహారంగా తీసుకోవచ్చు.

**సిరిధాన్యాల ధరలు ఎందుకు అధికంగా ఉన్నాయి?**

సిరిధాన్యాలను పండించే వారు తక్కువగా ఉన్నారు, స్వీకరించే వారు అధికమయ్యారు, డిమాండ్‌కు సరిపడా సప్లయి లేనందుకు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు దేశ వ్యాప్తంగా సప్లయి చేయాల్సి వస్తుంది. ఇతర రాష్ట్రాలు సిరిధాన్యాలను దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నందున వాటి ధరలు అధికంగా ఉన్నాయి.

**సిరిధాన్యాల పంటలు ఎలా పండించాలి?**

సిరిధాన్యాల పంటల సాగుకు చాలా తక్కువ నీరు అవసరం. ఎకరానికి 4 కిలోల విత్తనాలు సరిపోతాయి. (నీరు పోసి నాటే విధానంలో ఒక ఎకరానికి కిలో లోపు విత్తనాలు సరిపోతాయి). కలుపు తీయాల్సిన, పురుగుల మందులు, రసాయనాలు చల్లాల్సిన అవసరం లేదు. ప్రకృతిని, భూమిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ భూగర్భ జలాలను కాపాడుతూ రైతులు అధిక లాభాలు సిరిధాన్యాల పంటసాగు ద్వారా పొందవచ్చు. తద్వారా స్థానికంగా అందుబాటులో ఉండి వినియోగదారులకు సరైన ధరలో లభిస్తాయి.

ఇన్ని విశిష్టతలున్న చిరుధాన్యాలను మనమందరం మన ప్రధాన ఆహారంగా మార్చుకొని ఆరోగ్యంగా జీవిద్దాం దీనికి సంకల్పం పట్టుదల ఉండాలి. మనస్సు శరీరాన్ని నియంత్రించాలి, శరీరం మనస్సును శాసించకుండా చూసుకోవాలి. అందరికీ మందులు అవసరం లేని సంపూర్ణారోగ్యం లభించాలని, ప్రతి వంటింట్లో సిరిధాన్యాల ఘుమఘుమలు వ్యాపించాలని ఆశిస్తూ ఆ వంటలను ఎలా తయారు చేసుకోవాలో వచ్చే సంచికలో తెలుసుకొందాం.

**కె.విద్యుల్లత**
టి.ఎస్.ఐ.ఆర్.డి

# తెలంగాణ షెడ్యూల్డ్ ప్రాంతాల భూబదలాయింపు నిషేధ నిబంధన 1959 మరియు1970 (1/70)



"ఆర్టికల్ 244 భారత రాజ్యాంగము 10వ భాగం ఒక ప్రత్యేక పరిపాలనా విధానమును కొన్ని ప్రత్యేక ప్రాంతాలకు షెడ్యూల్డ్ ప్రాంతాలు మరియు గిరిజన ప్రాంతాలుగా విశ్లేషించింది. ఆప్రాంతాలలో పరిపాలన విషయంలో స్థానిక ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారములు, సామాజిక వనరులు మొదలైన అంశాలను దృష్టిలోఉంచుకిని చేయాలి."

తెలంగాణ రాష్ట్రములో ఒకప్పటి ఆదిలాబాదు, వరంగల్, ఖమ్మం మరియు మహబూబ్‌నగర్ జిల్లాలలో గల షెడ్యూల్డ్ (ఏజెన్సీ) ప్రాంతాలలో భూముల బదిలీలను నిషేధించుటకై ప్రవేశపెట్టబడిన నిబందన తేది. 4.3.1959 నుండి అమలులోకి వచ్చినది. 1970 వచ్చిన రెగ్యులేషన్ 1/70 ద్వారా ఈచట్టము సవరించబడినది. ఈనిబంధన ప్రకారం షెడ్యూల్డ్ (ఏజెన్సీ) ప్రాంతాలలో భూముల బదిలీలను అనగా అమ్మకం, దానం,బహుమతి, భూమి మార్పిడి, తనఖా వంటి భూముల బదిలీ కార్యక్రమాలు నిషేధించ బడినవి. ఈ నిబంధన ప్రకారం కొన్ని పదాలకు వివరములు

**భూబదలాయింపు నిబంధనలు–**

1. గిరిజనలు, గిరిజనేతరులు వారికిగల భూములను గిరిజనలకు లేదా గిరిజనలు సభ్యులుగా యున్న కోపరేటివ్ సొసైటీలకు బదిలీ చేయవచ్చును గానీ, ఎట్టి పరిస్థితుల లోను గిరిజనేతరులకు, గిరిజనేతరులు సభ్యులుగా యున్న సంస్థలకు బదిలీ చేయరాదు. ఈ నిబంధనకు వ్యతిరేకము గా జరిగిన బదిలీలు చెల్లవు.
2. గిరిజనుల భూములను గిరిజనేతరులకు ఎట్టి పరిస్థితుల లోన బదిలీ చేయరాదు.

**ఏజెన్సీ ట్రాక్స్ :**

భారత రాష్ట్రపతిచే ఎప్పటికప్పుడు గుర్తించబడిన షెడ్యూల్డ్ (ఏజెన్సీ) ప్రాంతాలు, కొన్ని ప్రత్యేక ప్రాంతాలు.

**ఏజెంటు అనగా (జిల్లా కలెక్టరు) :**

రాష్ట్ర ప్రభుత్వముచే నియమించబడిన అధికారి లేదా ప్రభుత్వ ఏజెంటు అనగా జిల్లా కలెక్టరు.

**అదనపు ఏజెంటు అనగా :** ప్రాజెక్ట్ డైరెక్టరు ITDA

**ఏజెన్సీ డివిజనల్ అధికారి :** నియంత్రణ ప్రయోజనాల కొరకు నియమించబడిన వ్యక్తి (RDO)

**స్థిరాస్థి అనగా :**

చెట్లు, పొలంలోని పంట, కలప, మొదలైనవి. పెరుగుచున్న గడ్డి మాత్రము స్థిరాస్థిగా గుర్తించబడదు.

3. షెడ్యూల్డ్ (ఏజెన్సీ) ప్రాంతాలలో గల గిరిజన, గిరిజనేతరుల భూములను గిరిజనేతరులకు బదిలీచేయరాదు
4. భూముల బదిలీలను అనగా అమ్మకం, దానం,బహుమతి వంటివి గిరిజనేతరులకు బదిలీచేయరాదు.
5. భూముల తనఖా కూడా గిరిజనులకు (STs) మాత్రమే చేయాలి.
6. షెడ్యూల్డ్ (ఏజెన్సీ) ప్రాంతాలలో గల స్థిరాస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్‌లు ఏవీ గిరిజనేతర వ్యక్తులకు చేయరాదు.
7. గిరిజనులకు వ్యతిరేకంగా వేసే దావాలను షెడ్యూల్డ్ (ఏజెన్సీ) ప్రాంతాలలో గల కోర్టులలోనే వేయాలి.

గిరిజనులగాని, గిరిజనేతరులు గాని భూములను అమ్మదలచుకుంటే, కొనుగోలుకు గిరిజనలు లేదా గిరిజనలు

సభ్యులుగా యున్న కోపరేటివ్ సొసైటీలు ముందుకు రానిచో, భూమిని అమ్మదలచుకున్న వ్యక్తి ఏజెంటుకు (జిల్లా కలెక్టరు)కు గానీ, ఏజెన్సీ డివిజనల్ అధికారి (RDO) కి గాని తన భూమిని ప్రభుత్వ పరంగా సేకరించవలసినదిగా రూలు 15 ప్రకారం ఫారం జి లో దరఖాస్తు చేసుకొనవలెను. అట్టి భూములను భూగరిష్ఠ పరిమితి చట్టంలోని నిబంధనలను అనుసరించి, సబ్ రిజిస్ట్రార్ నిర్ధారించిన భూమి విలువను చెల్లించిన తరువాత ఆ భూమిని స్వాధీన పరచుకోవచ్చు. ఇటువంటి భూములను గిరిజనలకు లేదా గిరిజన సహకార సంస్థలకు విక్రయించవచ్చు లేదా భూమిలేని పేద గిరిజనలకు పట్టాపై మంజూరు చేయవచ్చు.

**భూబదలాయింపు పై చర్య (సెక్షన్ 3 (2)) ;**

1. పై నిబంధనలకు విరుద్ధముగా ఏవ్యక్తి అయినా భూమిని గిరిజనేతరునికి బదిలీ చేసినచో రూలు 7(2) ప్రకారం ఫారం ఇ లో షోకాజ్ నోటీసు నందు పహాణీ ప్రకారం భూమి వివరాలను భూమి బదిలీ పొందిన గిరిజనేతర వ్యక్తికి ఇచ్చిన తరువాత, విచారణ జరిపి, బదిలీ పొందిన గిరిజనేతర వ్యక్తిని భూమినుండి తొలగిస్తూడిక్రీఇచ్చి, భూమిని స్వాధీన పరచుకొని, భూమి బదిలీ చేసిన గిరిజనునికి లేదా అతని వారసులకు తిరిగి అప్పగించాలి.
2. బదిలీ చేసిన గిరిజనుడు లేదా అతని వారసులు భూమిని తీసుకొనుటకు అంగీకరించక పోయినా లేదా వారు ఎక్కడ ఉన్నదీ తెలియక పోయినా లేదా బదిలీచేసిన వ్యక్తి గిరిజనేతరుడైనా అట్టి భూమిని ప్రభుత్వ భూమిగా గిరిజనలకు, గిరిజన సహకార సంస్థలకు విక్రయించుట గాని, పట్టాపై మంజూరు చేయుట గాని చేయవచ్చు.

**అప్పీలు (సెక్షన్ 3(2) (3))**

భూమిని గిరిజనేతరునికి బదిలీ చేసినచో బదిలీ పొందిన గిరిజనేతర వ్యక్తిని భూమినుండి తొలగిస్తూ ఉత్తర్వులను ఏజెన్సీ డివిజనల్ అధికారి లేదా స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (ట్రైబల్ వెల్‌ఫేర్) జారీ చేసినచో ఏజెంటు (జిల్లా కలెక్టరు) వారి ఉత్తర్వులు అందిన 60 రోజులలోగా, ఏజెంటు (జిల్లా కలెక్టరు) తొలగింపు ఉత్తర్వులను ఇచ్చినచో ప్రభుత్వము వారికి 60 రోజులలోగా అప్పీలు చేసుకొనవచ్చును.

**కుదువ/ తనఖా పెట్టుట (సెక్షన్ 3(ఎ))**

ఏవ్యక్తి అయినా తన భూమిని స్వాధీన పరచకుండా గిరిజన వ్యక్తికి గాని, గిరిజన సహకార సంస్థలకు గాని, భూమితనఖా బ్యాంకు, ప్రభుత్వ ఆధీనములో పనిచేసే ఆర్థికసంస్థలయందు గాని కుదువ పెట్టవచ్చును.

**సబ్ రిజిస్ట్రార్ విధి; (సెక్షన్ 3(బి))**

1. భూమి బదిలీ పొందే వ్యక్తి లేదా సంస్థ తాను గిరిజనుడనని లేదా తమది గిరిజన సహకార సంస్థ అని సబ్‌రిజిస్ట్రార్ ఎదుట ప్రకటించు కొనుచూ ప్రమాణ పత్రము జతచేయనిదే బదిలీ కి సంబంధించిన ఎటువంటి దస్తావేజులను రిజిష్టరు చేయరాదు.

**మరికొన్ని ముఖ్యమైన అంశాలు;**

1. గిరిజనులకు వ్యతిరేకంగా వేసే దావాలను షెడ్యూల్డ్ (ఏజెన్సీ) ప్రాంతాలలో గల కోర్టులలోనే వేయాలి (సెక్షన్4)
2. గిరిజనుడు డిక్రీ బాకీ ఉన్నచో, గిరిజనుడి కుటుంబ (జీవనోపాధికి) కావలసిన భూమి కంటే ఎక్కువగా భూమి ఉంటే తప్ప భూమి జప్తు చేయడం, వేలం వేయడం చేయరాదు (సెక్షన్ 5).
3. ప్రభుత్వమువారు ఏజెంటు (జిల్లా కలెక్టరు), ఏజెన్సీ డివిజనల్ అధికారి లేదా స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (ట్రైబల్ వెల్‌ఫేర్) జారీ చేసిన ఉత్తర్వులను సవరించవలసి వస్తే అందుకు సంబంధించిన వ్యక్తుల వాదనలను విన్న తరువాత మాత్రమే సవరించాలి (సెక్షన్ 5).
4. ఈ నిబంధనలు అమలులోకి వచ్చిన తరువాత, వీటిని అతిక్రమించిన ఏ గిరిజనేతర వ్యక్తి అయినా భూమి బదిలీ పొందినా, తొలగింపు ఉత్తర్వులు ఇచ్చిన తరువాత కూడా భూమిని తన స్వాధీనములోనే ఉంచుకొన్నట్లైతే ఆవ్యక్తికి ఒక సంవత్సరము వరకు జైలు శిక్ష, గాని రూ. 2000 వరకూ జరిమానా లేదా రెండూ విధించవచ్చును (సెక్షన్ 6(ఎ)).
5. ఈ నిబంధనల ప్రకారం జరిగిన నేరాలను కాగ్నిజిబుల్ నేరములుగా పరిగణిస్తారు. అనగా వారెంటు లేకుండా అరెస్టు చేయు అధికారము పోలీసు అధికారులకు కలదు.

**ఎస్. శ్రీపద్మావతి**
**టి.ఎస్.ఐ.ఆర్.డి.**





# పాఠశాల అభివృద్ధి - దర్మాపూర్

మహబూబ్‌నగర్ మండలంలోని జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్నప్పటికీ విద్యాపరంగా అభివృద్ధికి దూరం వున్న గ్రామం ధర్మాపూర్.

ఈ గ్రామంతో పాటు సమీప గ్రామాలైన చౌదర్ పల్లి, నర్సపూర్, జమిస్తాపూర్ మరియు బొక్కలోని పల్లి గ్రామాల నుండి సుమారు 350 మంది విద్యార్థులు వీరితో పాటు సాంఘిక సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుపబడుతున్న సుమారు 250 మంది విద్యార్థులు మొత్తంగా 600 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాల Z.P.H.S ధర్మాపూర్. వీరిలో దాదాపు అందరు విద్యార్థులు చదువు యొక్క ప్రాముఖ్యత తెలియని వ్యవసాయ కూలీల పిల్లలే. ఇందులో తల్లిదండ్రి లేని అనాథ పిల్లలు కూడా ఉండటం దురదృష్టకరం. ఈ పాఠశాలకు బాలు యాదవ్, గణిత ఉపాధ్యాయుడుగా 2011 జూన్ లో చేరినారు. ఆ నాటి నుండి పాఠశాలలో పని చేసిన ప్రధానోపాధ్యాయులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ ఇతర ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ పాఠశాల అభివృద్ధికి కృషి చేసినారు.

**పాఠశాల కాదు.. శాంతినికేతన్ :**

పాఠశాలలోకి అడుగుపెడితే అదొక శాంతినికేతన్ లాగా కనిపిస్తుంది. ఎటు చూసినా పచ్చదనం. సుమారు 600 చెట్లు, రకరకాల పూల మొక్కలతో పాఠశాల ఆవరణ పచ్చదనం-పరిశుభ్రత స్వాగతం పలుకుతుంది. చదువుల తల్లి సరస్వతీదేవి, ఉపాధ్యాయులకు ఆదర్శమూర్తి అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ మరియు ప్రపంచానికి ఆధ్యాత్మిక గురువు అయిన వివేకనందుని విగ్రహాలతో స్పూర్తిదామం కనిపిస్తుంది.

విద్యతో పాటు నైతిక విలువలు కూడా కరిక్యులమ్ భాగం కల్పిస్తూ, గోడలపై ఉన్న చిత్రాలు సందేశాత్మకంగా ఉంటాయి. స్వతంత్ర సమరయోధులు, శాస్త్రవేత్తలు మరియు స్పూర్తిదాయకమైన వాక్యాలు గోడలపై కనిపిస్తాయి.

"కేవలం చదివితేనే విద్యవస్తుంది" అనడం తప్పు Learning by doing అనే సిద్ధాంతంలో ఈ పాఠశాలలోని సైన్స్ టీచర్స్ ప్రయోగాల ద్వారా విద్యాభోదన చేస్తారు.

ఇక్కడ చదివే పిల్లలు పేద కుటుంబాల నుండి వచ్చిన వారు కాబట్టి వారికి ఒకేషనల్ ఎడ్డుకేషన్ లో (Art & Craft) కూడా సమర్థవంతంగా అందిస్తున్నారు. కుట్లు, అల్లికలలో శిక్షణ ఇస్తున్నారు.

"చదువుతో పాటు ఆటలు కూడా అవసరం" ఆరోగ్య భారతదేశంను నిర్మించాలంటే భావిభారత పౌరులైన నేటి విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి. అందుకే వారికి శ్రేష్టమైన భోజనాన్ని అందిస్తూ ఆటలు, క్రీడలకు ప్రత్యేక సమయాన్ని కేటాయించినారు. ఈ పాఠశాల విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ, కోకోలలో వివిధ స్థాయిలలో ఎంపిక కాబడినారు.

ఈ పాఠశాలలో క్రమశిక్షణ మరియు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం కలదు. Child Cabinets సక్రమంగా పని చేస్తాయి. Wash Programme ని పూర్తి స్థాయిలో అమలు చేస్తూ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వేర్వేరు మరుగుదొడ్లు కలవు. వాటిని వినియోగిస్తూ పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారు.

ప్రతి తరగతి గదిలో చెత్తబుట్టలు ఉంటాయి.

విద్యార్థులు వాటిని పూర్తిగా ఉపయోగిస్తున్నారు. తడి చెత్త కోసం ప్రత్యేకంగా టబ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. తరగతి గదులు, పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంటుంది.

పాఠశాల భవనంపై పడిన వర్షపు నీరును మొక్కలకు చేరుస్తారు. వాడిన నీరును కూడా మొక్కలకు పోయేలా ఏర్పాటు చేసినారు. పాఠశాల ఆవరణంలో రెండు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసినారు. నీటి పొదుపు యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేసి, విద్యార్థులు నీటిని పొదుపుగా వాడుకునేటట్టుగా అవగాహన కల్పిస్తారు.

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంచేలా Child Cabinets ద్వారా కృషి చేస్తారు. విద్య, ఆహార, ఆరోగ్య మరియు క్రీడా మంత్రిత్వ కమిటీలు వేయబడి వాటికి మంత్రులను కూడా నియామకం చేసినారు. వీరందరిని పర్యవేక్షించడానికి ఒక ప్రధానమంత్రి ఉంటారు.

Child Cabinets సక్రమంగా పనిచేయడం వలన విద్యార్థులలో స్వీయ క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయి. విద్యార్థులు ప్రతిరోజు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ఉతికిన బట్టలు ధరిస్తూ పాఠశాలకు వస్తారు. Child Cabinets మంత్రులు Wash Programme అమలు చేయుటకు అవసరమైన సబ్బులు, ఫినాయిల్, ఆసిడ్లు మొదలైనవి ఎప్పటికప్పుడు తెప్పిస్తారు.

విద్యార్థులలో వ్యక్తిగత వికాసం పెంచడానికి కౌమార దశలో ఉన్న విద్యార్థులు పెడ దారికి వెళ్లకుండా కౌన్సిలింగ్ కార్యక్రమాలు 10వ తరగతి విద్యార్థులకు కెరీర్ మరియు గైడెన్స్ కార్యక్రయాలు తరుచుగా నిర్వహించబడతాయి.

**హరితహారం :**

పాఠశాల ఆవరణంలో సుమారు 1000 చెట్లు స్వాగతం పలుకుతాయి. పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. రకరకాల పూలమొక్కలు ఉన్నాయి. 2016 సం..లో ఈటీవీ వారి ఆధ్వర్యంలో "జనభారతి – వన హారతి" కార్యక్రమం క్రింద 400 మొక్కలు నాటినారు. 2017 మరియు 2018 సం..లో సుమారు 200 కుపైగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించినారు. పాఠశాలలో "గ్రీన్ బ్రిగేడియర్" ను Green Care Incharge శ్రీమతి లక్ష్మీదేవి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి చెట్లను సంరక్షిస్తున్నారు.

పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు గ్రామ నాయకులకు సమావేశం ఏర్పాటు చేసి చెట్ల యొక్క ప్రాధాన్యతను వివరించడం జరుగుతుంది.

"వృక్షో రక్షతి రక్షిత: చెట్లే జగతికి రక్ష" వంటి నినాదాలతో గ్రామ వీధుల గుండా ర్యాలీలు నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కలపించబడుతుంది.

రాఖీ పండుగ రోజున విద్యార్థులచే మొక్కలకు రాఖీలు కట్టించి "వృక్షాబంధన్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

**బాల సభల నిర్వహణ**

పాఠశాలలో 3, 4వ శనివారాలలో బాల సభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని వ్యక్తిత్వ వికాసాన్ని, నాయకత్వ లక్షణాలను





పెంపొందించుకుంటున్నారు. ఇందులో విద్యార్థులు స్వీయ కవితలు, రచనలు, డ్రాయింగ్ క్రాఫ్ట్, జోక్స్, పాటలు మొదలైనవి ప్రదర్శిస్తారు.

ఇందులో భాగంగా తెలుగు దినోత్సవాలను, హిందీ దివస్, ఇంగ్లీష్ టెస్ట్, గణిత దినోత్సవం, సైన్స్ డే, మొదలగు వాటిని విద్యార్థులే నిర్వహిస్తారు. సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుల సహకారంతో Mock polling, Make parliament లను విద్యార్థులే నిర్వహిస్తారు. సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో Mini Science Fair ను ప్రతి యేటా నిర్వహిస్తున్నారు.

**ప్రభుత్వ పాఠశాల.. కార్పోరేటు స్థాయి**

Z.P.H.S ధర్మాపూర్ ప్రభుత్వ పాఠశాలనే అయినప్పటికి కార్పోరేటు పాఠశాల స్థాయిలో నిర్వహించబడుతుంది. డిజిటల్



క్లాసులు ప్రతి రోజు జరుగుతాయి. దీని కోసం ప్రత్యేక టైమ్ టేబుల్ ఉంటుంది. విశాలమైన తరగతి గదులు, గోడలపై విద్యార్థులను ఆకర్షించే విధంగా చిత్రాలు ఈ పాఠశాల ప్రత్యేకత.

R.C.Plant ద్వారా విద్యార్థులకు పరిశుభ్రమైన మంచి నీరు, చేతులు కడుకునే దగ్గర, టాయిలెట్లలో విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి సబ్బులు అందుబాటులో ఉంటాయి. రోజుకు రెండు సార్లు టాయిలెట్స్ను ఫినాయిల్, ఆసిడ్లతో శుభ్రపరుస్తారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, Crash Programme నిర్వహించబడుతాయి. ప్రతి ఉపాధ్యాయునికి కొంతమంది విద్యార్థులను దత్తత ఇచ్చి, వారి కొరకు ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉదయం 9.00గంటలకు ఫోన్ చేసి విద్యార్థులను మేల్కొలుపుతారు.

కేవలం ఉపాధ్యాయులు, విద్యార్థులు మాత్రమే ఉంటే పాఠశాల పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందదు అనేది బాలు యాదవ్ గారి అభిప్రాయం. సమాజ భాగస్వామ్యంలోనే పాఠశాల అభివృద్ధి చెందుతుంది అనేది ఆయన నమ్మకం. అందుకే ఆయన గ్రామంలోని యువతను, గ్రామపెద్దలను, ప్రజా ప్రతినిధులను కలిసి పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవలసిందిగా కోరినారు.

"వంతుకు నూరు – సాలెకు జోరు' కార్యక్రమం క్రింద సుమారు 1,00,000/- లను "బడి నిధి" లో జమ చేసినారు.

గ్రామ పెద్దల సహకారం చేత "Sound System" 20,000/ లచే సమకూర్చినారు.

గ్రామ పెద్దలు జయప్రకాశ్ నారాయణ్ ఇంజనీరింగ్

కళాశాల డైరెక్టర్ శ్రీ అశోక్ గారి సహకారంతో 50 dual desk benches ను ఏర్పాటు చేయడం జరిగింది.

గ్రామ సర్పంచ్ సహకారంతో స్టేజ్ పైన రూ.20,000/– లతో షెడ్ నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగింది.

గ్రామ పెద్దలు యాదయ్య గారి సహకారంతో వాటర్ పైప్ లైన్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి లక్ష్మీదేవి గారి సహకారంతో రూ.5000/- లచే బడి తోటకు సికంర్లను ఏర్పాటు చేయడం జరిగింది.



**అవార్డులు :**

2017 సం.. సైన్స్ ఫేర్ నందు జిల్లా స్థాయిలో మొదటి స్థానం.

2018 సం.. సౌత్ ఇండియా లెవెల్ సైన్స్ ఫేర్లో రెండవ స్థానం.

వాలీబాల్ మరియు కబడ్డీ, కోకో లలో మండల, జిల్లాస్థాయిలో ఎంపిక, Drawing & Essay Writing నందు మండల మరియు జిల్లా స్థాయిలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలు.

పాఠశాల ఉపాధ్యాయుడు Shamshuddin కు, 2016 సం..లో జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.

Incharge H.M. బాలు యాదవ్ గారికి 2017 జనవరి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా అవార్డు.

SVP లో రెండు జిల్లాస్థాయి అవార్డ్ మరియు గ్రీన్ స్కూల్ ఎంపిక.

బాలు యాదవ్ గారికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపిక కావడం జరిగింది.

Tutors, Pride సంస్థ ద్వారా జాతీయ స్థాయి Ideal Teaching Award కీ బాలు యాదవ్ గారు ఎంపిక కావడం జరిగింది.

**పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు :**

పాఠశాలలోని విద్యార్థులకు కేవలం విద్యనే కాకుండా సర్వతోముఖాభివృద్ధికి గాను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించినారు.

హరితహారం కార్యక్రమం

జులై 11న జనభా దినోత్సవం..

జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం.

ఓజోన్ డే.

మార్చి 22న నీటి పొదుపు దినోత్సవం.

వ్యవహారిక భాషా దినోత్సవం.

నవంబర్ 14న బాలల దినోత్సవం.

సెప్టెంబర్ 5 ఉపాధ్యాయదినోత్సవం.

మహిళ దినోత్సవం.

జాతీయ అక్షరాస్యతదినోత్సవం

ఓటర్ దినోత్సవం

హిందీ దినోత్సవం

సైన్స్ దినోత్సవం మరియు బతుకమ్మ ఇంకా ప్రత్యేకత కల్గిన దినోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది.

**జ్యోతి**
విన్స్ కో–ఆర్డినేటర్
మహబూబ్‌నగర్







# వ్యవసాయ విస్తరణకు మాస్ మీడియా

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ ఆధారిత మీడియం (టి.వి. రేడియో). ప్రింట్ మీడియా వంటి మాస్ మీడియా చానల్లను ఉపయోగించుకుని తెలంగాణ మరియు ఇతర రాష్ట్ర రైతాంగానికి అధునిక వ్యవసాయ సాంకేతికను అందిస్తుంది. విస్తరణ కేంద్రాలైన వ్యవసాయ సమాచార మరియు సాంకేతిక కేంద్రం, ఎలక్ట్రానిక్ వింగ్ ఏరువాక కేంద్రాలు మరియు కృషి విజ్ఞాన కేంద్రాలకు చెందిన శాస్త్రవేత్తలు సాగులోని సమస్యలు, సాంకేతిక సిఫార్సులు, విజయగాథలు వంటి సమాచారాన్ని మాస్ మీడియాకు చేరవేస్తారు. ఈ సమాచారం సకాలంలో మరియు స్థాన నిర్థిష్టం వ్యవసాయ విస్తరణకు మాస్ మీడియా ఉంటుంది.

**ఎలక్ట్రానిక్ ఆధారిత మీడియా :-**

**ఎ) టి.వి.**

| క్ర.స. | టి.వి చానల్ | కార్యక్రమం | ప్రసారమయ్యే సమాచారం |
|---|---|---|---|
| 1. | యాదగిరి | రైతు నేస్తం | 5.30-6.30 (సాయంత్రం) |
| 2. | ఈ.టి.వి | అన్నదాత | 6.30-7.00 (ఉదయం) |
| 3. | ఈ.టి.వి-2 | జై కిసాన్ | 6.30-7.00 (సాయంత్రం) |
| 4. | టి-న్యూస్ | చేను చెల్క | 6.30-7.00 (సాయంత్రం) |
| 5. | టి.వి-5 | అన్నపూర్ణ | 5.30-6.00 (సాయంత్రం) |
| 6. | మహాటివి | రైతన్న | 5.30-6.00 (సాయంత్రం) |
| 7. | 99టి.వి | ఏరువాక | 6.00-6.30 (సాయంత్రం) |
| 8. | హెచ్.ఎం.టివి | నేలతల్లి | 5.30-6.00 (సాయంత్రం) |
| 9. | సాక్షి | రైతన్న రాజ్యం | 6.30-7.00 (ఉదయం) |
| 10. | సి.వి.ఆర్.న్యూస్ | రైతే రాజు | 6.30-7.00 (ఉదయం) |
| 11. | సి.వి.ఆర్. హెల్త్ | రైతే రాజు | 6.30-7.00 (సాయంత్రం) |
| 12. | జెమిని న్యూస్ | వ్యవసాయం | 6.00-6.30 (సాయంత్రం) |
| 13. | 6-టివి | సాగుబడి | 6.30-7.00 (సాయంత్రం) |
| 14. | ఎక్స్‌ప్రెస్ టివి | పాడిపంటలు | 5.30-6.00 (సాయంత్రం) |
| 15. | ఎన్-స్టూడియో | కర్షక రత్న | 5.30-6.00 (సాయంత్రం) |
| 16. | 10.టి.వి. | మట్టి మనిషి | 6.30 -7.00 (ఉదయం) |
| 17. | జైకిసాన్.టివి | జైకిసాన్ | 24×7 |
| 18. | టి-సాట్ | వ్యవసాయ కార్యక్రమం | 4.00-5.00 (ఉదయం) |
| 19. | ఎ.పి 24×7 | రైతుబంధు | |

**పంట సి.డిలు :-**

ఎలక్ట్రానిక్ వింగ్ విభాగము వివిధ పంటలైన వరి, పత్తి, ఆముదాలు, పల్లి, మామిడి, పప్పు పంటలను సి.డి.ల రూపంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ అందిస్తుంది.

**పంట సదస్సులు :-**

తెలంగాణలోని మూడు జోన్లలో పంట సదస్సులను నిర్వహిస్తున్నారు. శాస్త్రవేత్తలు వారి జోన్లలో పంటలు ఆవశ్యకతను రైతులకు, విస్తరణ అధికారులను తెలియజేయాలి. రైతుల ప్రశ్నలకు సమాధానాలు అందిస్తారు. చర్చించిన అంశాలను దూరదర్శన్ ద్వారా రైతాంగానికి లాభం

చేకూరాలంటే ఉద్దేశ్యలతో 2 గంటల కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నారు.

**బి. రేడియో :-**

ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వ్యవసాయ సమాచారాన్ని ఆకాశవాణి హైదరాబాద్‌కు పంపుతుంది. ఆకాశవాణి ద్వారా సాయంత్రం 6.50 నుడి 7.00 వరకు వ్యవసాయ సమాచారం పదినిమిషాలపాటు ప్రసారం అవుతుంది.

**రేడియో కార్యక్రమాలు :-**

| | | |
|---|---|---|
| 1. | పొలం పనులు | 6.30-6.45 (ఉదయం) |
| 2. | పాడి పంటలు | 1.20-1.30 (మద్యాహ్నం) వ్యవసాయంమరియు పశుసంపద |
| 3. | గ్రామ సేవలు | 6.40-6.50 (సామంత్రం ప్రతి ఆదివారం) |
| 4. | వ్యవసాయ సూచనలు | 6.50 నుండి 7.00 (సాయంత్రం) |
| 5. | ఇల్లు-వాకిలి | 7.15- 7.45 (రాత్రి) |
| 6. | వ్యవసాయం పాఠశాల | 7.15-7.45(సోమవారం సాయంత్రం) |
| 7. | చేను కబుర్లు | 1.30-2.00 (బుధవారం సాయంత్రం) |
| 8. | ఫోన్ కాల్ ఇన్ లైవ్ కార్యక్రమం | 7.15-7.45 (గురువారం సాయంత్రం) |

**సి. ప్రింట్ మీడియా :-**

వ్యవసాయ పంచాగం, వ్యవసాయ మాసపత్రిక, బుల్లెటిన్‌లు వ్యవసాయ సమాచార మరియు సాంకేతిక కేంద్రం నుండి ప్రచురణ అవుతున్నాయి. వివిధ ప్రతికా ప్రకటణలు పాపులర్ ఆర్టికల్స్ విశ్వ విద్యాలయం నుండి ఆవిష్కరించ బడుతున్నాయి. వివిధ వార్తాపత్రికలకు వ్యవసాయ సూచనలు సాగులోని మెలుకువల గురించి శాస్త్రవేత్తలు ఆర్టికల్స్ రాస్తారు.

**డి.కిసాన్ కాల్ సెంటర్స్ :-**

రైతులతో ఫోన్‌లో మాట్లాడి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు తెలిపే సదుపాయం ఇందులో వుంది రైతులు టోల్‌ఫ్రీ నంబర్ 1800-180-1551కు డయల్ చేసి తమ సమస్యలను నివృత్తి చేసుకోవచ్చు.

**ఇ. ఎక్స్‌పర్ట్ నోడల్ కేంద్రాలు :-**

భారత రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, హైదరాబాద్ వ్యవసాయ సాంకేతిక సమాచారం కేంద్రంను ఎక్స్‌పర్ట్ నోడల్ సెంటర్‌గా ఉపయోగించుకొని వ్యవసాయ సాంకేతికతను అందిస్తుంది.

విశ్వవిద్యాలయంలోని పరిశోధన కేంద్రాలు, బుల్లెటిన్లను, లీఫ్‌లెట్ ప్లాంట్‌లను కొన్ని సందర్భాలలో కిసాన్ మేళా, క్షేత్ర దినోత్సవంలో ప్రచురిస్తారు.

**పి.సాధ్వి** (విస్తరణ శాస్త్రవేత్త)
**డా॥ ఆర్ ఉమారెడ్డి** (సహ పరిశోధన సంచలకులు)
**ఎన్. నవత** (సేద్య విభాగ శాస్త్రవేత్త)
**బి.మాధవి** (సేద్య విభాగ శాస్త్రవేత్త)









# గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

## పట్టణాలకు వలసలు వెళ్ళిన ప్రజలంతా పల్లెలకు తరలివచ్చేలా కొత్త చట్టం

తెలంగాణలో గ్రామ స్వరాజ్యం పరిడవిల్లాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తుంది. అందుకు అనుగుణంగా పక్కా ప్రణాళికలు రూపొందించింది. విధి విధానాలు సిద్ధం చేసింది. ఇటీవలి కాలంలోనే అన్ని గ్రామాల్లో కొత్త పాలక వర్గాలు ఏర్పడ్డాయి. అందులో సగం గ్రామ పంచాయతీల పాలన మహిళల చేతుల్లోకి వెళ్లింది. ప్రతి మహిళా సర్పంచ్ తన ఇంటిని చక్కదిద్దుకున్నట్టుగా గ్రామాలను చక్కదిద్దగలిగితే దేశానికే ఆదర్శంగా మన పల్లెలు నిలుస్తాయి. మరో సగం పంచాయతీల్లో 50 శాతానికి పైగా గ్రామాల్లో విద్యావంతులైన యువకులు సర్పంచులుగా గెలిచారు. కొత్తగా ఎన్నికైన వారిలో గ్రామాలను బాగు చేయాలనే తపన కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. పల్లె పిలుస్తుందనే స్ఫూర్తితో రంగంలోకి దిగిన వారు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించు కుంటున్నారు. స్థానిక సమస్యలను గుర్తించడం, వాటిని అధిగమించడం పై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అలాంటి వారికి ప్రభుత్వం తోడ్పాటును అందిస్తే పట్టణ వాసులు కూడా పల్లె బాట పట్టడం ఖాయమనిపిస్తుంది. పల్లెల్లో మౌలిక సదుపాయాలు, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి కల్పన, విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు తదితర కనీస అవసరాలు మెరుగుపడిన పక్షంలో పల్లెల్లో జన జీవనం పెరగడం ఖాయమంటున్నారు. దేశాభివృద్ధిలో పల్లెలే పట్టుకొమ్మలని నమ్ముతున్న ప్రజాస్వామిక వాదులు ఈ దిశగా ఆలోచనలు చేసి ముందుకు సాగుతున్నారు. వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటు కోరుతున్నారు. ప్రభుత్వాలు గ్రామాల కోసం ప్రకటించే నిధులు సక్రమంగా పంచాయతీలకు చేర్చడం, నిర్దిష్ట కార్యాచరణ అమలుకు వాటిని ఖర్చు చేయడం ద్వారానే తెలంగాణ ప్రభుత్వం కోరుకున్న గ్రామ స్వరాజ్యం సాధ్యమంటున్నారు. 2013 ఎన్నికల నాటికి తెలంగాణలో గ్రామ పంచాయతీల సంఖ్య 8778. ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయంతో వాటి సంఖ్య 12,751కు పెరిగింది. ఒకొక్క గ్రామ పంచాయతీకి ఆర్థిక సంఘం నిధులు రూ. 6 లక్షలకు తక్కువ కాకుండా నేరుగా వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం అమలు జరుపుతున్న వివిధ అభివృద్ధి పథకాల ద్వారా కూడా ఇంతకు మించిన నిదులు పొందే వెసులుబాటు కలగబోతుంది. ప్రభుత్వం రాబోవు కాలంలో గ్రామాల అభివృద్ధికి రూ. 50 వేల కోట్ల వరకు ఖర్చు చేయాలనుకుంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే మొత్తం నిధులు లక్ష కోట్లకు మించే అవకాశం ఉంది. ఇక గ్రామాల్లో అభివృద్ధి చేయాలనుకునే వారికి నిధుల కొరత ఉండబోదని అదికారులు అంటున్నారు. అభివృద్ధి చేయాలనే తపన, చేసి చూపించాలనే ఆకాంక్షతో పని చేసే పంచాయతీలకు నిధుల కొరత ఉండబోదంటున్నారు. పల్లెలు ప్రగతి సాధించేందుకు సర్కారు పది సూత్రాలు పక్కాగా అమలు చేయబోతుంది. దీంతో గ్రామ స్వరాజ్యానికి బాటలు పడనున్నాయి. పల్లెల్లో కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు నూతన చట్టం ప్రకారం పాలన సాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. అధికారాలు, విధులు, నిధుల వినియోగం పకడ్బందీగా జరిగేలా చట్టంలో రాష్ట్ర ప్రభుత్వం పొందుపర్చింది. గ్రామసభ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే వేటు పడనున్నది. అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శికి కీలకమైన 30 రకాల విధుల్ని అప్పగించింది. పల్లెలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటుగా అభివృద్ధిలో ముందు భాగంలో నిలిపేందుకు సర్పంచ్‌తో పాటుగా పంచాయతీ కార్యదర్శికి పది సూత్రాలను తాజాగా అందించింది. గత ఏడాది తీసుకువచ్చిన పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారమే రిజర్వేషన్లతో ఎన్నికలు పూర్తి చేసింది. ఇప్పుడు గెలిచిన పాలకవర్గం ఇప్పుడీ చట్టాన్నే అమలు చేయాల్సి ఉన్నది. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణకు వచ్చే ఏ అధికారి అయినా పల్లె పాలకవర్గంతో మమేకం కావాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పంచాయతీ రాజ్ చట్టానికి రూపకల్పన చేసి స్థానిక సంస్థలకు విశేష అధికారాలను ఇవ్వడంపై సర్వత్రా ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. పంచాయతీల్లో సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులు కొత్త పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం పని చేయాల్సి ఉంటుంది. అధికారాలు,

విధులు, నిధుల వినియోగానికి సంబంధించిన చెక్‌పవర్, పంచాయతీల్లో గ్రామ సభల నిర్వహణ, సామాజిక బాధ్యతగా చేయాల్సిన పనులు ఇలా అనేక విషయాలను పంచాయతీరాజ్ చట్టంలో పొందుపరిచారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడంలో పంచాయతీ ప్రధాన పాత్ర పోషిస్తున్నది. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నది. నూతన పంచాయతీ రాజ్ చట్టంలో సర్పంచ్‌కి విధులతో పాటు గతంలో లేని విధంగా తప్పనిసరిగా పాటించాల్సిన విధులున్నాయి. ప్రధానంగా సర్పంచ్, ఉప సర్పంచ్‌కి చెక్ పవర్ కల్పించారు. ఇదిలావుండగా గ్రామ సభలను సరిగ్గా నిర్వహించకపోతే సర్పంచ్‌ని పదవీ నుంచి తొలిగించేలా చట్టంలో నిబంధనలు పొందుపర్చారు. రెండు నెలలకోసారి గ్రామ సభలు నిర్వహించాల్సి ఉంటుంది. ఏడాదికి ఆరు గ్రామ సభలు, చివరి రెండు సభలు కేవలం మహిళలు, వృద్ధులతోనే నిర్వహించాలి. గ్రామ సభల విషయంలో మరిన్ని నిర్వహణ పరమైన నిబంధనలను చట్టంలో పేర్కొన్నారు. కొత్త చట్టంతో గ్రామాల్లో అభివృద్ధి సాధించడంతో ప్రభుత్వం ఆశించిన సత్ఫలితాలను అందుకునే అవకాశం ఉంది. గ్రామాల అభివృద్ధికి తీసుకున్న ఈ నూతన చర్యలు పల్లెల్లో కొత్త మార్పుకు సంకేతంగా నిలుస్తున్నాయి. గ్రామాల్లో ప్రజలు ఐకమత్యంగా ఉండటం వల్ల సగం అభివృద్ధిని సాధించినట్లవుతుంది. నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం విధులు, బాధ్యతలపై పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవడంతో గ్రామాల అభివృద్ధికి మార్గం సుగమ మవుతున్నది. జిల్లాలో 220 మంది పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. ఇంతకాలం పట్టణాలకు వలస వెళ్లిన ప్రజలంతా మళ్లీ పల్లెలకు తరలివచ్చేలా కొత్త పంచాయతీరాజ్ చట్టం తెలియజేస్తున్నది.

**పాలకవర్గానికి పది సూత్రాలు...**

- ప్రతి నెలా వీధి దీపాల పరిశీలన చేయాలి.
- నెలలో ఎన్ని కొత్త లైట్లు అమర్చారో నోటీస్ బోర్డుపై వివరాల నమోదు చేయాలి.
- ప్రతి నెలా పింఛన్లు ఎవరికి రావాలో, ఇప్పటి వరకు ఎన్ని పింఛన్లు ఇస్తున్నారో ప్రదర్శించాలి.
- నీరు, ఇంటి పన్నులు పెండింగ్, వసూళ్ల వివరాలను నోటీస్ బోర్డులపై సూచించాలి.
- పండుగల ఖర్చులు, నిధులు ఎంత వచ్చాయి, ఎంత ఖర్చు చేశారో నోటీస్ బోర్డుపై ఉంచాలి.
- నెలలో ఒక వారంలో మరుగుదొడ్ల వాడకం, చెత్తకుండీల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు.
- గ్రామసభ నిర్వహించడంతో పాటుగా ప్రజల సమక్షంలో గ్రామంలోని అవసరాలను గుర్తించాలి.
- ప్రతి ఇంటి ఆవరణలో కనీసం నాలుగు మొక్కలు నాటించాలి.
- రేషన్ దుకాణాలకు ఎంత బియ్యం వస్తున్నాయి, ఎంత పంపిణీ అవుతున్నాయో తెలుసుకోవాలి.
- మరుగుదొడ్డి లేకుంటే కొత్తది కట్టించేలా చర్యలు తీసుకోవాలి.

**పంచాయతీ కార్యదర్శుల విధులు...**

- ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్ర స్థాయిలో సక్రమంగా వినియోగించాలి.
- పన్నుల వసూళ్లలో లక్ష్యం మేరకు పనిచేయాలి.
- భవన నిర్మాణాలకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన అనంతరం 24 గంటల్లో అనుమతులు ఇవ్వాలి.
- పారిశుధ్య పర్యవేక్షణ ప్రతినిత్యం జరపాలి. సిబ్బంది పనితీరును గమనించాలి. చెత్త తరలింపు లాంటి వాటిపై తగిన చర్యలు తీసుకోవాలి.
- తాగునీటి సమస్యపై అధికారులకు తెలియజేస్తూ, పరిష్కార బాధ్యతను తీసుకోవాలి.
- గ్రామ పరిధిలోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణను తొలిగించాలి.
- సర్పంచులతో కలసి పనులు పర్యవేక్షించాలి. ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలి.
- గ్రామ పంచాయతీ సమావేశం నిర్వహించాల్సిన తేదీని సర్పంచుకు తెలియజేయడం, సర్పంచ్ ఆమోదంతో సమావేశానికి ఏర్పాట్లు చేయడం. తీర్మానాలను ఈవోపీ ఆర్డీకి పంపడం.
- గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడం, వచ్చే ఏడాదిలో చేపట్టే పనులను కూడా ప్రతిపాదించడం.

**శంకర్ పంతంగి**



# వర్మికంపోస్ట్ తయారీ - వినియోగం

**వర్మికంపోస్ట్ తయారీ-వినియోగం**

అధిక దిగుబడులను ఆశించి రైతులు విచక్షణారహితంగా వాడే రసాయన ఎరువుల వలన మన భూమిలో ఉన్న ప్రయోజనకరమైన సూక్ష్మజీవులు నశింపబడి మన పంట పొలాలు నిర్జీవంగా మారుతున్నాయి. దీనితో పాటు సేంద్రీయ పదార్థాల కొరత కూడ ఏర్పడుతున్నది. దీని వలన మొక్కలు సరిగ్గా ఎదగక, ఆశించిన పంట దిగుబడి రావడం లేదు. ఆరోగ్యమైన పంటకు సారవంతమైన నేలలు కావాలి. భూసారాన్ని పెంచేందుకు, కాలుష్య నివారణకు సేంద్రీయ ఎరువుల అవసరం ఎంతైనా ఉంది. ఈ సేంద్రీయ ఎరువులలో వర్మికంపోస్ట్ ముఖ్యమైనది.

వానపాములు రైతు నేస్తాలుగా ఎప్పుడో గుర్తించబడినవి. అయితే ఈ వానపాములు సేంద్రీయ ఎరువులు ఎక్కువగా ఉన్న నేలల్లో బొరియలు చేస్తూ నేలను గుల్ల పరుస్తాయి. వీటికి సేంద్రీయ పదార్థాంతో మిలితమయిన మట్టి ఆహారం. అంటే సుమారు 70 శాతం మట్టిని మరియు 30 శాతం సేంద్రీయ పదార్థాలను ఆహారంగా తీసుకుంటాయి. కానీ 70-90 శాతం వ్యర్థ పదార్థాలను 10-30 శాతం మట్టిని తినే వానపాములను ఉపయోగించి వ్యర్థ పదార్థాలను సేంద్రీయ పదార్థాలుగా మార్చవచ్చును. వీటినే వివిధ రకాల సేంద్రీయ వ్యర్థ పదార్థాలలో వదిలినప్పుడు ఇవి ఆ వ్యర్థాలను ఆహారంగా తీసుకొని విసర్జన కానిస్తాయి. ఈ విసర్జన పదార్థాన్నే వర్మికంపోస్ట్ అంటారు.

**వర్మికంపోస్ట్ అనువైన వానపాముల రకాలు :-**

వానపాములను వాటి ఆహారపు అలవాట్లు, జీవన విధానాన్ని బట్టి రెండు రకాలుగా విభజించారు. అవి.

1. భూమి పైపొరల్లో నివసించే వానపాములు (సర్ఫేస్ డ్వెల్లర్స్)
2. భూమి లోపలి పొరల్లో నివసించే వానపాములు (డీప్ బర్రోయర్స్)

**1. భూమి పైపొరల్లో నివసించే వానపాములు(సర్ఫేస్ డ్వెల్లర్స్)**

ఈ రకపు వానపాములు భూమి పైపొరల్లో నివసిస్తూ 90 శాతం వ్యవసాయ వ్యర్థాలను, 10 శాతం మట్టిని ఆహారంగా తీసుకొని చాలా త్వరగా వ్యర్థపదార్థాలను కంపోస్ట్‌గా మారుస్తాయి.

ఉదా :- ఐసినియా, ఫాయిటెడా,యుడ్రిల్లస్ యూజిని వానపాములను శాస్త్రీయ పద్ధతిలో ఎరువుల తయారీకి ఉపయోగిస్తున్నారు.

- వీటి జీవితకాలం 28 నెలలు
- వీటి ప్రత్యుత్పత్తి సామర్థ్యం చాలా ఎక్కువ
- ఒక వానపాము ఏడాదికి 200 నుండి 250 వరకు కుటుంబాన్ని అనుకూల పరిస్థితుల్లో వృద్ధి చేసుకోగలదు.
- ఇవి భూమి పైపొరల్లో ఉంటాయి. కనుక వీటిని వర్షం, సూర్యకాంతి నుంచి కాపాడుటకు రక్షణగా ఏదైన షెడ్‌కానీ పాకను కాని ఏర్పాటు చేయాలి.
- ఇవి $20-25^{0}$ సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద చురుకుగా పని చేసి ఎక్కువగా ఫలితాలను నిస్తాయి.

**2. భూమి లోపలి పొరల్లో నివసించే వానపాములు (డీప్ బర్రోయర్స్)**

- ఇవి 90 శాతం మట్టిని, 10శాతం వ్యవసాయ వ్యర్థ పదార్థాలను ఆహారంగా తీసుకుంటాయి.

- ఇవి భూమి నుంచి 3 కిలో మీటర్ల వరకు తొలుచుకుంటూ వెళ్ళి సేంద్రీయ పదార్థాలను తయారు చేస్తాయి.
- వీటి జీవిత కాలం 15 సంవత్సరాలు.
- వీటిని షెడ్‌లలో పెంచి పొలంలో ప్రవేశపెట్టడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు.

**వర్మికంపోస్ట్ తయారీకి అవసరమైన వస్తువులు :-**

**1. షెడ్ నిర్మాణం :-**

ఈ రకం వానపాములు భూమి పైపొరల్లో నివసించేవి వానపాములు కాబట్టి వీటిని ప్రకృతిలో ఎండ, వర్షాల నుంచి కాపాడేందుకు సేంద్రీయ పదార్థాల లభ్యతను బట్టి షెడ్‌ను ఏర్పర్చుకోవాలి.

**2. సేంద్రీయ శేష వ్యర్థ పదార్థాలు:-**

పంట పొలాల్లో లభించే వ్యర్థపద్ధాలైన చెత్త, కలుపు మొక్కలు పండ్ల తొక్కలు వర్మికంపోస్ట్ తయారీకి బాగా ఉపయోగపడతాయి ఒక టన్ను వర్మికంపోస్ట్ తమారీకి 2 టన్నుల వ్యర్థ పదార్థాలు అవసరం

**3. వానపాములు :-**

చదరపు మీటరుకు 1000 చొప్పున ఒక టన్ను వర్మికంపోస్ట్ తయారు చేయడానికి సుమారు 3000 వానపాములు అవసరం అవుతాయి.

**4. నీరు, పేడ :-**

నీరు, పేడ కూడా తగు మోతాదులో అవసరమవుతాయి.

**వర్మికంపోస్ట్ తయారు చేసే విధానం :-**

**షెడ్ నిర్మాణం :-**

తూర్పు-పడమర దిశలో ఉండే విధంగా ఏటవాలుగా నిర్మించాలి.

**బెడ్ తయారీ :-**

- 5మీ॥ పొడవు, 1మీ వెడెల్పు, 3 అడుగుల ఎత్తు ఉండే విధంగా నాపరాయితో నేలపై బెడ్‌ను ఏర్పర్చుకోవాలి.
- బెడ్ అడుగు బాగాన్ని మూడు అంగుళాల మందంతో గడ్డి లేదా ఇసుక లేదా మట్టి నింపి తగినంత నీటితో తడిపి గట్టి పరచాలి.

**బెడ్ నింపే పద్ధతి :-**

**మొదటి పొర :** 2,3 అంగుళాల వరకు వ్యర్థపదార్థాలు నింపి, వాటిపైన పేడ నీటిని చిలకరించాలి.

**రెండవ పొర** : పశువుల ఎరువు, వ్యవసాయ వ్యర్థాలు కలిపి చిలికిన పదార్థానికి 6 అంగుళాల మందంతో బెడ్ అంతటా సమానంగా తగినంత నీటితో తడిపి ఉంచాలి. అందువలన నెమ్మదిగా కుళ్ళి మెత్తగా తయరవుతుంది. ఇలా 20-25 రోజులు నీటితో తడపాలి. ఆ తరువాత వానపాములను ప్రవేశపెట్టాలి.

వానపాములను వదిలిన తరువాత 50-60 వరకు ప్రతి రోజూ శీతాకాలంలో వేసవిలో రెండు సార్లు బెడ్‌ను నీటినితో తడపాలి. వేడి నుండి వానపాములను కాపాడేందుకు షెడ్ చుట్టు ప్రక్కల తడిపిన గోనె సంచీలను వ్రేలాడదీయాలి.

**వర్మికంపోస్ట్ తయారయినది తెలుసుకోవడం ఎలా ?**

- వర్మికంపోస్ట్ గోధుమ నుండి నల్ల రంగుకు మారుతుంది.
- వర్మికంపోస్ట్ వాసన రాదు.
- గుళికలుగా ఉండి తేలికగా ఉంటుంది.

రంగు మారిన వర్మికంపోస్ట్‌ను గమనించిన వెంటనే బెడ్డు తడపడం ఆపెయ్యాలి. నాలుగు రోజుల తరువాత బెడ్‌లో గల పదార్థాలను కుప్పగా చేసి ఉంచాలి. ఇందువలన వానపాములు బంతిలా చుట్టుకొని కుప్పలోని అడుగు బాగానికి చేరుకుంటాయి.

మెల్లగా పైన వున్న కర్మికంపోస్ట్‌ను జల్లెడ లేదా జల్లించే మిషను ద్వారా జల్లించి, ఆరబెట్టి సంచులలో నింపేయాలి.









**వర్మికంపోస్ట్‌లో పోషకాల యాజమాన్యం :-**

మన పరిసరాలలో మరియు పంట పొలాల్లో లభించే వ్యర్థ పదార్థాలను కుళ్ళింపచేసి వానపాములను ఆహారంగా వేసి తద్వారా వచ్చిన వర్మికంపోస్ట్ ఎరువులో ఈ క్రింది విధంగా పోషక విలువలు ఉన్నట్లు పరిశోధనలో గుర్తించారు.

నత్రజని - 1.6%,

భాస్వరం - 0.7%

పొటాషియం - 0.8%

కాల్సియం - 0.5%

మెగ్నీషియం - 0.2%

ఇనుము - 175.00 పిపిఎం

మాంగనీస్ - 96.5 పిపిఎం

జింక్ - 24.5 పిపిఎం

కాపర్ - 5.0 పిపిఎం

**వర్మికంపోస్ట్ వాడే విధానం మరియు మోతాదు :-**

పండ్లు, కూరగాయలు పూల తోటలలో కంపోస్ట్‌ను మొక్క మోతాదులో వేసి దానిపై మట్టితో కప్పి పలుచగా నీళ్ళు చల్లాలి.

**పంటలు :** 3-4 టన్నులు/ హె. వేయాలి.

**పండ్ల తోటలు :** ప్రతి చెట్టుకు 5-10 కిలోలు వేయాలి.

**పూల తోటలు :** ఎకరానికి 200-300 కిలోలు, గేలాబి మొక్క ఒక్కటికి 200-300 గ్రాములు వేయాలి.

**కూరగాయలు :** 1-1.5 టన్నులు ఎకరానికి, మొక్క ఒక్కటికి 200-300 గ్రాములు వేయాలి.

**వర్మికంపోస్ట్ వినియోగించడం వల్ల కలిగే లాభాలు :-**

వర్మికంపోస్ట్‌ను పంటలపై వినియోగించినప్పుడు దానిలో వుండే మిత్ర సూక్ష్మజీవులు భూమిలో అభివృద్ధి చెంది అక్కడ వాటి సంఖ్యను పెంచుకుంటూ నిర్జీవ భూముల నుంచి జీవ సహిత భూములుగా మార్పు చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయి.

వర్మికంపోస్ట్‌లో మొక్కకు అవసరమయ్యే అన్ని రకాల స్థూల, సూక్ష్మ పోషక పదార్థాలు పుష్కలంగా అందటం వల్ల వర్మికంపోస్ట్ వాడి సాగు చేసిన పంటలు ఆరోగ్యవంతంగా ఎదుగుతాయి.

దీని వల్ల ఆయా పంటలకు చీడపీడలను తట్టుకునే శక్తి ఎక్కువగా వుంటుంది. అలాగే సస్యరక్షణ కొరకు వాడే మందుల వాడకం తగ్గుతుంది.

వర్మికంపోస్ట్‌లో సహజమైన హార్మోన్‌లు, విటమిన్లు భూమిలో కలిపినప్పుడు పెరుగుతున్న మొక్కల వేర్ల పెరుగుదల యొక్క బాహ్య అంతర లక్షణాలలో గణనీయమైన అభివృద్ధి జరిగి మొక్కలు బలంగా పెరుగుతాయి.

వర్మికంపోస్ట్‌ను వుపయోగించి పండించిన పంటలు కోసిన తరువాత తాజాగా ఉండి ఎక్కువ కాలం నిలువ ఉంటాయి.

వర్మికంపోస్ట్‌ను వాడటం వల్ల స్వాభావిక పర్యావరణం కాలుష్యం అవకుండా ఉంటుంది.

వానపాముల ఎరువు తయారీలో తీసుకోవల్సిన జాగ్రత్తలు :-

- బెడ్‌లలో ప్లాస్టిక్ పదార్థాలు, గాజు ముక్కలు, రాళ్ళు, కోడి గ్రుడ్డు పెంకులు గాని ఉండరాదు.
- బెడ్‌పై పక్షులు, ఉడుతలు, తొండలు, ఎలుకలు ఆశించి వానపాములను తినకుండా గడ్డితో లేదా జాలితో గానీ గోనే తట్టుతో బెడ్‌లను అడుగు మందం కప్పాలి.
- వర్మికంపోస్ట్ షెడ్డు చుట్టు జాలి కట్టి కాకులు, గద్దలు, కొంగలు, పాములు, ఎలుకలు రాకుండా చూసుకోవాలి.
- బెడ్‌లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.

**డి.మణిదీప్తి**

**డి.రజిత**

వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్

ప్రొ॥జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ

విశ్వవిద్యాలయం, హైదరాబాద్




# గ్రామపంచాయతీలో సర్పంచులు మరియు కార్యదర్శులు ప్రతి నెల చట్ట ప్రకారముగా తప్పక చేయవలసిన విధులు

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టము ఏప్రిల్, 2018 నుండి అమలులోకి వచ్చినది. ఇందులో 279 సెక్షనులు, VIII షెడ్యూలులు మరియు 9 భాగములుగా స్థానిక ప్రభుత్వాలు అయిన గ్రామపంచాయతీ, మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్ పరిపాలన విధానం, నియమ నిబంధనలు రూపొందించబడినది. ఇందులో సెక్షన్ 3 నుండి 140 వరకు మరియు సెక్షను 286 గ్రామపంచాయతీలకు వర్తిస్తాయి. చట్టములో రూపొందించిన ఈ సెక్షనుల ఆధారముగా నిబంధనలకు లోబడి ప్రజల భాగస్వామ్యముతో సుపరిపాలన, ప్రజా సంక్షేమ కార్యక్రమములు అమలు చేయు గురుతర బాధ్యత సర్పంచులపై మరియు కార్యదర్శుల పై గలదు.

అందులో భాగంగా గౌరవ సర్పంచులు మరియు కార్యదర్శులు గ్రామపంచాయతీ సుపరిపాలన జరుగుటకు ఏ ఏ మాసములలో ఏ ఏ పనులు చేయావలెను అనే విషయము సూచించటమైనది.

**జనవరి:**

1. పన్నుల వసూలు కార్యక్రమాన్ని ముమ్మరముగా సాగించుట.
2. సంతలు, రేవులు, బండ్లు, బస్సులు, కబేళ రుసుము స్థలాలను, దుకాణాలు, చెట్ల ఫలదాయము మొదలైన వాటిని సంబంధించి రాబోవు సంవత్సరము కౌలు హక్కును వేలము నోటీసు ప్రకటించిన పిమ్మట వేలము వేయడం, అన్ని రకముల వేలములు పంచాయతీ విస్తరణాధికారి సమక్షములోనే జరుపవలెను.
3. ప్రస్తుత సంవత్సర కౌలుదారులు ఎవరైనా ఏదైనా బాకీ పడినట్లైతే అట్టి బాకీని పూర్తిగా వసూలు చేయుట.
4. బాకీ చెల్లించని వారిని కౌలు నుండి తొలగించి రుసుములు పంచాయతీ ద్వారా కాని తిరిగి వేలము వేయడము ద్వారా గానీ మార్చి నెల 31వ తేదీ నాటికి వసూలు చేయడము.
5. అపాయకరమైన వృత్తి వ్యాపారుల జాబితాలు తయారు చేయడము.

**ఫిబ్రవరి:**

1. పన్నులు చెల్లించని వారిపై జప్తు జరుపడానికి ప్రయత్నించుము.
2. జప్తును ఆటంక పరిచే వారిపై ప్రాసిక్యూషన్ దాఖలు చేయుము.
3. బాకీ పడిన కౌలుదారులపై పన్నులు కట్టని వారిపై సివిల్ దావాలు వేయించుము.
4. రాబోవు సంవత్సరము కౌలు హక్కుల వేలము పాటలను పంచాయతీచే ఆమోదింపజేసి కౌలుదారుల నుండి నిర్ణయించిన డిపాజిట్‌లు వసూలు చేసి అగ్రిమెంట్లు వ్రాయించుకొనుము.
5. వసూలు చేయడానికి వీలులేని పన్నుల జాబితా (తక్తా) తయారుచేసి అట్టి పన్నులు బకాయిపడిన వారికి

పంచాయతీ ప్రాంతములో జప్తు చేయదగ్గ చరాస్థులు ఏమిలేవని నిర్ధారణ చేసుకొనుము.

6. అపాయకరమైన వ్యాపారాలు నడిపే వారి నుండి ఫీజు వసూలు చేసి వారి లైసెన్సులు రెన్యూవల్ చేయుము.

**మార్చి:**

1. పన్నుల వసూళ్ళను నూటికి నూరు పాళ్ళు, మొండి పద్దుల విషయమై ప్రాసిక్యూషన్ గాని సివిల్ దావా గానీ దాఖలు చేసి పన్నులు రాబట్టవలెను.
2. ఏప్రిల్ నెలలో జరుగబోయే గ్రామసభకు ఏర్పాటు చేయుము.
3. అభివృద్ధి పనులు నిర్వాహణను పూర్తి చేయుము
4. ప్రభుత్వము నుండి రావలసిన గ్రాంట్లను పంచాయతీ ఖాతాకు జమ చేయించుకొనుము.
5. పంచాయతీ చెల్లించవలసిన అప్పుల తాలూకు వాయిదా సొమ్మును ట్రెజరీలో సరియైన పద్దుకు జమ చేయించుము.
6. సంవత్సరాంతము వరకు గడువును గ్రాంట్లను పూర్తిగా వినియోగించుకొనుము.

**ఏప్రిల్:**

1. గత సంవత్సరపు లెక్కలను ముగించి ఈ సంవత్సరానికి కొత్త లెక్కలను ప్రారంభించుము.
2. ఇంటిపన్ను డిమాండ్ తయారు చేయించుము.
3. లైసెన్సు తీసుకోని వ్యాపారులపై ప్రాసిక్యూషన్ నోటీసులు అమలు జరుపుము.
4. అక్రమ నిర్మాణాల తనిఖీ చేసి జాబితాలను సరిచేయుము.
5. పరిపాలనా నివేదికను తయారు చేయించుము.
6. గ్రామసభ జరిపించుము.

**మే:**

1. ఇంటి పన్ను డిమాండ్ బిల్లులు యజమానులకు అందజేయుము.
2. లైసెన్సు పొందకుండా వ్యాపారాలు సాగిస్తున్న వారిపైన, మిల్లు యజమానుల పైన ప్రాసిక్యూషన్లు దాఖలు చేయించుము.
3. పరిపాలనా నివేదికను పంచాయతీచే ఆమోదింపజేసి పంచాయతీ విస్తరణాధికారి గారికి పంపుము.

**జూన్:**

1. అక్రమ నిర్మాణముల జాబితా పూర్తి చేసి వాటిలో అభ్యంతరకమైన వాటిని తొలగించడానికి మిగిలిన వాటి నుండి రుసుములు వసూలు చేయడానికి గ్రామపంచాయతీ ఆమోదం పొందుము.

**జులై:**

1. అభివృద్ధి పనులకు పంచాయతీ మంజూరీ పొంది అంచనాలు తయారు చేయడానికిగాను తీర్మానముతో ప్రతిపాదనలు పంపుట.
2. పంచాయతీ స్థలాలలోను పంచయాతీకి చెందని పోరంబోకు భూములలోను, చెరువు గట్లపై ఫలదాయము ఇచ్చే చెట్లను నాటించుము.
3. చెరువులలో మంచి రకపు చేప విత్తనాలను వేయించుము.
4. గ్రామసభ జులై 1వ తేదీన నిర్వహించుట

**ఆగష్టు:**

1. అభివృద్ధి పనులకు అంచనాలు స్వీకరించి పంచాయతీచే మంజూరీ చేయించుము.
2. పనుల నిర్వహణకు టెండర్లు పిలుపుము.

**సెప్టెంబర్:**

1. పనులకు సంబంధించిన టెండర్లను సక్రమముగా పరిశీలించి పంచాయతీ ఆమోదము పొందుము.

**అక్టోబర్:**

1. జరుగబోయే గ్రామసభకు ఏర్పాటు చేయుము.
2. అభివృద్ధి పనులకు సంబంధించిన వర్కు ఆర్డర్స్ జారీ చేయుము.

**నవంబర్:**

1. ప్రభుత్వ ఆదేశముల మేరకు ఇతర కార్యక్రమముల నిర్వహించుము.
2. బడ్జెట్ అంచనాలు గ్రామపంచాయతీ ఆమోదమునకు సమర్పించడము

**డిశెంబర్:**

1. పంచాయతీకి కావలసిన పుస్తకములకు ఫారములకు ఇండెంట్లు పంపుము.
2. పన్నులు వసూలు కార్యక్రమము ముమ్మరము చేయుము.
3. గ్రామపంచాయతీ ఆమోదించిన బడ్జెటు అంచనాలు 25 డిశెంబరు లోపల డివిజినల్ పంచాయతీ అధికారి గారికి పరిశీలన నిమిత్తము సమర్పించవలెను.

పైన చూపబడిన సూచనలను పాటించి గ్రామభివృద్ధికి కృషి చేయగలరని సమస్త సర్పంచులను కోరనైనది.

**బి.లింబరిగి స్వామి, సిడిపి&ఎ**
**టిఎస్ఐఆర్డి**

# పల్లె ప్రగతికి సంధానకర్త పంచాయతీ కార్యదర్శి

స్థానిక స్వపరిపాలనలో గ్రామ పంచాయతీలు తొలిమెట్టు.ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి నిజమైన ప్రతీకలుగా అభివర్ణించే గ్రామ పంచాయతీల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతిబింబిస్తుంది. ఎన్నిక కాబడిన సర్పంచ్, పాలక వర్గము గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించగా, అమలులో పంచాయతీ కార్యదర్శి కీలకమైన పాత్ర పోషించవలసి ఉంటుంది. నూతన తెలంగాణ పంచాయతీరాజ్ చట్టము, 2018 ప్రకారము సర్పంచ్ తో కూడిన పాలకవర్గము అంతటికీ ప్రధానమైన బాధ్యతలు కలవు. అంతేకాకుండా అనేక విషయాలలో చట్ట ప్రకారము పనులు నిర్వర్తించక విఫలమైనప్పుడు గ్రామపంచాయతీ కార్యవర్గము అంతా బాధ్యత వహించవలసి ఉంటుంది అని పేర్కొనడం జరిగింది. విధి నిర్వహణలో ఎన్నిక కాబడిన పాలక వర్గానికి కావలసిన సలహాలు, సూచనలు చేయటానికి ఏర్పాటు కాబడిన పంచాయతీ కార్యదర్శి అనేక కార్యక్రమాల అమలులోనూ ప్రధాన పాత్రను పోషించవలసి ఉంటుంది. చట్టము ప్రకారము అనేక విధులు, బాధ్యతలు సర్పంచ్‌తో కూడిన పాలకవర్గమునకు కట్టబెట్టినప్పటికినీ సరియైన దిశా, నిర్దేశము చేయడంలో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక చొరవచూపుతూ గ్రామ పరిపాలనను గాడిలో పెట్టుటకు తనవంతుగా సంపూర్తిగా పాటుపడవలసి ఉంటుంది. చట్టములో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,కో–ఆప్టెడ్ సభ్యులు మరియు స్టాండింగ్ కమిటీలు ఏమేమి చేయాలో విధులు, బాధ్యతలు సూచించి నప్పటికినీ వీరందరినీ సమన్వయపరిచి ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు చక్కని వారధిగా పంచాయతీకార్యదర్శి సమన్వయము చేయవలసి ఉంటుంది. అంతేకాకుండా గ్రామ పంచాయతీలు చట్టము ప్రకారమువిధి నిర్వహణ చేయడానికి, ప్రభుత్వము నిర్దేశించిన విధముగా ఎప్పటికప్పుడు పనులు చేయడానికి ప్రజలకు గ్రామ పంచాయతీల ద్వారా అందించాల్సిన సేవలు మరియు ఇతర కార్యకలాపాల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర అనిర్వచనీయము.

పల్లె పాలనను విధి, విధానాలకు అనుగుణంగా నడుపుతూ ఉన్నతాధికారులు, ఇతర అధికారులుమరియు ప్రజలకు మధ్య సరియైన సమన్వయము చేస్తూ పంచాయతీ కార్యదర్శి పరిపాలనను పరుగులు పెట్టించాల్సిన అవసరము ఉంటుంది. ఇంతటి గురుతర బాధ్యత కలిగిన పంచాయతీ కార్యదర్శి మెరుగైన సుపరిపాలనను అందించడానికి గ్రామముపై సంపూర్ణ అవగాహనను కలిగి ఉండవలెను. గ్రామములో సుమారుగా 20 కి పైగా అంశాలకు సంబంధించిన అన్ని రకాల పనులను గ్రామ స్థాయిలో అమలుపరుచుటకు,ఆయా అంశాల పట్ల, అంశాల ద్వారా కలిగే విధుల పట్ల అవగాహనను పెంచుకుని అందుకు అనుగుణంగా తన కార్యాచరణను రూపొందించుకొనవలెను. అంతేకాకుండా గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి గ్రామ కార్య నిర్వహణాధికారులుగా ఉన్నవారందరినీ సమన్వయపరుస్తూ గ్రామ స్థాయిలో వివిధ శాఖల పనులను సమర్ధవంతముగా నిర్వహించుటకు గాను సత్సంబంధాలు నెలకొల్పవలెను. గ్రామ స్థాయిలో ఉన్నటువంటి గ్రామ రెవెన్యూ ఆఫీసర్, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్, రేషన్ షాప్ డీలర్, ఎలక్ట్రిక్ లైన్‌మెన్, ప్రధానోపాధ్యాయుడు, అంగన్‌వాడీ టీచర్, అంగన్‌వాడీ వర్కర్, ఎఎన్ఎమ్, ఆరోగ్యఆశా కార్యకర్త, వెటర్నరీ అసిస్టెంట్ మొదలగు గ్రామస్థాయి ఉద్యోగులందరినీ సమన్వయపరుస్తూ ఆయాశాఖల ప్రభుత్వ పథకాలు,పనులను సమన్వయము చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేయడానికి పంచాయతీకార్యదర్శి కార్యోన్ముఖులు కావలసి ఉంటుంది. నూతన చట్టము ప్రకారము గ్రామములోని వివిధ కులాల, మతాల మధ్య మతసామరస్యము వెల్లివిరియడానికి తన వంతుగా కృషి చేస్తూ శాంతియుత వాతావరణమును నెలకొల్పవలెను. గ్రామ పంచాయతీల పరిపాలనలో ఆయా గ్రామములోని జీవనవిధానములను పెంపొందించే విధముగా కృషి చేస్తూ, సంస్కృతీ, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ గ్రామ సమైక్యతకు పాటుపడవలెను. తద్వారా పల్లె ప్రజల జీవనవిధానమును మెరుగుపరుస్తూ వారి యొక్క సౌకర్యాల కల్పనకు పాటుపడుతూ పరిపాలనను కొనసాగించవలసి ఉంటుంది. వ్యవసాయక విధానమేజీవన విధానముగా కలిగిన అనేక గ్రామాల్లో ఆధునికతను వ్యాప్తి చేయడంలోనూ, అంటరానితనమును నిర్మూలించడములోనూ, మూఢ నమ్మకాలను పారద్రోలడము లోనూ గ్రామీణులకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తగా వ్యవహరించవలెను. నేటి సమాజంలో రాజకీయాలు, రాజకీయ పార్టీల ప్రాతినిధ్యము విరివిగా పెరిగిపోయి, జోక్యము సైతం

అనివార్యంగా మారిపోయింది. ఇలాంటి తరుణంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ స్థాయిలో పార్టీలకు అతీతంగా సేవలను అందించడం, పథకాలను వ్యాప్తి చేయడం కత్తిమీద సాములా తయారయ్యింది. అయినా పంచాయతీ కార్యదర్శి నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులైన వారికి లబ్ధిని అందజేస్తూ తన మనుగడను కొనసాగిస్తూ ఉద్యోగ విధి నిర్వహణను కొనసాగించవలసి ఉంటుంది. పరిపాలనలో అట్టడుగున ఉన్న గ్రామ సీమల్లో విధి నిర్వహణ చేయడం, పరిపాలనను కొనసాగించడం ఒకింత కష్టతరమైన పని అయినప్పటికినీ రాగద్వేషాలకు తావులేకుండా విధిని నిర్వర్తించవలసి ఉంటుంది. అంతే కాకుండా గ్రామాల్లోని వివిధ కులాలు, మతాల వారు పలు ఆచారాలు, సాంప్రదాయాలు పాటిస్తూ ఉంటారు, వారి ఇష్టాఇష్టాలకు భంగం కలుగకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, సహనాన్ని పాటిస్తూ సామరస్యాన్ని పెంపొందింపజేయవలసి ఉంటుంది. ఇలా గ్రామీణ పరిపాలనలో అనేక అంశాలను అమలు పరచడం కష్టసాధ్యమైన పని అయిననూ, అన్నింటినీ సమన్వయ పరుస్తూ, ఓర్పుతో చాకచాక్యంగా వ్యవహరించవలసి ఉంటుంది. ఇలా విభిన్న అలవాట్లు కలిగిన ప్రజలను సమన్వయ పరిచి సుపరిపాలనను అందించుటకు నేర్పుతో వ్యవహరిస్తేనే పంచాయతీ కార్యదర్శి పనితీరు సత్ఫలితాలను తెచ్చిపెడుతూ, పలువురి మన్ననలను పొందే అవకాశము ఉంటుంది. తద్వారా సంతృప్తికరమైన సేవలను అందిస్తూ విధి నిర్వహణను విజయవంతముగా కొనసాగించే అవకాశము ఉంటుంది.

పంచాయతీ కార్యదర్శి పరిపాలనలో సర్పంచ్ ఆధీనంలో పనిచేయవలసి ఉండడం వలన సర్పంచ్‌తో ఒత్తిళ్ళకు గురికావలసి ఉంటుంది. అయినప్పటికినీ పరిపాలనను, సర్పంచ్‌ను, ప్రజలను సమన్వయపరుస్తూ నిర్ణయాలు తీసుకొని ప్రజాసేవే పరమావధిగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా,నిబంధనలే గీటురాయిగా ముందుకు సాగితేనే మెరుగయిన పాలనను అందించవచ్చు. నీతిగా, నిజాయితీగా, నిక్కచ్చిగా వ్యవహరించ వలసి ఉంటుంది. లేకపోతే నిర్ణయాలు తీసుకోవడంలో, అమలు పరచడంలో పంచాయతీ కార్యదర్శి ప్రతిఘటనను ఎదుర్కొన వలసి ఉంటుంది. అంతేకాకుండా సహజంగానే గ్రామాల్లోని ప్రజలు ఆయాసర్పంచ్, వార్డు సభ్యులకు అనుగుణంగా వ్యవహరిస్తారు. కానీ అధికారి వరకు వచ్చేసరికి కొన్ని సార్లు అనవసర, నిరాధారమైన ఆరోపణలు కూడా చేసే అవకాశముంటుంది. ఇలాంటి సంకట పరిస్థితిని దరిదాపులకు కూడా రాకుండా చేయడానికి సమన్వయంతో, సహనముతో, ఓర్పుతో, చాకచాక్యముగా వ్యవహరించవలసి ఉంటుంది. ఇలా ప్రతీ పనిలోనూ, పరిపాలనలోనూ పంచాయతీ కార్యదర్శి వేసే ప్రతీ అడుగు నిశిత పరిశీలకు గురికావలసి ఉంటుంది. అందుకు అనుగుణంగా పంచాయతీ కార్యదర్శి జాగరూకతతో వ్యవహరించవలసి ఉంటుంది. అంతేకాకుండా ప్రజలలో సత్సంబంధాలు నెరుపుటలోనూ, గ్రామ స్థాయి ఉద్యోగులను సమన్వయ పరుచుటలోనూ, వివిధ కార్యక్రమాలు అమలు చేయడంలోనూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ సమర్ధవంతముగా నిర్వహించవలసి ఉంటుంది. అందుకుగాను విషయ పరిజ్ఞానముతో పాటు, నిరంతర అధ్యయనము, విశ్లేషణ చేయవలసి ఉంటుంది. అప్పుడే పంచాయతీ కార్యదర్శి పని ఒత్తిడిని దిగమింగుతూ, అధికారుల మన్ననలు పొందుతూ ఆయా గ్రామ ప్రజలకు నిస్వార్ధమైన సేవలను సకాలంలో అందిస్తూ ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందుతాడు. సమాచార వ్యాప్తి వెల్లువలా వెల్లువెత్తుతున్న ఆధునిక యుగంలో పంచాయతీ కార్యదర్శి సైతం ఆధునిక సాంకేతిక అంశాలపై పట్టు సాధిస్తూ కంప్యూటర్ పరిజ్ఞానము తప్పనిసరిగా కలిగి ఉండవలెను. ప్రభుత్వాల నుండి క్రింది స్థాయికి అందించే రకరకాల సమావేశముల వివరముల, ప్రగతి నివేదికలు తదితరములు అన్నియూ కూడా సెల్‌ఫోన్ ద్వారా చేరవేస్తున్నందున తప్పని సరిగా సాంకేతిక పరికరాల వాడకముతో పాటు, తప్పని సరిగా విషయ పరిజ్ఞానము కలిగి ఉండవలెను. అప్పుడే ఉద్యోగ విధి నిర్వహణ తేలిక అవుతుంది లేకపోతే పని ఒత్తిడికి గురి అయి మానసిక వేదనను అనుభవించే అవకాశము ఉంటుంది. పండ్లు ఉన్న చెట్టుకే రాళ్ళదెబ్బలు అన్నట్లుగా విధులు, బాధ్యతలు అధికముగా కలిగిన పంచాయతీ కార్యదర్శి ఉద్యోగము అనునిత్యము ఛాలెంజ్‌తో కూడుకొన్నది. కానీ ప్రజాసేవే అంతిమ లక్ష్యంగా భావించి, ప్రజల కష్ట,సుఖాలు తీర్చడమే ధ్యేయంగా విధి నిర్వహణ చేస్తే, ప్రజా సేవ ముందు ఒత్తిడి దూదిపింజంలా తేలిపోతుంది. అప్పుడే పంచాయతీ కార్యదర్శి ఉద్యోగ విధి నిర్వహణను ప్రజాసేవకు అంకితమవుతూ తప్పనిసరిగా పలువురి మన్ననలు అందుకుంటాడనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

**ఎ.శ్యామ్ కుమార్,**
విస్తరణాధికారి(పి.ఆర్. & ఆర్.డి,
వరంగల్ అర్బన్ జిల్లా.



# హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు

చక్కని పరిపాలనదక్షుడు, మంచి పోరాటవీరుడు దేశ స్వాతంత్ర్యం కోసమే కాక తెలంగాణ ప్రాతంలో నిజాం పాలన విముక్తి కోసం పోరాడిన యోదుడు. బహుభాషా ప్రావీణుడు, సహృదయ సాహితీ మూర్తి అంతేకాక ఆయన కృషికి అంది వచ్చిన అరుదైన గౌరవం హైదరాబాద్ తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి. వీటన్నింటిలో తెలుగు వారికి చిరస్మరణీయుడైనవాడు బూర్గుల రామకృష్ణా రావు వీరి అసలు ఇంటి పేరు 'పుల్లమరాజు' కాని ఆయన మహారాష్ట్ర ప్రాంతంలో చదువు కోవడం వల్ల అక్కడి సంప్రదాయం ప్రకారం పుట్టిన ఊరిపేరు ఇంటి పేరుగా మార్చుకోవాల్సి వచ్చింది. 1899 మార్చి 13న మహబూబ్‌నగర్ జిల్లా "బూర్గుల" గ్రామంలో ఆయన జన్మంచారు.



చిన్న తనం నుంచే సంస్కృతి సంప్రదాయాల పట్ల, జాతీయ భావాల పట్ల ఎనలేని గౌరవం కలిగిన బూర్గుల హైదరాబాద్, పూణా, బొంబాయి, నగరాల్లో విద్యాభ్యాసం చేసి న్యాయ విద్యను పూర్తి చేశారు. 1925లో న్యాయవాదిగా వృత్తి ప్రారంభించారు. పి.వి. నర్సింహరావు గారు సైతం ఈయన వద్ద సహాయకునిగా పని చేశారు.

వృత్తి రిత్యా న్యాయవాద అయన నిత్యం సమాజసేవే పరమావదిగా జీవించారు. నాటి హైదరాబాద్ రాష్ట్రంలో జరిగిన గ్రంథాలయోద్యమం, భూదానోత్యమాల్లో బూర్గుల వారు ప్రధాన పాత్ర పోషించారు. మహాత్మ గాంధీ పిలుపు మేరకు "క్విట్ ఇండియా ఉద్యమంలోను పాల్గొన్నారు. సురవరం ప్రతాప రెడ్డి, మాడపాటి హనుమంతరావు వంటి మహామహులతో అనేక పోరాటాల్లో పాల్గొని ఎంతో కృషి చేశారు. 1931లో నల్లగొండ జిల్లా దేవరకొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభ ఆయన అధ్యక్షతలనే జరిగింది.

చక్కని క్రియాశీల వ్యక్తిత్వం గల బూర్గుల మొదటి నుంచి జాతీయ కాంగ్రెస్ వాదిగా పని చేశారు. తెలంగాణలో పోలీసు చర్య అనంతరం ఏర్పడ్డ హైదరాబాదు రాష్ట్రంలో షాద్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి శాసన సభ్యునిగా ఎన్నికై ఆయన 1952 మార్చి 6న హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పదవీ భాధ్యతలు చేపట్టారు. అప్పుడు ఆయన ప్రవేశపెట్టి భూసంస్కరణలు నేటికి ఆదర్శంగా నిలిచాయి. అంతకు ముందు గల నవాబు పాలనలో గల తీర్చిదిద్దిన ఘనుడాయన. ఆయనకు గల బహుభాషా ప్రావీణ్యంతో హైదరాబాదు రాష్ట్ర శాసన సభ్యులు ఏ భాషలో మాట్లాడితే ఆ భాషలోనే ముఖ్యమంత్రి హోదాలో సమాదానాలు ఇచ్చేవారు. ఆయనకు తెలుగుతో పాటు హింది, ఆంగ్లం, కన్నడం, మరాఠీ, సంస్కృతం, పారశీ భాషల్లో చక్కని అనుభవం ఉండేది.

ప్రభుత్వ రంగాన్ని అధునూతనంగా తీర్చిదిద్దడమే కాకుండా సొంత ఇష్టలకు చోటివ్వకుండా ప్రజా క్షేమమే తన అభిమతమని చాటి చెప్పిన దేరోదాత్తుడు బూర్గుల. ఆయన సొంత పార్టీలోని కొందరు స్వార్థపరులు ఆయనను పదవి నుంచి తొలగించడానికి శతవిధాల ప్రయత్నించిన అతని కార్యదక్షత నిజాయితో వాటన్నింటిని ఎదుర్కొనడమే కాక ప్రధాని నెహ్రూకు ప్రేమ పాత్రుడు అయ్యాడు. దానితో కేంద్రంలో గల నాయకులు ఈయన పట్ల సానుకూలత వ్యక్తపరచడంతో పాటు రామకృష్ణ గారు ప్రతిపాదించిన ప్రతి ప్రజోపయోగానికి వెంటనే ఆమోదం దక్కింది. ఆ ప్రతిభతోనే అనంతరం కేరళ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల గవర్నర్‌గా కూడా పని చేశారు.

సామాజిక సేవతో పాటు సాహిత్య సేవకు కూడా ఆయనది అందె వేసిన చేయి. ప్రాచ్యభాషా కమిషన్ చైర్మన్‌గా, కృష్ణదేవరాంధ్ర భాషా నిలయం కార్యదర్శిగా కూడా అయన పని చేసి ఎంతో కృషి చేశారు. సంస్కృత భాషా వికాసం కోసం కూడా ఆయన ఎంతో కృషి చేశారు.

ఇక ఆయన స్వతహాగా రచయిత కూడా కావడంతో క్షణం తీరికలేని పని ఒత్తిడిలో ఉండి కూడా తనకిష్టమైన రచన వ్యాసాంగం కొనసాగించారు. ఆంగ్లంతో పాటు పలు భాషల్లో అనేక కవితలు వ్రాశారు. సంస్కృతంలో వేంకటేశ్వర సుప్రభాతం, శారదాస్తుతి, లక్ష్మిస్తుతి, శ్రీకృష్ణపక్షం, తదితర రచనలు చేశారు. వీరి రచనల్లో "పారశీక వాగ్మయం" పేరొందిన గ్రంథం ఉమర్ ఖయ్యాం, సూఫినర్మద్‌ల రుబాయిలను పారశీ భాష నుంచి తెలుగు లోకి అనువదించారు.

జగన్నాత పండితరాయలు, లహరీ, పంచకాన్ని శంకరాచార్యుల " సౌందర్యలహరి"ని కూడా ఆంధ్రీకరించారు. ఆయన వ్రాసిన వ్యాసాల సంకలనం "సారస్వత వ్యాస ముక్తవళి" పేరిట వెలురించారు. ఏ ప్రాంతంలో కవి సమ్మేళనాలు జరిగిన సాహితీ గోష్టులు నిర్వహించిన తప్పకుండా హాజరయ్యేవారు. ప్రాంతాలకు అతీతంగా అనేక మంది అభిమానులుండేవారు. వేద సాహిత్య వాప్తి కోసం విశేషంగా కృషి చేశారు. అలాగే తెలుగువారు ఎక్కడున్న వారి సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని తెలుగు వారంతా తప్పకుండా తెలుగులోనే సంభాషించుకోవాలని పదే పదే చెప్పేవారు.

వరదాచార్యులు, కాళోజీ, దాశరథి, సి.నారాయణ రెడ్డి వంటి నాటి తరం కవుల ప్రోత్సాహంతో "తెలంగాణ రచయితల సంఘం" ఏర్పాటు చేసి తెలంగాణలో తెలుగు సాహిత్య వికాసానికి ఎంతో కృషి చేశారు బూర్గుల.

నిస్వార్థం సేవాభావం, నబద్దత గల నాయకుల్లో బూర్గుల రామకృష్ణారావు అగ్రగణ్యులు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆయన ఏ పదవి చేపట్టిన ఏ రంగంలో పని చేసిన నిబద్ధతతో కృషి చేసేవారు. ఆయన మూర్తి చిన్నది ఆయన కీర్తి మహాదొడ్డది. ఇంతటి అజరామరమైన ఖ్యాతి పొందిన బూర్గుల సదా ప్రజా పక్షాన వుండి వారి సంక్షేమం కోసమే అంకితమై 68వ ఏట 1967 సెప్టెంబర్ 14న అమరత్వం పొందిన ప్రజల హృదయాల్లో ఆయన సదా చిరస్మరణీయుడుగానే నిలిచివుంటారు.

**డా॥ అమ్మిన శ్రీనివాసరాజు**



# గ్రామాలు పురోగతిని సాధించాలంటే జనాభా అదుపు అవసరం



ఒక దేశ ఆర్థిక ప్రణాళికలు, సామాజిక పథకాలు రూపొందించడానికి జనాభా లెక్కలు అవసరము అటువంటి లెక్కలను ప్రతి దేశము సిద్ధం చేసుకుంటుంది. జనాభా లెక్కల ఆధారంగానే ప్రభుత్వాలు పథకాలు రూపకల్పన, వెనుకబడిన ప్రాంతాలు, వర్షాలు గుర్తింపు వంటివి జరుగుతాయి. అందువల్ల జనాభా లెక్కలకు అంత ప్రాధాన్యత ఉంది. నానాటికి పెరుగుతున్న జనాభా తద్వారా తలెత్తే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించేందుకు వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు ప్రతి ఏటా జూలై 11వ తేదిన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా జనాభా పెరుగుదలకు తరుగుదలకు సంబంధించిన విషయాల గురించి ప్రజల్లో చలనం తెచ్చేందుకు గాను ఐక్యరాజ్యసమితి 1989 సం॥ నుండి దీనిని ప్రకటించింది.

**భారత్ జనాభా వృద్ధి ధోరణి :-**

ప్రపంచ విస్తీర్ణంలో కేవలం 3.4 శాతం వాటాను మాత్రమే కలిగిన భారత్ మాత్రం 17.5 శాతం(2011 లెక్కల ప్రకారం భారత జనాభా 121.02 కోట్లు) వీటిని దక్కించుకుంది. భారత జనాభా అమెరికా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బాంగ్లాదేశ్, జపాన్ దేశాల ఉమ్మడి జనాభాకు సమానం. ఈ యొక్క స్థితి దేశంలో భూమిపై పెరుగుతున్న జనాభా ఒత్తిడిని తెలియజేస్తుంది. భారతదేశం గ్రామాల్లో నివసిస్తుంది. గ్రామాభ్యుదయం మీదే దేశాభ్యుదయం ఆధారపడి వుంది. మన దేశంలో పెరుగుతున్న జనాభాను అదుపు చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. ప్రపంచంలో ప్రతి ఏడు గురికి ఒక భారతీయుడు పేదరికంలో, అంద్య, వెనకబాటుతనం అపరిశుభ్రతతో వెనుక బడి ఉన్నారు.

**అధిక జనాభా పరిణామాలు :-**

అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో అధిక జనాభావృద్ధి ఆయా దేశాల ఆర్థికాభివృద్ధి రుణాత్మక ప్రభావాన్ని చూపించాయి. భారత్‌లో అధిక జనాభావృద్ధి కారణంగా వ్యవసాయ భూమిపై ఒత్తిడి పడింది. తద్వారా తలసరి సాగుభూమి తగ్గింది. దాంతో కమతాల పరిమాణం తగ్గి వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత కుంటు పడింది. మరో వైపు పెరుగుతున్న జనాభా అనుత్పాదకత అవసరాల నిమిత్తం వనరులను డిమాండ్ చేస్తుండటంతో మూలధన కల్పన తగ్గుతుంది. అధిక జనాభావృద్ధి కారణంగా ఆయా దేశాల అధిక నిరుద్యోగం అల్ప ఉద్యోగిత సమస్యలను ఎదురుకొంటున్నాయి. మరో వైపు ఆహార సమస్య, వసతి, రవాణా, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలను సంబంధించిన సేవల లభ్యతలో కొరత పెరుగుతుంది. ఆయా దేశాల్లో పెరుగుతున్న వినియోగం కారణంగా మూలధన కల్పన పెట్టుబడులు తగ్గుతాయి. శక్తి, నీరు, అడవులు వంటి వనరులు అధిక వినియోగం కారణంగా సమతుల్యత లోపించి ప్రజలకు జీవన నాణ్యత తగ్గుతుంది.

మన దేశంలో అధికార యంత్రాంగం కేంద్రీకృత విధానం కారణంగా జనాభా స్థిరీకరణ అవసరాలు ఏర్పడు తున్నాయి. భారత్‌లో శ్రామిక శక్తి వ్యవసాయ రంగంపై ఆధారపడుతుండటంతో తలసరి ఆధాయం అల్పస్థాయిలో వుంటుంది. ఇటీవల కాలంలో వ్యవసాయ రంగంలో సంక్షోభం కారణంగా గ్రామీణ ప్రజలు పట్టణ ప్రాంతాలకు వలసలు పోతున్నారు. తద్వారా పట్టణ జనాభా పెరుగుతుంది. అధిక పట్టణీకరణ వల్ల మురికి వాడలు పెరగటం, నిరుద్యోగం, నేరాల రేటు అధికమవ్వటం జీవన ప్రమాణ స్థాయిలో తగ్గుదల వంటి పరిస్థితులు ఏర్పతున్నాయి. మరో వైపు వాయు కాలుష్యం, నీటి సమస్యలు, ఆధిక ఉష్ణోగ్రత వంటి పర్యావరణ సంబందిత సమస్యలు పెరుగుతున్నాయి.

**జనాభా నియంత్రణకు చర్యలు :-**

జనాభావృద్ధి తగ్గడంలో ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా తమ వంతు కృషి చేయాల్సి వుటుంది. జనాభావృద్ధి నియంత్రణ అనేది ఆర్థిక, విద్య, ఆరోగ్యం, వంటి అంశాలతో ముడిపిడి వుంది. ఈ అంశాల మధ్య సమన్వయాన్ని ఏర్పరిచి ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రభుత్వం ప్రయత్నించాలి. ఆ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుద చేసే కార్యక్రమాలు కాకుండా స్థానిక సంస్థలు కూడా చొరవ తీసుకొని పని చేయాల్సివుంది. జనాభా పెరుగుదల అనేది ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లోనే వుంది. బాల్య వివాహాలు, మాతాశిశు మరణాలు మెదలైన విషయాల్లో స్థానిక సంస్థలు ప్రజల్లో అవగాహణ కలిగజేయాలి. ఈ విషయంపై గ్రామాల్లో ప్రజలకు సమావేశాలు ఏర్పాటు చేయాలి. వైద్య ఆరోగ్య శాఖ చొరవతో మగ బిడ్డ అయినా, ఆడ బిడ్డ అయినా సమానమని భావన ప్రజల్లో కలగాలి. ఆ విధంగా జనాభావృద్ధిని అదుపు చేసుకుంటే గ్రామాలు ముందుకు పోవాలి.

ఇ.ఆర్. బి. నరేంద్రనాథ్ రావు,
జాయింట్ డైరెక్టర్(అడ్మిన్), టిఎస్ఐఆర్‌డి





# సేంద్రీయ వ్యవసాయం

సుమారుగా వ్యవసాయం తెలిసిన దగ్గరనుండి 2000 దశకం వరకు వ్యవసాయం అంటే పాడి పంటలు, పల్లెలు పచ్చటిపోలాలతో అలరారుతూ ఉండేవి. ప్రతి రైతు ఇంట పేడ, గడ్డి, ఇతర వ్యర్ధాలతో కూడిన దిబ్బలు సర్వసాదారణంగా ఉండేవి. ఈ దిబ్బలను రైతులు పొలంలో దుక్కి దున్నిన తరువాత చల్లేవారు. దీని వలన భూమికి జీవన ఎరువు తోడు అవుతూ ఉండేది. హరిత విప్లవం ఫలితంగా రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తల మరియు అధికారుల ప్రోద్భలంతో కృత్రిమ ఎరువులు క్రిమిసంహారకాలను, యంత్రాలను వాడటంతో సాగులో మంచి ఫలితాలను సాదించారు. దీనివలన రైతులకు శ్రమ తగ్గడం వలన పాడిని వేరుచేసి పంటనే ముక్య భూమికగా చేసుకొని పశుసంపదను నిర్లక్షం చేశాం. ఇందువలన భూమికి జీవన ఎరువులు కరువు అయ్యాయి. కృత్రిమ ఎరువుల ద్వారా పంటకు కావాల్సిన పోషకాలను సమకూరుస్తున్నాము, తెగుళ్ళు చీడల కోసం క్రిమిసంహారక మందులు వాడటం వలన తెగుళ్ళు , చీడ పీడలతో పాటు భూమిలో ఉండే మిత్ర జీవులు కూడా నశిస్తున్నాయి. దీని వలన భూమి జీవరహితం అవుతుంది, తద్వారా భూమికి తెగుల్లను, చీడలను నిరోదించే శక్తి తగ్గుతుంది, ఫలితంగా వాటి బెడద/ఉధృత్తి ఎక్కువ అవుతుంది. దీని మూలంగా ప్రస్తుతం వాడుతున్న రసాయన ఎరువులకన్నా శక్తివవంతమైనవి వాడవలసి వస్తుంది, ఇందుకు తోడు మన రైతులు అత్యుత్సాహంతో మార్కెట్లలో దొరికే పలు రకాల అశాస్త్రీయ మందులను విచ్చలవిడిగా వాడటం మొదలు పెట్టారు. ఈ మందులు చాల శక్తివంతమైనవి గనుక తొందరగా పంటలలో చీడ పీడలను నిర్మూలిస్తున్నాయి కాని భూమి తన జీవత్వం పూర్తిగా నశించి, నిస్సారంగా మారి, నీటి నిలువలను కూడా కోల్పోయి పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయి.

రసాయనిక ఎరువులు, మరియు క్రిమిసంహారక మందుల యొక్క కర్చు ఎక్కువ అవ్వడం వలన ఈ బారం మొత్తం రైతుల మీద పడుతుంది. ఈ మందులు వాడటం వలన ప్రజల యొక్క ఆరోగ్యం దెబ్బతినడం, కాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు ప్రబలుతున్నాయి. పల్లెల్లోని రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో లేరు, ఉన్న అధికారులను రైతులను నమ్మడం లేదు. రైతులు అందుబాటులో ఉండే పక్క రైతులను లేదా దళారులను నమ్ముతారు ఎందుకంటే అవసరమైనప్పుడు తొడుగా ఉంటారు అన్న నమ్మకం వారిపైన ఉండటం వల్ల. గుడ్డిగా వారిని నమ్మి అందరు ఒకే రకమైన పంటను పండించడం వల్ల మార్కెట్లోకి పంట అంతా ఒక్కసారిగా రావడం, రైతులు సరైన నాణ్యతా విలువలను పాటించకపోవడం వలన పంటకు తక్కువ ధర పలుకుతుంది. మన దేశం వ్యవసాయ ఆదారిత దేశం సుమారు మన దేశంలో 60 నుండి 70 శాతం మంది గ్రామాలలో నివశించేవారు వ్యవసాయం మీదే ఆదారపడుతున్నారు. కాని దేశ ఆర్ధిక ప్రణాళికలో వ్యవసాయానికి అంత ప్రాముక్యం ఇవ్వడం లేదు. రైతులు తమ వృత్తిని కొనసాగించాలంటే వారికి తగినంత లాభాలు రావాలి, కాని ప్రస్తుత పరిస్థితులలో అటువంటి వాతావరణం కనిపించడం లేదు, ప్రభుత్వాల నిర్లక్షం మరియు రైతుల యొక్క నమ్మకాలతో రైతులే పూర్తిగా నష్టాల పాలు అవుతున్నారు. మన దేశ జనాభా 2020 నాటికి సుమారు 1.7 బిలియన్లకి చేరుతుందని అంచనావేయబడినది, ఇలా పెరుగుతున్న జనాభాకి ఆహారాన్ని సమకూర్చాలంటే రైతులు అధిక దిగుబడులతో పాటు పంటకు అదికమొత్తంలో లాభాలను అర్జించాలి. కాని ఈ నాడు మనదేశంలో ఇలాంటి పరిస్థితి లేదు ప్రతి రైతు తన బిడ్డలను మల్లి రైతుగా చూడాలని

అనుకోవడంలేదు, అమ్మాయిలు కూడా వ్యవసాయం చేసే వారిని పెళ్లి చేసుకోవడానికి వెనుకాడుతున్న రోజులను మనం చూస్తున్నాం ఇప్పుడు. తద్వారా క్రమంగా వ్యవసాయం చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుముకం పడుతుంది.

**ఆరోగ్యం-పర్యావరణం :**

ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో, ప్రజారోగ్యం కాపాడు కోవడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి, రైతులకు పెట్టుబడులు తగ్గించడానికి, మన భూములను కాపాడు కోవడానికి సేంద్రియ వ్యవసాయం ప్రత్యమాన్యంగా కనిపిస్తుంది. ఆదునిక శాస్త్రీయ సాన్కేతికతికను జోడించి, భూమి పరీక్షలు చేయించుకొని, జీవన పదార్థాలతో భూమికి కావలసిన పోషకాలను జోడించి, మంచి దిగుబడులను, ఆరోగ్యమయిన నాణ్యతగల ఆహార ఉత్పత్తులను ప్రజలకు అందించగలం. సేంద్రీయ ఎరువులతో, సేంద్రీయ పదార్థాలతో, కషాయాలతో చేసే వ్యవసాయాన్ని సేంద్రీయ వ్యవసాయం అని, మొక్కలు జంతువులు, మానవుల వ్యర్దాలతో తయారయ్యే ఎరువులను సేంద్రీయ ఎరువులని అంటారు. సేంద్రీయ ఎరువుల వాడకం వలన నేల యొక్క భౌతిక లక్షణాలు పెరుగుతాయి, దీని వలన నేల నీటిని గ్రహించి తేమను ఎక్కువ కాలం పట్టి పెట్టుకునే శక్తి పెరుగుతుంది. చౌడు నేలల్లో సేంద్రీయ ఎరువులను వాడటం అత్యంత ప్రయోజనకరమైన పద్ధతి, అవి ఆమ్ల మరియు క్షార భూముల యొక్క హానికరమైన లక్షణాలను తగ్గిస్తాయి అదేవిదంగా నేలలోని పురుగులు, శిలీంద్రాల యొక్క ఉదృత్తి తగ్గుతుంది. తగినంత సేంద్రీయ పదార్దం భూమిలో ఉంటే పంటకు మేలు చేసే అనేక రకాల సూక్ష్మజీవులు సహజసిద్దంగా వృద్ధిని పొంది నేలలో ఉండే పోషకాలను అందుబాటులోకి తెచ్చి మొక్కలు బాగా ఆరోగ్యంగా పెరిగేందుకు సహాయ పడతాయి.

**వనరుల వినియోగం:**

పరిస్తితులు మారాలి అంటే ప్రభుత్వాల చొరవ, ప్రజలయొక్క సంకల్పం తోడుకావాలి. మన దేశంలో మొట్టమొదటి సేంద్రీయ రాష్ట్రము అయిన సిక్కిం మనకుఆదర్శముగా నిలుస్తుంది, అదే విదంగా దేశంలోని అన్ని వ్యవసాయ విశ్వవిద్యాలలో సేంద్రీయ విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ఏయే పంటకు ఏయే సమయంలో సేంద్రీయ ఎరువులను వాడాలో, ఎటువంటి తెగుల్లకు, చీడ పీడలకు ఏయే కాషాయాలు వాడలో ప్రభుత్వం యొక్క చొరవతో విస్తృత ప్రచారం జరిపించాలి. సేంద్రీయ ఎరువులను బహిరంగ మార్కెట్లలో లభించేటట్లుగా మరియు తక్కువ ధరకు దొరికేటట్లుగా ప్రభుతం మరింత చొరవ తీసుకోవాలి. అన్ని రాష్ట్రాలు సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించి, మన దేశం సేంద్రీయ దేశంగా గుర్తింపు పొందేందుకు అడుగులు వేయాలి. ఇందుకు ముందుగా వ్యవసాయానికి ఆహార పరిశ్రమ హొదా కలిపించాలి, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు మార్కెట్ విశ్లేషకులు బ్యాంకు అధికారులు ఒక ప్రణాళిక ప్రకారం నిర్ణీత వ్యవదిలో ప్రతి గ్రామంలోను అందరు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలి. ఇలా అందరు సమన్వయంతో ఆ గ్రామం యొక్క వాతావరణ పరిస్థితులను, నీటి లబ్యతను, భూమి పరీక్షలను చేసి, ఏయే కాలంలో ఏయే పంటలను వేయాలో, ఎప్పుడు వేయాలో, రైతులకు తగు సూచనలు ఇవ్వాలి. దీనివలన రైతులకు వ్యవసాయ యంత్రాంగం మీద నమ్మకం పెరుగుతుంది తద్వారా రైతులు తగినంత లాబాలను పొందవచ్చు. మన దేశంలో ఎన్నో ఏళ్ళనుండి వృదాగా పడి ఉన్న బీడు భూములు దాదాపు రెండున్నర కోట్ల హెక్టారులు ఉన్నట్లు రికార్డులు చెప్తున్నాయి, ఎక్కడ అయితే ఈ భూములు ఉన్నాయో వాటిని వ్యవసాయ సెజ్ లుగా ప్రకటించి ఆసక్తి గలవారికి 12 హెక్టారులు ఒక యూనిట్ (10 హెక్టారులు సాగు, 2 హెక్టారులు నీటి నిలువకు) చేసి, సుమారుగా 10 సంవత్సరాలు లీజుకి ఇవ్వాలి, అలాగే ఇక్కడ పంట నిలువ చేసుకునేందుకు వీలుగా గిడ్డంగులను,ఆహార శుద్ధి కేంద్రాలను నేలకోలపాలి. ఇంకా వీటికి పరిశ్రమలకు కలిపించే అన్ని వసతులను కలిపించాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయాలలోని విద్యార్డులు, శాస్త్రవేత్తలు, అధికారులు, బృందాలుగా ఏర్పడి ఈ సెజ్ లను ప్రణాళికతో నిర్ణీత వ్యవదిలో పర్యవేక్షిస్తూ వాటికి కావలసిన సహాయ సహకారాలను ఎప్పటికప్పుడు కలిపిస్తూ వాటి విజయానికి తోడ్పడాలి, సెజ్ లలో సమీకృత, కార్పోరేట్ వ్యవసాయం సాగించాలి. కూరగాయలు, పండ్లు, పూలు, పట్టు పురుగులు, గొర్రెల పెంపకం, తేనె, నర్సరీలు ఇలా అన్ని రకాలను నీటి యొక్క అవసరాన్ని బట్టి సాగు చేసేటట్లు ప్రణాళికలను రూపొందించుకోవాలి. ఇలా చేయడం వలన రైతుల యొక్క ఆదాయం మాత్రమె పెంచడం కాదు పర్యావరణాన్ని కాపాడి సస్యస్యామలమైన భూమిని భావి తరాలకు అందించగలం.


**పేరాల ఝాన్సీ,**

మండల వ్యవసాయ అధికారి, నాగారం,

సూర్యాపేట జిల్లా, తెలంగాణ



# నీటి కుంటతో సుస్థిర జీవనం

**వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం, పసరగొండ గ్రామంలో 464 కుటుంబాలున్నాయి. అందరూ వ్యవసాయం మీద ఆధారపడి బతికేవారే. మొక్కజొన్న, వరి, కూరగాయలు పండించడానికి అనువైన భూములన్నప్పటికీ నీటి వసతి లేక రైతులు సరైన దిగుబడిని పొందలేకపోయేవారు. వ్యవసాయపనులు తగ్గడంతో ఉపాధి కోసం చాలామంది పట్టణాలకు వలసపోయేవారు...**

ఇలాంటి నేపథ్యంలో గ్రామస్తులంతా కలిసి పంటలు బాగా పండాలంటే భూగర్భ జలాలను పెంచుకునే పనులు చేయాలని నిర్ణయించుకున్నారు. గుట్టల దిగువన ఉన్న తమ గ్రామంలో నీటి నిలువ కందకాలు, నీటిగుంతలు తవ్వుకుంటే, బోర్లు, బావులు నిండుతాయని గ్రహించిన గ్రామస్తులు ముందుగా పెద్దగుట్ట సమీపంలో బి. బతుకమ్మకు చెందిన భూమిలో ఒక ఫారం పాండ్ తవ్వారు. వానలు పడినపుడు ఇది నిండి సమీపంలోని 3 బోర్లు, ఒకబావి రీచార్జ్ అవుతున్నాయి. జలమట్టం పెరగడంతో చుట్టూ ఉన్న ఇరవై ఎకరాలకు నీరు అందుతోంది.

ఈ ఫారంపాండ్ నిర్మించక ముందు ఇక్కడ పత్తిమాత్రమే పండేది. దిగుబడి కూడా తక్కువగా ఉండేది. కానీ గ్రామస్తులు ముందు చూపుతో నీటికుంటను నిర్మించడం వల్ల గుట్టమీద పడిన నీరంతా వృధా కాకుండా భూమిలోకి ఇంకిపోయి, వేసవిలో కూడా భూగర్భజలాలు ఎండక పోవడం వల్ల వరి, కూరగాయలు పండిస్తూ మంచి దిగుబడి పొందుతున్నామంటారు ఈ ప్రాంతపు రైతులు బిక్కరాజు, మురారి రమేష్.



**నీటి మట్టం పెరిగింది**

"గతంలో మా పసర గొండ గ్రామంలో వానలు లేక పంటలు సరిగా పండేవి కాదు. బావులు,బోర్లు ఎండిపోయేవి. సాగు లేక పనులు లేక పేదోళ్లు ఎన్నో బాధలు పడేవారు. కొందరు వలసలు పోయే వారు. ఇలాంటి పరిస్థితుల్లో గుట్టల వాలులో చిన్న నీటికుంటలు ఏర్పాటు చేసకున్నాం. దీనివల్ల బోరులు నిండాయి. పంటలు బాగా పండి దిగుబడి కూడా పెరిగింది" **అంటారు రైతులు జన్ను సాంబయ్య, సారయ్య.**

**ఇవీ ఫలితాలు..**

**1,** నీటి జాడ లేక కరవుతో అల్లాడిన ఈ గ్రామం నేడు పచ్చగా మారింది. రైతులంతా గుట్టల మీది నుండి వచ్చే వర్షపు నీటిని నిలువచేసుకోవడానికి తమ పొలంలో చిన్న నీటి కుంటలు తవ్వుకుంటారు.

2, ఎండాకాలంలో కూడా, పొలంలో పశువులకు, పక్షులకు దాహం తీర్చడానికి, కూరగాయలు, పండ్ల తోటల సాగుకు, నీటికుంటలు ఉపయోగపడుతున్నాయి.

3, దిగుబడులు పెరిగి రైతులు సుస్థిర జీవనోపాధులు పొందుతున్నారు.

**కె.మాలతి**



# మహిళా రక్షణ – మనందరి బాధ్యత

సృష్టికి మూలం స్త్రీ, కుటుంబానికి, సమాజానికి జీవితానికి ప్రాణ వాయువు. అమెను గౌరవించి గౌరవము పొందాలన్న భావం ఏ సమాజంలో పరిపూర్ణంగా ఉంటుందో ఆ సమాజం పురోగతి చెందుతుంది.

**ఏ దేశ చరిత్ర చూసిన ఏమున్నది గర్వ కారణం నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం అన్నాడు మహాకవి శ్రీశ్రీ నిజానికి ఏ దేశ చరిత్ర చూసిన ఏమున్నది గర్వకారణం స్త్రీ జాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం అని అంటే అది అక్షర సత్యం.**

ఎంత చదువుకున్న మహిళా అనగానే సమాజంలో ఒక విధమైన చిన్న చూపు ఆమెకు ఇంటా బయటా వేటాడి వేదిస్తుంది. అయినప్పటికీ వారు పంతాలు పట్టుదలతో పోరాడుతూ ఆర్ధిక సమానత్వం సమకూరితేనే సమాజంలో స్త్రీకి గౌరవము లభిస్తుంది. గుర్తించి ఆలోచించి పెద్ద పెద్ద పదవులు లభించక పోయినా చిన్న చితక పనులు చేస్తూ పరిశ్రమలలో కార్మికులుగా పనిచేస్తున్నారు.

సహజంగానే స్త్రీకి ఓర్పు, సహనం, పట్టుదల ఎక్కువ. అందుకే మన దేశంలో స్త్రీకి భూదేవితో పోలుస్థారు. ఒక వైపు దేవతా మూర్తిగా ఆరాధిస్తునే మరో వైపు అనునిత్యం ఆమెను ఎన్నోరకాల వేదనలకు గురి చేస్తూ ఆమె శక్తి సామర్థ్యాలను అన్నింటిని మౌనంగానే భరిస్తుంది. కాని తనకు అత్యంత ప్రీతికరమైన ఆత్మగౌరవము, ఆత్మభిమానం ఏ మాత్రము భంగం కలిగిన ఆమె ఒక అపరకాళిగా మారి తిరుగుబాటు చేసి తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటుంది.

అలాంటిదే న్యూయార్క్‌లోని ఒక బట్టల మిల్లులో జరిగిన ఒక పోరాట సంఘటనే మహిళా హక్కుల గురించి ప్రపంచమంతా ఆలోచించేలా చేసింది. ఈ మిల్లులో అధిక సంఖ్యలో మహిళా కార్మికులు పని చేస్తుండేవారు. కాని అక్కడి పరిస్థితులు వారికి ఏ మాత్రము అనుకూలంగా లేవు. ముఖ్యంగా పని గంటలు, మరుగుదొడ్ల సౌకర్యములు, పని చేసే ప్రాంతము మొదలైనవేవి వారికి అనుకూలంగా లేవు. మరియు ఎంత కష్టపడి పనిచేసినా చెల్లించే వేతనాలలో కూడా చాలా వ్యత్యాసము ఉండేది. ఈ వివక్షతను నిరసిస్తూ 1857 మార్చి 8న వారు నొక నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ నిరసన సెగ ప్రపంచంలోని ఇతర దేశాల్లో మహిళా కార్మికులకు కూడా తాకింది. దీని ఫలితంగా 1910లో కోపెన్ హగీన్‌లో జరిగిన ఒక సోషలిస్ట్ మీటింగ్‌కు 17 దేశాల నుండి 100 మందికి పైన మహిళా ప్రతినిధులు హాజరయ్యారు.

1917 మార్చిలో రష్యాలోని సెయింట్ పీటర్స్ బార్గ్‌లో అధికారిక మహిళా దినోత్సవం జరిగింది. అదే సమయంలో ఆహారము, శాంతి (బ్రెట్ అండ్ పీస్) అనే నినాదంతో ప్రభుత్వానికి రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా ఉద్యమించి

నాలుగు రోజుల పాటు సమ్మె నిర్వహించారు. చివరకు ప్రభుత్వాలు దిగివచ్చి వారి డిమాండ్‌లను ఆమోదించడంతో పాటుగా మహిళలకు కూడా ఓటు హక్కును కల్పించడము జరిగింది.

ఆ తరువాత దశాబ్దాల తరబడి ప్రపంచ వ్యాప్తంగా మహిళా సాధికారత  కోసం ఉద్యమాల ఫలితంగా ఐక్యరాజ్య సమితి వారు 1975వ సం॥ను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంవత్సరముగా ప్రకటించింది. ఆ రోజు నుండి మహిళా విజయానికి మైలురాయిగా ప్రతి సంవత్సరము మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు. భారత్‌తో సహా 100కువ పైగా దేశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం  రోజున ప్రపంచ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు ర్యాలీలు నిర్వహించబడతాయి. ఆ రోజున ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, వాణిజ్య, సామాజిక మొదలగు రంగాల్లో మహిళలు సాధించిన ప్రగతిని కొనియాడతారు. అంతే కాక ఇంకా ఏయే రంగాలలో మహిళలు వెనకబడి వున్నారో ఎక్కడ వివక్షతను ఎదురు కొంటున్నారో గుర్తించి వానిని సమర్ధవంతంగా ఎదుర్కొనుటకై పాటించవలసిన విధివిధానాలను చర్చించి ఒక దిశ నిర్ధేశం చేస్తారు. ఆ విధంగానే 2019వ సం॥ను బ్యాలన్స్ ఫర్ బెటర్ (మంచి కోసం సమతుల్యత) అనే నినాదంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారు. మనం సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందిన కూడా లింగ సమానత్వం సాధించినప్పుడే పూర్తి అభివృద్ధి సాధ్యమని తలంచి “లింగ సమనత్వము’ కోసం కృషి చేస్తున్నారు.

**భారతదేశంలో మహిళల పరిస్థితులు :-**

భారతదేశంలో మహిళల పరిస్థితులు ఎప్పటికప్పుడు అందోళనలు కలిగిస్తూనేవున్నాయి. గత కొన్ని వేల సంవత్సరాల నుండి భారతీయ మహిళా హోదాలో అనేక మార్పులకు లోనవుతూ ఉన్నాయి.

పునరాతన కాలంలోని భారతీయ మహిళలు జీవితంలో కొన్ని రంగాలలో పురుషులతో పాటుగా సమానమైన హక్కులు, హోదాను అనుభవించారు. తరువాత 500 బిసి కాలం నుండి వారి హోదా పతనం అవుతూ వచ్చింది. మద్యయుగ కాలంలో వారి హోదా పూర్తిగా క్షీణించింది. సమాజంలోని కొన్ని వర్గాలు ప్రాంతాలలో బాల్య వివాహాలు వితంతు వివాహాంపై నిశేదం లాంటివి వారి జీవితంలో భాగాలయ్యాయి. మరి కొన్ని ప్రాంతాలలో బహు భార్యత్వము మరియు దేవదాసిలు మరియు ఆలయ స్త్రీలపై అత్యాచారాలు పెరిగిపోయాయి. 19వ శతాబ్దంలో ఇలాంటి సాంఘీక దురాచారాలను రూపుమాప డానికి కందుకూరి విరేశలింగం పంతులు, రాజరాంమోహన్ రాయ్ లాంటి ఎంతో మంది సంఘ సంస్కర్తలు కృషి చేస్తూ మహిళా ఉద్దరణ కార్యక్రమాలను చేపట్టారు. దీని ఫలితంగా భారదేశంలోని మహిళల పరిస్థితులలో కొంచెము కొంచెము మార్పులు చెందాయి.

ముఖ్యంగా భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తరువాత భారతీయ మహిళా హోదా చాలా మెరుగుపడిందని చెప్పవచ్చు. క్రమక్రమంగా స్త్రీలు కూడా పురుషులతో పాటుగా సమాన హక్కులను అనుభవించసాగారు. మన భారత రాజ్యంగంలో కూడా స్త్రీలకు పురుషులతో సమానమైన హక్కులు గౌరవము వివక్షతల నుండి స్వేచ్ఛా పరిపాలన అధికారాలను కల్పించింది. దీని వల్ల విద్యా, వైద్యం సరియైన పోషణ సమాన వేతనం లాంటివి మొదలగు విషయాలలో మహిళలకు అవకాశాలు మెరుగుపడ్డాయి. వచ్చిన అవకాశాలన్ని



అందిపుచ్చుకున్న భారతీయ మహిళలు అన్ని రంగాలలో ప్రతిభాపాటవాలను చాటుకున్నారు. అంతేకాక దేశంలోనే అత్యున్నత పదవులైన రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ప్రతిపక్షనేత, స్పీకర్, గవర్నర్, కీలక కేంద్ర మంత్రి మరియు రాష్ట్ర ముఖ్య మంత్రి పదవులను ఎంతో బాధ్యతాయుతంగా చేపట్టి ఆ పదవులకే వన్నే తెచ్చారు.

దేశ జనాభాలో దాదాపు సగము ఉన్న మహిళలకు మాత్రము అన్ని రంగాలలో సమాన అవకాశాలను కల్పించలేక పోతున్నాము. కొన్ని రంగాలలో వారు తీవ్ర వివక్షతను ఎదుర్కొవలసి వస్తుంది. ప్రభుత్వం వారికి సమాన అవకాశాలు కల్పించినా కూడా వాటిని అందిపుచ్చుకోవడంలో వారి చాలా ఇబ్బందులను ఎదుర్కొలసి వస్తుంది. అంతేకాక కీలకమైన నిర్ణయాలు తీసుకొని అమలు చేయవలసిన జాతీయ రాజకీయాలలోనే మహిళల కొరత ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో కనీసం 48% ఉన్న మహిళలు పార్లమెంట్‌లో 12% మాత్రమే, ప్రభుత్వ రంగాలలో 33% నుంచి 50% వరకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినా కూడా అందరు మహిళలు పూర్తి అధికారాలను అనుభవించలేక పోతున్నారు.

ఎన్ని కఠినమైన చట్టాలు, శాసనాలు చేసినా కూడా నేటి సమాజంలో స్త్రీకి పూర్తి రక్షణ కల్పించలేక పోతున్నాము. నేటికి భారతీయ మహిళలు అనేక రకాలైన లైంగిక వేధింపులు, గృహహింస, వరకట్న వేధింపులు, అబార్షన్‌లు, ఆసిడ్ దాడులు లాంటి ఎన్నో వేధనలకు అనునిత్యం గురి అవుతునే ఉంది. మన దేశంలో ప్రతి 3 నిమిషాలకు ఒక మహిళపై దాడులు జరుగుతున్నాయి. ప్రతి రోజు కనీసం 150 నుంచి 200 మంది స్త్రీలు అత్యాచారాలకు గురి అవుతున్నారు. కాని 100 మంది రేపిస్టులలో కనీసం 20 మంది రేపిస్టులకు కూడా శిక్షలు పడడము లేదు. దాదాపు 70% మంది మహిళలు తమ 17వ సంవత్సరం నుండి జీవిత కాలంలో ఏదో ఒక రకమైన హింసకు లోనవుతూనే ఉన్నారు. ఎన్.సి.ఆర్.డి. లేక్కల ప్రకారం 2011లో 2,28,650 కేసులు మహిళలపై దాడులు జరిగిన కేసులు నమోదు అయితే అవి 2011 నాటికి 3,38,954కి పెరిగాయి. పిండ దశ నుండి కాలే చితి వరకు స్త్రీకి భద్రత కరువై భారతీయ సమాజంలో మహిళలు ఉన్నారన్నదే చాలా విషాదకరమైన విషయము.

ఒక ప్రక్క భారతీయ మహిళలు అత్యాంత శక్తివంతమైన యుద్ధ విమానాలను నడుపుతూ దేశ రక్షణకై ఉగ్రవాదుల స్థావరాలను మట్టుపెడుతుంటే మరియొక్క వైపు పట్టపగలు నడిరోడ్డుపైన మన మహిళలు ప్రేమోన్మాదుల చేతిలో ఆసిడ్ దాడులకు, కత్తిపోటులకు గురి అయి నడి రోడ్డుపై సమాజం సాక్షిగా చావు, బ్రతుకుల మధ్య పోరాడటం నిజంగా మన జాతికి పట్టిన దుస్థితి.



అవేకాక ముక్కుపచ్చలారని ఎంతో మంది చిన్నారులు కామాందుల చేతిలో నాశనమైపోతున్నారు. స్త్రీని దేవతగా పూజించే సాంప్రదాయం సంస్కృతి కలిగిన మన దేశంలో స్త్రీల పరిస్థితి ఇంత దయనీయముగా ఉండటం సబబుగానే ఉందా ఒక్కసారి ఆలోచించండి. సభ్యత, సంస్కర భావాలు లేని సమాజంలో ఎన్ని కఠినమైన చట్టాలు చేసిన, శాసనాలు వ్రాసినా ప్రయోజనం లేదు. స్త్రీని దేవతగా పూజించాల్సిన అవసరము లేదు సాటి మనిషిగా గుర్తించండి చాలు. ప్రతి సమాజము, కుటుంబము, తల్లిదండ్రులు వావరి భావితరాలకు ఇవ్వవలసింది ధనం, ఆస్తిపాస్తులు కాదు విద్యా, విజ్ఞానంతో పాటుగా సంస్కారము మంచి గుణము నైతిక విలువలు, ప్రమాణాలు చిన్నప్పటి నుంచే భోదించాలి. ఆడపిల్లకు ఎలాగైతే నిత్యం జాగ్రత్తలు చెబుతామో మగ పిల్లలకు కూడా మంచి, చెడు, స్త్రీల పట్ల గౌరవము వారితో మెలగవలసిన తీరు నిత్యం భోదిస్తునే ఉండాలి. అప్పుడే సమాజంలో మహిళలకు రక్షణ లభిస్తుంది.

మేధావులు రాజకీయ వాదులు, రచయితలు, సంఘ సంస్కర్తలు కూడా ఈ విషయాన్ని గుర్తించి వారి వారి భాధ్యత లను సక్రమంగా నిర్వహిస్తూ మహిళలను కూడా జాతి ప్రగతిలో భాగస్వామిని చేయాలి.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో....

**వి. విజయలక్ష్మి**

జె.ఆర్.పి., సిడబ్యూసిడి, టి.ఎస్.ఐ.ఆర్.డి.





# బొట్టు బొట్టు ఒడిసిపడితే...?

భూగర్భ జలాలు అడుగంటిన గ్రామాల్లో మంగళగూడెం(ఖమ్మం రూరల్‌మండలం) ఒకటి. 2009లో ఆక్కడ రైతులు సాగు చేయాలంటే చాలా కష్టాలు పడేవారు. వానలు పడినపుడు మిర్చి పండించినా ఎకరాకు 7 క్వింటాలు కూడా దిగుబడి వచ్చేది కాదు. ఇక కూరగాయలు పండించాలంటే సాగునీరు లేదు. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో జాగృతి స్వచ్ఛంద సంస్థ ఈ ప్రాంతంలో రైతుల భాగస్వామ్యం తో జలసంరక్షణ పనులు మొదలుపెట్టారు.

మంగళగూడెం రైతులను ఐక్యపరిచి జల సంరక్షణపై అవగాహన కల్పించి వాననీటిని చెక్‌డ్యామ్‌లు, రాతికట్టల ద్వారా భూమిలోకి ఇంకింపచేసే పద్ధతులు వివరించారు. కోన వెంకటేశ్వరరావు ఛైర్మన్‌గా వాటర్‌షెడ్ గ్రామాభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు.

**జలసంరక్షణ ఇలా:**

మంగళగూడెం వాటర్‌షెడ్ పరిధిలో 200 ఎకరాలు సాగులోకి వచ్చింది. వరి, మిర్చి, కూరగాయలు సాగు చేస్తున్నారు. గతంలో పది క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చిన మిర్చి వాటర్‌షెడ్ కార్యక్రమం అనంతరం భూగర్భ జలాలు పెరగడంతో 20 క్వింటాళ్లు దిగుబడి వస్తోంది.

గుట్టల కింద కందకాలు, ఫారంపాండ్స్ నిర్మాణంలో 60 శాతం ప్రజలు శ్రమదానం చేసి పనులు పూర్తిచేశారు. 400 బావులు నిండాయి. వేసంగిలో కూడా సాగునీటికి లోటు లేదు. వ్యవసాయ భూముల ధరలు పెరిగాయి. సాగుభూమి విస్తీర్ణం 80 ఎకరాలు పెరిగింది.

**సామాజిక మార్పు :**

వాటర్‌షెడ్ కార్యక్రమంలో భాగంగా భూమి లేని పేదలు 250 మందికి జీవనోపాధుల మెరుగుదలకు నాబార్డ్ ద్వారా రుణాలిచ్చారు. వీటితో కిరాణాషాపులు, పశుపోషణ, బార్బర్ షాపులు పెట్టుకొని సుస్థిర జీవితం గడుపుతున్నారు. భూగర్భజలాలు పెరగడంతో భూముల విలువ పెరిగింది. 2008లో ఎకరం రూ. 2 లక్షలున్న భూమి నేడు రూ. 12 లక్షల ధర పలుకుతోంది. ప్రజల ఆర్థిక స్థితిగతులు మారాయి. ప్రధాన పంటలతో పాటు నిమ్మ, జామ తోటలు పెంచుతూ అదనపు ఆదాయం పొందుతున్నట్లు వాటర్‌షెడ్ కమిటీ ఛైర్మన్ కోన వెంకటేశ్వర్లు అన్నారు. దిగుబడులు పెరగడంతో 5 రైతు క్లబ్‌లు ఏర్పాటయ్యాయి.

**ఇవీ ఫలితాలు**

**1,** చెక్‌డ్యామ్‌ని నిర్మించడంతో పై నుండి వచ్చే వాగు నుండి నీళ్లు నిలిచి, అరవై ఎకరాలకు తేమ అందుతోంది. గతంలో బోరు వేసినా నీరు పడక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న సిరికొండ రాములు నేడు తన రెండు ఎకరాల్లో నాలుగు రకాల పంటలు పండిస్తూ సంతోషంగా జీవిస్తున్నాడు.

2, జల సంరక్షణ వల్ల పొలాలకు సాగు నీరుతో పాటు ప్రజలకు తాగునీరు కూడా లభ్యమవుతోంది. “750 కుటుంబాలకు ప్రతీ రోజు మంచి నీరు అందుతుంది. మేమంతా శ్రమదానం చేసి వాలు కట్టలు, రాతికట్టలు నిర్మించడం వల్ల నేడు భూగర్భ జలాలు పెరిగి సాగునీటికి, తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంది” అంటారు రైతు బుర్రా సీతయ్య.

3, సాగు నీరు అందడంతో కరవును జయించిన రైతులు పాడి,పంటలతో సుస్థిర ఆదాయం పొందుతున్నారు.

**ఇవీ ఫలితాలు..**

1, నీటి జాడ లేక కరవుతో అల్లాడిన ఈ గ్రామం నేడు పచ్చగా మారింది. రైతులంతా గుట్టల మీది నుండి వచ్చే వర్షపు నీటిని నిలువచేసుకోవడానికి తమ పొలంలో చిన్న నీటి కుంటలు తవ్వుకుంటారు.

2, ఎండాకాలంలో కూడా, పొలంలో పశువులకు, పక్షులకు దాహం తీర్చడానికి, కూరగాయలు, పండ్ల తోటల సాగుకు, నీటికుంటలు ఉపయోగపడుతున్నాయి.

3, దిగుబడులు పెరిగి రైతులు సుస్థిర జీవనోపాధులు పొందుతున్నారు.

**కె.శ్యామ్‌మోహన్ రావు**




# పర్యావరణం - సుస్థిర అభివృద్ధి

## (Sustainable Development)

పర్యావరణ విధ్వంసం లేకుండా జరిగే ఆర్థికాభివృద్ధిని సుస్థిర అభివృద్ధి అంటారు.

అంతర్జాతీయ ప్రకృతి సహజ వనరుల పరిరక్షణ సంఘం సంరక్షణ అభివృద్ధి విధానాల్లో భాగంగా 1980లో సుస్థిర అభివృద్ధి అనే భావనను ప్రకటించింది. ఈ పదం బ్రట్‌లాండ్ కమీషన్ నివేదిక(1987) ద్వారా వ్యాప్తిలోకి వచ్చింది.

**నిర్వచనాలు**

- వర్తమాన అవసరాలను తీర్చుకుంటూ భావితరాల అవసరాలను తీర్చుకోవడంలో రాజీలేని అభివృద్ధిని సుస్థిరాభివృద్ధి అంటారు.
- భవిష్యత్ తరాల సంక్షేమం దెబ్బతినకుండా ప్రస్తుత తరాల అవసరాలను తీర్చుకోవడమే సుస్థిరాభివృద్ధి అని బ్రట్‌లాండ్ కమిషన్ నిర్వచించింది.
- సుస్థిర అభివృద్ధి బావితరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుంటుంది.
- మానవాభివృద్ధిని పెంచే కారకాలను తెలుపుతుంది.
- వనరుల వినియోగం, పుఃకల్పనల సమతౌల్యతను తెలుపుతుంది.
- అభివృద్ధి వ్యూహాలు, సమాజం మధ్య సంబంధాలను పేర్కొంటుంది.
- ఆర్థికాభివృద్ధి, పర్యావరణం మధ్య సంబంధాల కొనసాగింపును వివరిస్తుంది.
- అభివృద్ధిని సుస్థిరంగా కొనసాగించే విధానాన్ని తెలుపుతుంది.
- ఆర్థిక వ్యవస్థ, పర్యవరణం, సమతౌల్యత మధ్య సంబంధాలను పేర్కొంటోంది.
- ప్రకృతి వనరులు, మానవ వనరుల మధ్య సమతౌల్యత విధానాలను వివరిస్తుంది.
- సుస్థిరఅభివృద్ధి ప్రాధాన్యత దృష్ట్యా ఐరాస 2005-15 దశాబ్దాన్ని 'సుస్థిర అభివృద్ధి కోసం విద్య'గా ప్రకటించింది.

**సుస్థిర అభివృద్ధి భావన, పర్యావరణ కొనసాగింపు వృద్ధి**

- అభివృద్ధిలో ఆర్థిక, సామాజిక, పార్యవరణ కోణాల మధ్య సమతౌల్యం ఉండాలని సుస్థిర అభివృద్ధి తెలుపుతుంది.
- సుస్థిర అభివృద్ధికి సంబంధించిన 3 ప్రధాన విభాగాలు
- – సమాజ వ్యవస్థ, పర్యావరణ వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ, ఇవి పరస్పరం ఆధారపడి ఉంటాయి.

**సుస్థిర అభివృద్ధి విధానాలు లక్ష్యాలు**

- పేదరికాన్ని తగ్గించడం.
- వృద్ధి/ఆదాయాల్లో పెరుగుదల
- సబ్సిడీలను తొలగించడం
- అభివృద్ధి కొనసాగింపు
- ఆర్థిక ప్రోత్సాహకాలు
- క్షీణించే వనరుల నియంత్రణ
- క్రమబద్ధీకరణ విధానాలు
- జీవవైవిధ్య రక్షణ
- మేథోసంపత్తి హక్కుల విస్తరణ
- మార్కెట్ ఆధారిత వ్యూహాలు

**సుస్థిర అభివృద్ధి - ప్రాధాన్యం**

- పర్యావరణ పరిరక్షణ దృక్పదాన్ని పెంచుతుంది.
- నవకల్పనలకు ప్రోత్సాహం కల్పిస్తుంది.,
- ఆర్థిక కార్యకలాపాలకు పరిమితి విధిస్తుంది.




- పాలనలో ప్రభుత్వ చర్యలు, విస్తరణ ప్రాధాన్యతను పెంచుతుంది.
- ఆర్థికాభివృద్ధికి నూతన నిర్వచనం ఇస్తుంది.
- వనరుల సంరక్షణ, పుణ:సృష్టిని ప్రోత్సహిస్తుంది.
- జీవవైవిధ్య రక్షణకున్న ప్రాధాన్యాన్ని తెలుపుతుంది.
- అభివృద్ధిలో ఆర్థిక, సామాజిక, పర్యావరణాల సమతౌల్యాన్ని తెలుపుతుంది.
- ప్రకృతికి ప్రాధాన్యం ఇస్తుంది.
- భవిష్యత్ తరాల అభివృద్ధికి చర్యలను సూచిస్తుంది.

**సుస్థిర అభివృద్ధి – పర్యావరణం**

- నిలకడైన అభివృద్ధి అనే భావన ఒక దేశ పర్యావరణ వ్యవస్థకు సంబంధించి ఈ భావనను ప్రపంచంలోని అన్ని దేశాలు ప్రధాన ఆశయంగా భావిస్తున్నాయి
- అంతర్జాతీయ ప్రకృతి సహజ వనరుల పరిరక్షణ సంఘం 1980లో ఈ భావనను ప్రధానమైందిగా పేర్కొంది.
- నిలకడైన అభివృద్ధిలో వ్యవసాయం ప్రధాన భూమిక పోషిస్తుంది.
  1. అర్థశాస్త్రవేత్తలు వ్యవహరించే భావన
  2. పర్యావరణ జీవశాస్త్రజ్ఞులు వ్యక్తపరిచే భావన
- ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం నిలకడైన అభివృద్ధి అనేది ఆర్థిక ఉత్పాదకత, ఆదాయం, వినియోగాలకు సంబంధించిన దీర్ఘకాల నిశ్చలతకు చెందుతుంది.
- పర్యావరణ జీవశాస్త్రజ్ఞుల అభిప్రాయంలో నిలకడైన అభివృద్ధి అంటే వృక్షజీవాల (చెట్లు, చేమలు, సమస్త జీవరాశులు) పరిరక్షణకు సంబంధించింది.
- నిలకడైన అభివృద్ధికి వివిధ దృక్కోణాలు ఉంటాయి. సాంకేతిక, ఆర్థిక, రాజకీయపరంగా చూస్తే–తమ అవసరాలను తీర్చుకోవడంలో ముందు తరాలవారి శక్తి సామర్థ్యాలు అనే అంశంతో ఎలాంటి రాజీపడక ప్రస్తుత అవసరాలను తీర్చగలిగేదే సుస్థిర అభివృద్ధి.
- ఆర్థిక, పర్యావరణపరమైన ఇతర ప్రమాణాలు, లక్ష్యాలను పరిగణనలోకి తీసుకునే ఆచరణబద్ధమైన నిర్వచనం ప్రకారం నిలకడైన అభివృద్ధి అంటే 'సాంఘిక సమానత్వం'. దీర్ఘకాలంలో సహజ వనరుల సంపదకు, స్వచ్ఛమైన వాతావరణానికి ఎలాంటి భంగం కలగకుండా చూడటం, మానవ అవసరాల లక్ష్యాలను సంతృప్తికరంగా తీర్చడం తో కూడుకున్న అభివృద్ధి కార్యక్రమాల జాబితానే నిలకడైన అభివృద్ధి అంటారు.
- సరళీకృత ఆర్థిక విధానం అమలవుతున్న భారత్ లాంటి దేశానికి నిలకడైన అభివృద్ధి భావన చాలా ఉపయుక్తమైంది.
- జీవరాశులు తమ జీవన ప్రక్రియలను సక్రమంగా నిర్వర్తించు కోవడానికి ఉపయోగపడే గాలి, నీరు, కాంతి, ఉష్ణం మొదలైనవి ఉండే పరిసరాలనే పర్యావరణం అంటారు.
- మొట్టమొదటి పర్యావరణ పరిరక్షణసమావేశం 1972

జూన్ 5న స్వీడన్‌లోని స్టాక్‌హోమ్‌లో జరిగింది.

- 1972లో ఐక్యరాజ్యసమితి బ్రెజిల్‌లో నిర్వహించిన 'మానవుడు–పర్యావరణం' అనే అంతర్జాతీయ సమావేశంలో 116 దేశాలు పాల్గొన్నాయి.
- సెప్టెంబరు 16ను ఓజోన్ పరిరక్షణ దినంగా ప్రకటించారు.
- 1992లో బ్రెజిల్‌లోని రియోడిజనీరోలో ప్రపంచ ధరిత్రీ సమావేశం జరిగింది.
- గ్రీన్ పిన్ ఉద్యమం మొదట జర్మనీలో ప్రారంభమైంది.
- 'Think globally - Act locally'–ఇది పర్యావరణానికి సంబంధించిన నినాదం
- జాతీయ వ్యవసాయ కమిషన్ 1976లో సామాజిక వనాలను పెంచడం అత్యవసరమని సిఫారసు చేసింది.

**పర్యావరణ యాజమాన్యంలో అభివృద్ధి ప్రయోజనాలు**

- జీవ వైవిధ్యం వాతావరణ సమతౌల్యాన్ని కాపాడుతుంది.
- జీవుల్లోని వైవిధ్యం మానవాళికి కావాల్సిన ఆహారం, వస్త్రాలు, నివాసం, ఔషధాలు, ప్రోటీన్లు, ఎంజైమ్‌లు మొదలైనవి సమకూరుస్తుంది.
- అడవుల నుంచి విలువైన కలప లభిస్తుంది.
- అడవులు మన దేశ శక్తి అవసరాలను 40% తీరుస్తున్నాయి. కలప ద్వారా లభించే ఇంధన వనరులు రూ. 400 కోట్లకు పైగా ఆదాయాన్ని స్తున్నాయి.
- పశువులకు కావాల్సిన పశుగ్రాసం అవసరాలను 25% వరకు తీరుస్తున్నాయి
- మానవులకు కావాల్సిన ఆహారధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెలు మొదలైనవి లభిస్తున్నాయి. అన్ని పరిశ్రమలకు కావాల్సిన ముడిపదార్థాలు లభ్యమవుతున్నాయి.
- అడవి నుంచి లభించే కలప గుజ్జు కాగితం పరిశ్రమలో న్యూస్‌ప్రింట్ తయారీలో ఉపయోగపడుతుంది.
- భారత ప్రభుత్వం 1991ని భారత సందర్శన సంవత్సరంగా ప్రకటించింది.
- నిరంతర సుస్థిర అభివృద్ధి వల్ల ఆ ప్రాంత ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి.
- పర్యాటకులను విశేషంగా ఆకర్షించి వారి అవసరాలు తీర్చేందుకు తగినంత కృషి చేస్తే దేశానికి ఆదనపు ఆదాయం లభిస్తుంది.
- పర్యావరణాన్ని రక్షించడానికి పర్యాటక కార్యక్రమాన్ని ఆధారంగా చేసుకోవాలి.
- సముద్రంలో నివసించే జంతువుల నుండి సూక్ష్మ జీవనాశక, వైరస్ నాశక పదార్థాలు లభిస్తాయి.

**పర్యావరణ అభివృద్ధి – లక్ష్యాలు**

- కింది పర్యావరణ సూత్రాలను అమలు చేయడం ద్వారా స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించవచ్చు.
- వాయు, జల, శబ్ద కాలుష్యం జరగకుండా పర్యావరణాన్ని కాపాడాలి.
- పరిశ్రమలు, వాహనాల నుంచి విడుదలయ్యే విష వాయువులను నియంత్రించాలి.
- పర్యావరణంలో లభించే సహజ వనరులన్నింటిని చాలా పరిమితంగా ఉపయోగించుకోవాలి.
- శక్తి, ఇంధన వనరులను పొదుపుగా వాడుకోవాలి.
- అగ్ని ప్రమాదాలు వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- పునరుజ్జీవన వనరులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.





మనసుకు ఆహ్లాదం కలిగించేలా తీర్చిదిద్దాలి. వాటిని సంరక్షించాలి.

- వన్యప్రాణులతో కూడిన నివాస స్థలాలు కూడా ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. వాటిని సహజ సిద్ధంగా నెలకొల్పి, సందర్శకులను ఆకట్టుకునేలా చర్యలు తీసుకోవాలి.
- సుస్థిర అభివృద్ధితో కూడిన పర్యవరణ విఘాత రహిత కార్యక్రమాలు అమలుచేస్తూ పర్యావరణ నాణ్యతను మెరుగుపరచాలి.
- జీవావరణ సరిహద్దులను, వాటి అంతర ధర్మాలను గుర్తించాలి.
- మానవ కార్యక్రమాలను ప్రాకృతిక చక్రియాలతో మమేకం చేయాలి.
- సమానత, సాంఘిక ధర్మాలు పాటించేలా చూడాలి
- సుస్థిర అభివృద్దితో పాటు మానవుని కనీస అవసరాలు తీర్చాలి.

**సుస్థిర అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- పర్యావరణ కేంద్రాల వద్ద పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- అన్ని తరగతుల పర్యాటకులకు ప్రయాణ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలి.
- విదేశీ లేదా దూరప్రాంత పర్యాటకులకు ఆహారం, విశ్రాంతి గృహాలు అందుబాటులో ఉండాలి.
- చారిత్రాత్మక కట్టడాలు కాలుష్య ప్రభావానికి లోనుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- యాత్రికులకు పుణ్యక్షేత్రాలు, మసీదులు, చర్చిలకు సంబంధించిన పవిత్రతను వివరించాలి.
- పర్యాటక ప్రక్రియను విస్తృత సామాజిక అవగాహన, ప్రజల సహకారంతో అభివృద్ధిపరచాలి.
- పర్యాటక ప్రాంతాల్లోని స్థానిక ప్రజలకు, స్థానిక వ్యాపారవేత్తలకు సంబంధం నెలకొల్పాలి.
- సంప్రదాయ, వారసత్వ వనరుల పర్యవేక్షణకు తగిన వైజ్ఞానిక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.
- సహజమైన జలాశయాలు, ఉద్యానవనాలు, తోటలు

**సుస్థిరాభివృద్ధి – 17 లక్ష్యాలు (2015–30)**

ఐక్యరాజ్య సమితి 2015 సెప్టెంబరులో జరిగిన సదస్సులో 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ప్రకటించింది (సహస్రాబ్ది లక్ష్యాలు సాధిచిన విజయాలతో వాటిని 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలుగా పునర్వ్యవస్థీకరించారు.) 2000–15లో నిర్ణయించిన ఎనిమిది సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఐరాస 2015–30కి నిర్దేశించిన 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను కింద చూడొచ్చు.

**సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు (2015 – 30 )**

1. పేదరిక నిర్మూలన, 2. ఆకలి నిర్మూలన, 3.విద్యలో సమానత్వం, సమ్మిళిత కృషి, 4. లింగ సమానత, 5. దేశీయంగా, దేశాల మధ్య అసమానతలను తగ్గించడం, 6. జీవన ప్రమాణాలు, ఆరోగ్యం, సంక్షేమాన్ని సాధించడం, 7. సంపూర్ణ తాగునీటి కల్పన, పారిశుద్ధ్యం, నీటి నిర్వహణ, 8. ఆధునాతన శక్తి వనరుల అందుబాటు పెంపు, 9.సంపూర్ణ ఉపాధి, సమ్మిళిత వృద్ధి, 10. పారిశ్రామికీకరణ, నూతన, ఆవిష్కరణలు, మౌలిక వసతులు, 11. గ్రామీణ పట్టణాల రక్షిత చర్యలు, 12. సుస్థిర ఉత్పత్తి, వినియోగం పెంపు, 13. యు ఎన్ ఎఫ్ సి సి సి ఫోరం ఒప్పందాల అమలు, 14. సముద్రాలు, వాటి ఉత్పత్తుల రక్షణ, 15. జీవ వైవిధ్యం రక్షణ, 16. సమన్యాయం మెరుగైన సమాజాలను వృద్ధి చేయడం, 17. సుస్థిరాభివృద్ధికి ప్రపంచ భాగస్వామ్యాల ఆధారంగా సమర్ధ విధానాలను అమలు చేయడం.

**మహేశ్వరి పెంద్యాల**
టి.ఎస్.ఐ.ఆర్.డి

# కేంద్ర ఆర్థిక సంఘం గ్రాంట్లు

## భారత రాజ్యాంగములో నిధుల సంక్రమణ అంశాలు




**అధికరణము. 275:**

కేంద్ర ప్రభుత్వం, విభిన్న రాష్ట్రాలకు విభిన్న మొత్తాలు విడుదల చేయవచ్చు:

అధికరణము 275 ప్రకారము కేంద్రం నుండి కొన్ని రాష్ట్రాలకు నిధులు మంజూరు-సహాయము అవసరమున్న రాష్ట్రాలకు ప్రతి సంవత్సరము, పార్లమెంటు చేసిన చట్టం ద్వార, పార్లమెంటు నిర్ణయించిన మేరకు, కేంద్ర ప్రభుత్వ సంచిత నిధుల నుండి సహాయ గ్రాంటు కేంద్ర ప్రభుత్వ అందించవచ్చును. వివిధ మొత్తాలను వేర్వేరు రాష్ట్రాల కోసం స్థిర పంపిణీకి నిర్ణయం చేయవచ్చును.

**అధికరణము. 280:**

రాష్ట్రపతి, రాజ్యాంగం అమలు లోకి వచ్చిన రెండేండ్ల లోపు, ఆ తర్వాత ప్రతి ఐదు సంవత్సరముల గడువు ముగిసేలోగా, లేదా అధ్యక్షులు అవసరమని భావించిన పక్షంలో అంతకు ముందే, ఒక ఆర్థిక సంఘం (కమీషన్) ను ఏర్పాటు చేయాలి. దానికి చైర్మన్, మరో నలుగురు సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు

అధ్యక్షుడికి ఈ క్రింది విధంగా సిఫారసులను చేయడం ఆర్థిక సంఘం విధి.

- కేంద్ర, రాష్ట్రాల మధ్య నిధులు పంపిణీ అనేది పన్ను వసూలు నికర ఆటుపోట్లు, లేదా ఈ అధ్యాయం కింద వాటి మధ్య విభజించడానికి, అటువంటి ఆటుపోట్లకు ఆయా వాటాల రాష్ట్రాల మధ్య
  కేటాయింపు తగిన మూల సూత్రము లేక అభిప్రాయము తెలుపుట.
- భారతదేశ సమైక్యనిధి నుంచి రాష్ట్రాల రాబడులకు సాయంగా ఉన్న నిధుల గురించి నిర్దేశించే సూత్రాలు
- రాష్ట్రంలో పంచాయితీల వనరులను అనుబంధించడానికి ఒక రాష్ట్రం యొక్క ఏకీకృత నిధిని పెంపొందించడానికి అవసరమైన చర్యలు ఆధారంగానే రాష్ట్ర ఆర్థిక కమీషన్ చేసిన సిఫార్సులు.

భారత దేశములో మొదటి కేంద్ర ఆర్థిక సంఘం 1951 లో వేయబడినది. కాని మొదటి ఆర్థిక సంఘం నుండి 9 వ ఆర్థిక సంఘం వరకు వాటికి ఇవ్వ బడిన సూచనలు నిబంధనలు కేవలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధుల పంపిణీ గురించి మాత్రమే ఉండేవి. అప్పటికి దేశములో రాజ్యాంగ ప్రతిపత్తి కలిగిన ప్రభుత్వాలు రెండే, అవి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందుకే 9 వ కేంద్ర ఆర్థిక సంఘం వరకు, వేయబడిన 9 కేంద్ర ఆర్థిక సంఘాలు, స్థానిక సంస్థలకు నిధుల కేటాయింపు చేయలేదు సరికదా వాటి జోలికి కూడా పోలేదు. 73వ రాజ్యాంగ సవరణకు ముందు గ్రామపంచాయతీలు, పంచాయతీ సమితీలు / బ్లాకులు (ఇవే మన రాష్ట్రంలో 1986 లో మండల పరిషత్‌లుగా మారాయి) మరియు జిల్లాపరిషత్తులు, స్థానిక ప్రభుత్వాలుగా మనుగడలో ఉన్నా వాటికి ప్రభుత్వ హెూదా గాని రాజ్యాంగ ప్రతిపత్తి గాని లేదు.

73వ రాజ్యాంగ సవరణ తరువాత పరిస్థితులు మారాయి, స్థానిక సంస్థలుగా పేరు ఉన్న గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు మరియు జిల్లా పరిషత్తులు కాస్త స్థానిక ప్రభుత్వాలు మారిపోయాయి. ఎందుకంటె అధికరణం 243కు సవరణ చేసి వాటికి రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించారు.

ఆ తరువాత వేయబడిన పదవ కేంద్ర ఆర్థిక సంఘం, రాష్ట్రపతి జారీచేసిన సంఘం నియామక ఉత్తర్వులో సూచలను నిబంధనలు ఏమి లేకున్నా కూడా, ప్రత్యేకించి పంచాయతీ రాజ్ సంస్థలకు మరియు మునిసిపాలిటీల కొరకు రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులను కేటాయిస్తు సిఫారసు చేసింది.

పదవ ఆర్థిక సంఘం, నివేదిక ప్రకారము దేశంలోని మొత్తం స్థానిక సంస్థలకు, 1971 సంవత్సరము జనాభ లెక్కల

ప్రకారము తలా ఒక్కంటికి రూ.100 చొప్పున లెక్కించి తేది 1/4/1996 నుండి మొదలైన ఆర్థిక సంవత్సరము నుండి నాలుగు సంవత్సరాలు రూ. 4,380.93 కోట్లు. అలాగే దేశంలోని పురపాలక సంఘాలకు రూ. 1000 కోట్లు మంజూరు చేయాలని సిఫారసు చేసారు. దానికి కేంద్ర ప్రభుత్వము ఆమోదించి నిధులు కూడా విడుదల కూడా చేయనైనది.

పదవ ఆర్థిక సంఘం కేవలము జనాభా ప్రాతిపదికన నిధుల పంపిణీకి సిఫారసు చేసినది. దాని తరువాత వచ్చిన 11వ ఆర్థిక సంఘం నిధుల పంపిణీకి దిగువ చూపిన వాటిని పరిగణనలోకి తీసుకుంది. జనాభా లెక్కలను మాత్రం 1991 సంవత్సరము జనాభా ను ప్రామాణికంగా తీసుకుంది.

1. గ్రామీణ జనాభ. 40%
2. భౌగోళిక వైశాల్యము 10%
3. తలసరి వ్యవసాయ అధికాదాయము దూరం. 20%
4. స్వంత ఆదాయము పెంపు యత్నములు 10%
5. వికేంద్రీకరణ సూచి. 20%

పై ప్రామాణికాలతో 5 సంవత్సరములలో దేశవ్యాప్తంగా గల పంచాయతీరాజ్ సంస్థలకు రూ. 8,000/- కోట్లు అలాగే నగరపాలికలకు 20,000 కోట్లు విడుదల చేయుటకు 11వ ఆర్థిక సంఘం సిపారసు చేయనైనది.

ఈ సంఘం కొంత ప్రోత్సాహకాలను కూడా ప్రవేశ పెట్టింది. ప్రొత్సాహక గ్రాంటులు ఈ క్రింద వివరించి వాటిని పరిగణనలోనికి తీసుకోనైనది.

**ఆదాయ వనరులు**

1. పన్ను ఆదాయము పెరుగు దలకు 30%
2. పన్నేతర ఆదాయము 20%

**ఖర్చు నాన్ ప్లాన్**

1. వేతనము మరియు బత్తెములు 30%
2 వడ్డీలు 10%
3. సబ్సిడీలను తగ్గింపు 10%

12 ఆర్థిక సంఘం కూడా 11వ ఆర్థిక సంఘం పరిగణనలోకి తీసుకున్న ప్రామాణికాలను తీసుకున్నది కాని జనాభా లెక్కలను మాత్రం 2001 జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకుని నిధులను కేటాయింపుకు సిఫారసు చేసింది

పంచాయతీలకు 20,000 కోట్లు, పురపాలక సంఘాలకు 5000 కోట్లు సిఫార్సు చేశారు. ఈ సంఘం పంచాయతీలకు విడుదలను దేనికి వినియోగించాలనేది కూడా సిఫారసు చేసింది. అందులో ముఖ్యమైనవి

నీటిసరఫరా పథకాలను నిర్వహించడం ప్రాధాన్యత నివ్వాలి.

నీటి సరఫరా నిర్వహ ఖర్చులో కనీసం 50% వినియో గదారుల నుండి వినియోగ రుసుములను వసూలు చేయాలి.

రాష్ట్ర ఆర్థిక సంఘం నియమించుటలో రాష్ట్రాలు ఆలస్యము చేయకూడదు.

13వ ఆర్థిక సంఘం కూడా నిధుల పంపిణీకి కొన్ని ప్రామాణికలా పాటించింది వాటిని దిగువ వివరించనైనది.

1. జనాభా ప్రాతిపదిక 50%
2. భౌగోళిక వైశాల్యము 10%
3. అత్యధిక తలసరది ఆదాయమనుం దూరం 10%
4. అదికారాల బదిలీ సూచిక 15%
5. షెడ్యూల్‌జాతుల/ షెడ్యూల్ తెగల జనాభ. 10%
6. ఆర్థిక సంఘం నిధుల వినియోగ సూచి. 5%

ఈ సంఘం నాలుగు రకాల గ్రాంటులను సిఫారసు చేసింది.

1. సాధారణ ప్రాథమిక గ్రాంటు
2. ప్రత్యేక ప్రాంత ప్రాథమిక గ్రాంటు
3. సాధారణ పనితీరు గ్రాంటు
4. ప్రత్యేక ప్రాంత పనితీరు గ్రాంటు

పంచాయతీల ఆర్థిక వ్యవస్థను బలోపేతము చేయుటకు కూడా కొన్ని సూచనలు చేసింది.

సర్వీసు చార్జీల చెల్లింపులు

అవసరమైన చట్టాలు చేయడం వలన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల భవనములపై వినియోగచార్జీలు విధించి వసూలు చేయుట. అంటె కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల భవనములను వినియోగచార్జీల పరిదిలోకి తీసుకురావడం. రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసిన మైనింగు రాయల్టీలను పంచాయతీలు పంచుట లేక కేటాయించుట.

దేశ వ్యాప్తంగా స్థానిక సంస్థలకు అనగా పంచాయతీరాజ్ సంస్థలకు కేటాయించుటకు సిఫారసు చేసిన మొత్తం దగువ చూపనైనది.

| గ్రాంటు పేరు | పం.రాజ్ | న॥ పాలికలు | ప్ర.ప్రాంత.గ్రాంటు |
|---|---|---|---|
| సాధారణ ప్రాథమిక గ్రాంటు | 56335.4 | | |
| ప్రత్యేక ప్రాంత ప్రాథమిక గ్రాంటు | 798.3 | | |
| సాధారణ పనితీరు గ్రాంటు | 29826.1 | | |

ప్రత్యేక ప్రాంత పనితీరు గ్రాంటు 63050.5 23111.0 1357.1

(అంకెలు కోట్ల రూపాయలు)

13వ ఆర్థిక సంఘం, స్థానిక సంస్థల కోసం, మొత్తం అవార్డు కాలానికి అంచనా రూ 87,519 కోట్ల , ఆర్టికల్ 275 కింద సాయంలో గ్రాంట్ గా మార్చడం కొరకు అవిభాజ్య పూల్ శాతాన్ని సిఫార్సు చేసింది.

అయితే పంపిణీ కోసం 2001 జనాభా డేటాను ఉ పయోగించారు.

14వ ఆర్థిక సంఘం.

దీని అవార్డు కాలము 2015-16 సంవత్సరం నుంచి ప్రారంభం కావడం మరియు 5 సంవత్సరాలపాటు 2019-20 వరకు కొనసాగుతుంది.

- తలసరి ప్రతి ఏడాదికి రూ .195 నుంచి రూ .1, 211
- సమగ్ర తలసరి ప్రతి ఏడాదికి రూ 488 నిధుల విడుదలకు ఫార్ములా ఈ క్రింద విధంగా సూచించారు.
- 2011 జనాభా మీద 90% ప్రామాణికం
- స్థానిక సంస్థ యొక్క భౌగోళిక వైశాల్యంపై 10% ప్రామాణికం బేసిక్ (ప్రాథమిక) గ్రాంట్ నిధులు విడుదల విధానము
- గ్రామపంచాయతీలు 90% పురపాలక సంఘాలు. 80% పనితీరు గ్రాంట్ నిధులు విడుదల చేయు శాతం.
- గ్రామపంచాయతీల 10% పురపాలక సంఘాలు. 20

14వ ఫైనాన్స్ కమిషన్ నిధుల పంపిణీ

- పూర్తిగా పౌరసేవలు అందించే స్థానిక ప్రభుత్వానికి నిధులు
- గ్రాంట్ నుంచి 90% జనాభా ఆధారంగా.
- గ్రాంట్ నుంచి 10% స్థానిక సంస్థ వైశాల్యం ఆధారంగా.
- భా॥ జనాభా. తెల॥ జనాభ(మి॥) నిష్పత్తి నగర/గ్రామీణ%
- రూరల్ 821.69. 21.59 2.627 61.33
- అర్బన్ 357.42. 13.61 3.807 38.67
- మొత్తం. 1,179.11.35.20 2.984. 100%
- భారత దేశ వైశాల్యం . 3165.68.
  తెలంగాణా వైశాల్యం. 114.84
  114.84/3165.68 X 100 3.627 (3.63)
- 10% వైశాల్యం ఆధారంగా. 3.63 X 10/100 0.363 శాతం
- 90% జనాభా ఆధారంగా. 2.984 X 90/100 2.686 శాతం
- పై రెండు ఆధారాల శాతం కలపగా దేశం మొత్తం కేటాయింపులలో తెలంగాణకు 3.049 శాతం గ్రాంటు విడుదల అవుతుంది.

గ్రామ పంచాయతీలు, పట్టణ సంస్థలకు ప్రాథమిక గ్రాంట్లు, వనరుల పంపిణీకి ఆయా రాష్ట్ర ఆర్థికసంఘం సూచించిన సూత్రాన్ని ఉపయోగించి వాటిని పంపిణీ చేస్తారు. ఒకవేళ రాష్ట్ర ఆర్థిక సంఘం ఏ ఫార్ములా సిఫారసు చేయకపోతే లేక అందుబాటు లేకపోతే కేంద్ర ఆర్థిక సంఘం సిఫారసు చేసిన విధానములో నిధుల పంపిణీ జరగాలి.

నిధుల విడుదల

- గ్రాంట్లు ప్రతి సంవత్సరం రెండు వాయిదాలలో అనగా జూన్ మరియు అక్టోబర్ నెలలో విడుదల అవుతాయి.
- సంవత్సరానికి కేటాయించిన దానిలో 50% బేసిక్ గ్రాంట్ ను ఏడాది మొదటి విడతగా పంచాయతీలకు విడుదల చేయాలి.
- రాష్ట్ర ఖాతాకు సర్దుబాటు చేసిన తేదీ నుంచి 15 రోజులు లోగా రాష్ట్రం గ్రాంట్ ను పంచాయతీలక విడుదల చేయాలి.
- ఒకవేళ 15 రోజులు దాటినచో ఆలస్యం అయినరోజులకు, రాష్ట్రం తన స్వంత నిధుల నుంచి వడ్డీని భరించి వడ్డీ మరియు అసలు గ్రామపంచాయతీలకు చెల్లించాలి.
- కేంద్ర ప్రభుత్వం గాని రాష్ట్ర ప్రభుత్వం గాని నిధులు విడుదల చేయునపుడు ఎలాంటి మినహాయింపులు చేయకూడదు.
- మిగిలిన బేసిక్ గ్రాంట్, ఏడాది పాటు పూర్తి పనితీరు గ్రాంటును ఏడాది రెండో విడతతోపాటు విడుదల చేయనుంది.

మిగతా వచ్చే సంచికలో

**శ్రీరాముల శంకరయ్య**
సీనియర్ రిసోర్స్ పర్సన్
విశ్రాంత డివిజనల్ పంచాయతీ అధికారి





National Mission for Sustainable Agriculture
Department of Agriculture, Cooperation & Farmers Welfare
Ministry of Agriculture & Farmers Welfare, Government of India

# స్థిరమైన వ్యవసాయాభివృద్ధి కొరకు జాతీయ మిషన్ (NMSA) వివరాలు

మున్ముందు వాతావరణ మార్పు అనేది ఒక్క పర్యావరణానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది మొత్తం భూగోళ అభివృద్ధిపై ఒక పెద్ద సవాలుగా అవతరించవచ్చు.

**వాతావరణ మార్పు – ప్రభావము:**

1. ప్రతి 10 సంవత్సరాలకు 0.2 డిగ్రీల చొప్పున భూగోళవేడి పెరుగుతూ ఉంటుంది.
2. ఎండాకాలంలో సగటు వర్షపాతం పెరగటం.
3. తరచుగా దీర్ఘకాల వర్షాభావ పరిస్థితులు
4. తక్కువ కాలంలో ఎక్కువ వర్షాల నమోదు
5. వడగాల్పులు సర్వసాధారణం కావడం
6. మంచుప్రదేశాలు తరిగిపోవడం
7. సముద్రమట్టాలు పెరిగిపోవడం.
8. భూమి, నీరు జీవవైవిధ్యం ఇతర ప్రకృతి వనరులు తరిగిపోవడం ఫలితంగా ఎటువంటి నివారణ చర్యలు చేపట్టకపోతే దీర్ఘకాలంలో 2100 సం॥ నాటికి వ్యవసాయ ఉత్పత్తులు 40 శాతం వరకు తగ్గిపోవచ్చు. కొన్ని పంటలు అసలు పండకపోవచ్చు.

**వాతావరణ అనుకూలత:**

వ్యవసాయ రంగంలో అనుకూల వాతావరణ పరిస్థితులైన కరువు, వరదలు, వడగాల్పులు, అతిశీతలము, అసమతుల్యవర్షపాతము, సుదీర్ఘవర్షాభావము, క్రిమికీటకాల ఉదృతిని తట్టుకుని నిలిచే ఉపశమన కార్యక్రమాల ద్వారా స్థిరమైన రాబడిని సాధించడం కొరకు ప్రవేశపెట్టినదే ఈ యొక్క జాతీయ మిషన్ (NMSA).

వాతావరణ మార్పుపై జాతీయ కార్యాచరణ ప్రణాళికలోని మిషన్‌లలో ఎన్.ఎమ్.ఎస్.ఎ (NMSA) కార్యక్రమం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్న ఒక అంశము.

**స్థిరమైన వ్యవసాయాభివృద్ధి సాధన కోసం ఈమిషన్ ద్వారా ఈ క్రింది తెలిపిన కార్యక్రమాలు చేపట్టబడుతూ ఉన్నాయి.**

1. అధికదిగుబడి వంగడాలు తయారి మరియు సరఫరా
2. పశుపోషణ మరియు చేపల పెంపకం
3. సమర్థవంతమైన నీటి వినియోగం
4. చీడపీడల మరియు పోషకాహార యాజమాన్యం
5. అభివృద్ధి పరచిన వివిధ నూతన వ్యవసాయ కార్యక్రమాలు
6. వ్యవసాయ పంటల భీమా పథకాలు
7. ఋణ సదుపాయం
8. వ్యవసాయ ఉత్పత్తుల విక్రయం
9. సమాచారం అందుబాటు



10. జీవనోపాదుల వికేంద్రీకరణ

పై విధంగా స్థిరమైన వ్యవసాయాభివృద్ధి కొరకు జాతీయ మిషన్ (NMSA) కార్యక్రమం ద్వారా సమర్థవంతమైన నీటి వినియోగము, చీడపీడల మరియు పోషకాహార యాజమాన్యం మరియు జీవనోపాదుల వికేంద్రీకరణ కొరకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతూఉంది.

**మిషన్‌లోని ఇతర అంశాలు:**

1. వ్యవసాయశాఖలోని అన్ని పథకాలను క్రోడీకరించి, సమన్వయపరచి ప్రత్యేకించి, నీరు భూమి యాజమాన్యం, భూమి ఆరోగ్యం మరియు వర్షాభావ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి పెట్టడం.
2. వ్యవసాయ వనరులను సమాజంతో కలిసి సమర్థవంతంగా వినియోగించుకోవడం.
3. వ్యవసాయ సంబంధ విషయాలలో ఆయా ప్రాంత సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టడం పంటల మార్పిడి సమీకృత వ్యవసాయాన్ని ప్రోత్సహించంచడం.

**మిషన్ ఉద్దేశ్యాలు:**

1. వ్యవసాయ పరిశ్రమను అధిక దిగుబడి ఇచ్చేదిగాను, స్థిరమైన ఆదాయాన్ని ఇచ్చేదిగాను మరియు వివిధ వాతావరణ పరిస్థితులకు తట్టుకునేదిగా తయారుచేయడం.
2. సహజ వనరులైన నీరు, నేలలను కాపాడటం.
3. భూపరీక్షల ద్వారా మరియు భూమి మ్యాపింగ్ ద్వారా అవసరమైనమేర పెట్టుబడులు పెట్టడం తద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం.
4. అవసరమైన మేరకు నీటి వినియోగం తద్వారా ప్రతిచుక్కకు అధిక పంటదిగుబడిని సాధించడం.
5. రైతుల యొక్క సామర్థ్యాన్ని పెంపొందించడం.
6. వర్షాధార పంటల యొక్క ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేయడం, అందులోని మెళకువలను గూర్చి రైతులను చైతన్యపరచడం.
7. వ్యవసాయ మరియు సంబంధిత శాఖల మధ్య సమన్వయం సాధించడం.

**జాతీయ మిషన్ వ్యూహము:**

1. వర్షాధార ప్రాంతాల అభివృద్ధి – ఇందులో భాగంగా ప్రాంతాల ప్రాతిపదికన సహజవనరుల యాజమాన్యంతో పాటు ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాలైన సమగ్రనీటి పరీవాహక ప్రాంత యాజమాన్యం **(IWMP)**, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం **(MGNREGS)**, రాష్ట్రీయ వికాస్ యోజన **(RKVY)**, జాతీయ ఆహార భద్రత మిషన్ **(NFSM)**, సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి మిషన్ **(MIDH)** వ్యవసాయ విస్తరణ మరియు సాంకేతిక మిషన్ వంటి వివిధ వ్యవసాయ కార్యక్రమాల సమర్థ నిర్వహణ.
2. వివిధ వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలైన ఉద్యానపంటలు, పశుపోషణ, చేపల పెంపకం, కలప, వ్యవసాయ ఉత్పత్తుల విలువలను పెంచడం, ప్రాంతాల వారీగా పంటల ఎంపిక భూపరీక్ష మొదలైనవి.
3. సమర్థ నీటి వినియోగం కొరకు వివిధ పనిముట్లు సరఫరా.
4. భూమి గుణములను పెంచే కార్యక్రమాలు.
5. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపికలో తోడ్పాటు.

**జి. జయపాలరెడ్డి,** డిప్యూటి డైరెక్టర్ (ట్రైనింగ్)
టిఎస్ఐఆర్‌డి

Published by: Pausumi Basu, IAS Chief Executive Officer, on behalf of TSIRD,Govt. of Telangana, Hyderabad.




6వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా టిఎస్ఐఆర్‌డిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సంస్థ జాయింట్ డైరెక్టర్ (అడ్మిన్) శ్రీ బి. నరేంద్రనాథ్‌రావు



టిఎస్ఐఆర్‌డిలో జరుగుతున్న 7వ బ్యాచ్ బేర్‌పుట్ టెక్నిషియిన్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్ఐఆర్‌డి మరియు సిఆర్‌డి అధికారులు



టిఎస్ఐఆర్‌డి మరియు ఇ.టి.సి రాజేంద్రనగర్‌కు చెందిన భూములు కెటాయింపులపై జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

Published on 05-07-2019 Sthanika Paalana RNI No.APTEL/27888/2009.




టిఎస్ఐఆర్డిలో జరిగిన 6వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు





తాజా సమాచారం కోసం www.tsird.gov.in

మరియు YouTube facebook /tsird